visit us @ http://epaper.suryaa.com

సూర్య
నేటి దినపత్రిక
www.suryaa.com

శుక్రవారం | 18 అక్టోబర్ 2024 | విజయవాడ

సంపుటి 17 | సంచిక 317

| పేజీలు 10+8 | వెల: రూ. 6.50

Published from Hyderabad, Visakhapatnam, Rajahmundry, Vijayawada, Guntur, Nellore, Tirupati, Kadapa, Kurnool, Anantapuram, Warangal, Karimnagar, Nalgonda, Chennai, Bangalore, Mumbai, New Delhi

అమృతగ్రహం

శ్రీ క్రోధి నామ సంవత్సరం దక్షిణాయణం - వర్ష ఋతువు, ఆశ్వీయుజ మాసం పౌర్ణమి సా.5.23, రేవతి సా.5.40, వర్జ్యం ఉ.6.31 నుంచి 8.00 వరకు
రాహుకాలం మ.1.30 నుంచి 3.00 వరకు దుర్ముహూర్తం ఉ.9.53 నుంచి 10.36 వరకు తిరిగి మ.2.29 నుంచి 3.15 వరకు

ఎన్డీఏ సీఎంలతో
ప్రధాని మోడీ భేటీ

పాల్గొన్న 18మంది సీఎంలు

16మంది డిప్యూటీ సీఎంలు

- ఈ తరహా ఎన్డీఏ సీఎంల సమావేశం ఇదే తొలిసారి
- జారండ్, మహారాష్ట్ర ఎన్నికలతో పాటు తాజా రాజకీయ పరిస్థితులపై చర్చలు
- అమృత్ మహోత్సవ్‌పైనా డిస్కస్ చేసినట్టు సమాచారం

హర్యానా రాజధాని చండీగఢ్‌లో ఎన్డీఏ కూటమి సీఎంలతో ప్రధాని నరేంద్ర మోడీ గురువారం భేటీ అయ్యారు. సీఎం సైనీ ప్రమాణ స్వీకారానికి హాజరైన మోడీ అనంతరం ముఖ్యమంత్రులతో సమావేశం ఏర్పాటు చేశారు. ఎన్డీయే పాలిత రాష్ట్రాల సీఎంలు, ఉప ముఖ్యమంత్రులు మీటింగ్‌కు హాజరైనట్టు తెలుస్తోంది. ఈ కార్యక్రమానికి మోడీనే అధ్యక్షత వహించగా.. జార?ండ్, మహారాష్ట్ర ఎన్నికలతో పాటు ప్రస్తుత రాజకీయ పరిస్థితులపై చర్చించినట్టు తెలుస్తోంది. అలాగే అమృత్ మహోత్సవ్‌పైనా డిస్కస్ చేసినట్టు సమాచారం.

6 లో

నయాబ్ సింగ్
సైనీ అనే నేను..

- హర్యానా ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం
- ప్రమాణ స్వీకారం చేయించిన గవర్నర్ బండారు దత్తాత్రేయ
- వేదికపై అటు దత్తాత్రేయ ఇటు చంద్రబాబు

హర్యానా ముఖ్యమంత్రిగా నయాబ్ సింగ్ సైనీ కొద్ది సేపటి క్రితం ప్రమాణ స్వీకారం చేశారు. హర్యానా రాష్ట్రానికి రెండోసారి సీఎంగా బాధ్యతలు చేపట్టిన సైనీతో గవర్నర్ బండారు దత్తాత్రేయ ప్రమాణ స్వీకారం చేయించారు. బీజేపీ ఎమ్మెల్యేలు అనిల్ విజ్, కృష్ణ్ లాల్ పన్వార్, రావ్ నర్బీర్ సింగ్, మహిపాల్ ధండా, విపుల్ గోయెల్ కూడా మంత్రులుగా ప్రమాణం చేశారు. ప్రమాణ స్వీకారోత్సవానికి ముందు జిల్లా కేంద్రం పంచకులలోని మానస దేవి ఆలయంలో ప్రార్థనలు చేశారు సైనీ. "డబుల్ ఇంజన్ సర్కారు విధానాలపై నమ్మకంతో ఓటు వేసి గెలిపించిన హర్యానా ప్రజలకు నా ధన్యవాదాలు. ప్రధాని మోదీ నాయకత్వంలో రానున్న రోజుల్లో హర్యానాను శరవేగంగా అభివృద్ధి చేస్తాం" అని వార్తా సంస్థతో అన్నారు.

6 లో

సూర్య వెబ్‌సైట్

సూర్య ఈ - పేపర్

వర్షాలపై
సీఎం సమీక్ష

- కంట్రోల్ రూమ్‌ల్లోని సిబ్బంది అప్రమత్తంగా ఉండాలి

రాష్ట్రంలో భారీ వర్షాలపై ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కలెక్టర్లు, అధికారులతో గురువారం ఉదయం సమీక్ష నిర్వహించారు. ప్రస్తుత పరిస్థితిని ఉమ్మడి ప్రకాశం, నెల్లూరు, చిత్తూరు జిల్లాల కలెక్టర్లు ముఖ్యమంత్రికి వివరించారు.

2 లో

వాల్మీకి గుడిలో
రాహుల్ పూజలు

- హర్యానా ఓటమితో కాంగ్రెస్ కనువిప్పు
- ఓటర్లను ఆకట్టుకునేందుకు యత్నం
- త్వరలో జారండ్.. మహారాష్ట్రలో పోలింగ్

రెండు పెద్ద రాష్ట్రాలైన మహారాష్ట్ర, జార?ండ్‌లలో ఎన్నికల నగారా మోగడంతో పార్టీలు మళ్లీ ప్రచారానికి దిగాయి. దళితుల ఓట్లను రాబట్టుకునే పనిలో పార్టీ లన్నీ బిజీగా ఉన్నాయి. మహర్షి వాల్మీకి జయంతి సందర్భంగా అన్ని పార్టీలు దళితులకు నిజమైన శ్రేయో భిలాషులు అనే సందేశాన్ని ఇవ్వడంలో బిజీగా ఉన్నాయి. హర్యానాలో వాల్మీకి జయంతి సందర్భంగా సీఎం నయాబ్ సింగ్ సైనీ ప్రమాణ స్వీకారోత్సవాన్ని బీజేపీ నిర్వహించింది. మరోవైపు కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ కూడా ఢిల్లీలోని వాల్మీకి ఆలయానికి చేరుకుని పూజలు చేశారు.

6 లో

అంతా ఇంతే!

అంతా అదుర్స్ సినిమా చూసినట్టున్నారు సర్

ఎంజిఆర్‌ని చూసి
స్ఫూర్తి పొందా

- అన్నా డీఎంకె పార్టీ అవిర్భావ దినోత్సవం
- శుభాకాంక్షలు తెలిపిన జనసేనాని పవన్ కళ్యాన్
- పేదలు హుందాగా జీవించే హక్కు
- ఎంజీఆర్ కల్పించారంటూ కితాబు

2 లో

అన్నాడీఎంకే పార్టీకి ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ అవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఈ మేరకు ఆయన ఎక్స్ లో పోస్టు చేశారు. ఎంజీ రామచంద్రన్ (ఎంజీఆర్) ఈ పార్టీని స్థాపించి తమిళనాడులో తిరుగులేని రాజకీయశక్తిగా ఎది గారన్నారు. పేదలు, అన్నార్థులకు సాయం చేశారని.. వారికి హుందాగా జీవించే హక్కును కల్పిం చారని కొనియాడారు. ఆయన పాలనలో సంక్షేమం, అభివృద్ధి కార్యక్రమాలను సమానంగా చేపట్టారని.. తమిళనాడును దేశంలో నుసంపన్న రాష్ట్రంగా తీర్చిదిద్దారన్నారు. ప్రజల వర్తమాన అవసరాలను తీర్చడంతో పాటు దీర్ఘకాలిక భవిష్యత్తు, స్థిరాభివృద్ధి కోసం ఎంజీఆర్ గొప్ప పునాది వేశారు.

కౌలు రైతులకు
రుణాలు ఇవ్వండి

- ఐదేళ్లలో 50 లక్షల ఎకారాలను ప్రకృతి సేద్యం కిందకు తేవాలని లక్ష్యం
- వ్యవసాయ అనుబంధ రంగాలకు బ్యాంకులు తగిన తోడ్పాటును అందించాలి
- ఎంఎస్ఎంఇ రంగం ప్రోత్సాహానికి బ్యాంకులు ముందుకు రావాలి
- సాంకేతికతను జోడించి కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వ పథకాలను ముందుకు తీసుకువెళ్లాలి
- వరదల్లో బ్యాంకులు అందించిన తోడ్పాటుకు ప్రభుత్వం తరపున అభినందనలు
- రాష్ట్రస్థాయి బ్యాంకరుల కమిటీ సమావేశంలో వ్యవసాయశాఖ మంత్రి కె.అచ్చన్నాయుడు

7 లో

రాష్ట్రంలోని కౌలు రైతులకు రుణాలు అందించుటలో బ్యాంకులు మానవతా దృక్పదంతో ముందుకు రావాల్సిన అవసరం ఉందని రాష్ట్ర వ్యవ సాయ,పాడి పరిశ్రమాభివృద్ధి,మత్స్య శాఖామాత్యులు కింజరపు అచ్చన్నా యుడు విజ్ఞప్తి చేశారు. గురువారం రాష్ట్ర సచివాలయంలో జరిగిన 228వ రాష్ట్ర స్థాయి బ్యాంకరుల కమిటీ(%ూూదీజ%) సమావేశానికి ఆయన ముఖ్య అతిధిగా పాల్గొన్నారు. 2024 ఏడాది మొదటి త్రైమాసికానికి సంబం ధించి అనగా జూన్ నెలాఖరు వరకు సాధించిన ప్రగతిని సమీక్షించేందుకు జరిగిన ఈసమావేశంలో గత ఎస్ఎల్బిసి సమావేశం మినిట్స్ ఆమోదించడం,బ్యాంకింగ్ కీ ఇండికేటర్స్,2024-25 మొదటి త్రైమాసిక బ్యాంకుల వార్షిక రుణ ప్రణాళిక లక్ష్య సాధన,కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ప్రాయోజిత పథకాలు, ఫైనాన్సియల్ ఇన్ క్లూజన్,డిజిటల్ జిల్లాలు,ఆన్ గోయింగ్ క్యాంపెయిన్స్ ఆఫ్ ఇండియా మరియు రిజర్వు బ్యాంకు ఆఫ్ ఇండియా తదితర అజెండా అంశాలపై ఈసమావేశంలో చర్చించారు.

పెట్టుబడులకు ఆహ్వానం

● బెస్ట్ పారిశ్రామిక పాలసీల రెడ్ కార్పెట్‌తో ముఖ్యమంత్రి స్వాగతం ● పెట్టుబడులతో మీ వ్యాపారం పెరుగుతుంది.. ● ట్విట్టర్‌ను వేదికగా చేసుకుని సీఎం ఆహ్వానం

ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి: రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు పారిశ్రామికవేత్తలకు ఆహ్వానం పలుకుతున్నారు. తమ రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టడానికి ఇది అనువైన సమయమని, మీ వ్యాపారంతోపాటు మా రాష్ట్రం అభివృద్ధి చెందుతుందంటూ ట్విట్టర్ ను వేదికగా చేసుకుని పారిశ్రామిక వేత్తలకు రెడ్ కార్పెట్ పరుస్తున్నారు. ఏపీలో వ్యాపారులకు అనుకూలమైన ప్రభుత్వం ఉందని, పరిశ్రమల అవసరాలకు అనుగుణంగా మా ప్రభుత్వం పారిశ్రామిక వేత్తలతో చర్చించి కొత్త పాలసీలు తెచ్చిందంటున్నారు.

కొత్త పాలసీలు వేగవంతమైన వ్యాపార నిర్వహణకు దోహదం చేస్తాయని, దేశంలో అత్యుత్తమ వ్యాపార వాతారణ వ్యవస్థను తమ ప్రభుత్వం నిర్మిస్తున్నదని చెప్పారు. రాష్ట్రంలో మీ వ్యాపారానికి ప్రభుత్వం పూర్తి సహాయ సహకారాలు అందిస్తుందని తాను వ్యక్తిగతంగా మీకు హామీ ఇస్తున్నారు. భారతదేశంలో పెట్టుబడులు పెట్టడానికి ఇంతకంటే మంచి సమయం ఎప్పుడూ లేదంటున్నారు.

అలాగే ఆంధ్రప్రదేశ్‌లో పెట్టుబడి పెట్టడానికి కూడా ఇంతకంటే మంచి సమయం ఎప్పుడూ రాదని చెబుతున్నారు. రాష్ట్రంలో పెట్టుబడులతో మీ వ్యాపారం పెరుగుతుంది. రాష్ట్ర సామర్థ్యం పెరుగుతుందని, మీ పెట్టుబడుల కోసం మేం ఎదురుచూస్తున్నామని స్పష్టం చేస్తున్నారు.

వర్షాలపై సీఎం సమీక్ష

కంట్రోల్ రూమ్‌ల్లోని సిబ్బంది అప్రమత్తంగా ఉండాలి

ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి: రాష్ట్రంలో భారీ వర్షాలపై ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కలెక్టర్లు, ఆయా శాఖల అధికారులతో గురువారం ఉదయం సమీక్ష నిర్వహించారు. ప్రస్తుత పరిస్థితిని ఉమ్మడి ప్రకాశం, నెల్లూరు, చిత్తూరు జిల్లాల కలెక్టర్లు ముఖ్యమంత్రికి వివరించారు. ఉమ్మడి నెల్లూరు, చిత్తూరు జిల్లాల్లో పలు ప్రాంతాల్లో భారీ నుంచి అతి భారీ వర్షాలు పడినట్లు జిల్లాల అధికారులు తెలిపారు. సాగునీటి ప్రాజెక్టుల్లో నీటి ప్రవాహాలు, చెరువులు, వాగుల పరిస్థితిపై అప్రమత్తంగా ఉండాలని సీఎం చంద్రబాబు సూచించారు. సాగునీటి ప్రాజెక్టుల్లో ప్రవాహాలు, నీటి నిర్వహణ చర్యలను ఇరిగేషన్ అధికారులు వివరించారు. ఈ రోజు కూడా భారీ వర్షాలు ఉంటాయనే హెచ్చరిక నేపథ్యంలో పూర్తి అప్రమత్తంగా ఉండాలని సీఎం చంద్రబాబు కలెక్టర్లు, అధికారులకు సూచించారు. కాగా నెల్లూరు జిల్లా, ఉదయగిరి నియోజకవర్గంలో గత మూడు రోజులుగా ఎడతెరిపి లేని వర్షాలు కురుస్తున్నాయి. వరికుంటపాడు మండలం, కనియంపాడులో పిల్లాపేరు వాగు పొంగి ప్రవహిస్తోంది. కొండాపురం మండలం, సత్యవోలు అగ్రారం మిడత వాగులో భారీగా వరద నీరు ప్రవహిస్తోంది. రాకపోకలకు అంతరాయం ఏర్పడింది. దీంతో గ్రామస్తులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. కాగా ఆగ్నేయ బంగాళాఖాతంలో అల్పపీడనం కారణంగా నెల్లూరు జిల్లాలో భారీ వర్షాలు కురుస్తు్న నేపథ్యంలో జిల్లా కలెక్టర్ ఆనంద్, రెవెన్యూ, పోలీసు అధికారులతో దేవదాయశాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి సమీక్షా సమావేశం నిర్వహించారు. వర్షాల నేపథ్యంలో తీసుకుంటున్న చర్యలపై కలెక్టర్‌తో మంత్రి చర్చించారు. ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని రెవెన్యూ, పోలీసు అధికారులను ఆయన ఆదేశించారు.

తుపాను ప్రభావం వల్ల ఎలాంటి విపత్కర పరిస్థితులు వచ్చినా ఎదుర్కొనేందుకు జిల్లా యంత్రాంగం సంసిద్ధంగా ఉండాలని మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి సూచించారు. కలెక్టరేట్‌లో ఏర్పాటు చేసిన కంట్రోల్ రూమ్ ద్వారా నిరంతర పర్యవేక్షణ చేస్తున్నామని, ప్రజలు ఎలాంటి భయాందోళనకు గురికావొద్దని మంత్రి చెప్పారు. లోతట్టు ప్రాంతాల ప్రజలను సురక్షితంగా ఉంచేందుకు పునరావాస కేంద్రాలు ఏర్పాటు చేసినట్లు మంత్రి ఆనం చెప్పుకొచ్చారు. ఆనం ఆదేశాలతో ముఖ్యంగా ఆత్మకూరు రెవెన్యూ డివిజన్ పరిధిలోని లోతట్టు ప్రాంతాల్లో ఆర్డీవో పావని, అధికారులు పర్యటిస్తూ ప్రజలను అప్రమత్తం చేస్తున్నారు. వర్షాల నేపథ్యంలో పాఠశాలలకు అధికారులు సెలవు ప్రకటించారు. కాగా బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడనం కారణంగా చిత్తూరు జిల్లాలో మూడురోజులుగా మోస్తరు వర్షాలు కురుస్తున్నాయి. ముంపు ప్రాంతాల్లోని ప్రజల కోసం ముందస్తుగా అధికారులు 208 పునరావాసకేంద్రాలు ఏర్పాటు చేశారు. వాకాడు, చిల్లకూరు, కోట, తడ, గూడూరు, బీఎన్‌కండ్రిగ, దక్కిలి ప్రాంతాల్లో భారీ వర్షపాతం నమోదైంది. ఇక సముద్ర తీర ప్రాంత మండలాలైన చిల్లకూరు, వాకాడు, కోట, తడ, సూళ్లూరుపేటలో భారీ వర్షపాతం నమోదైన నేపథ్యంలో పోలీసు, రెవెన్యూ యంత్రాంగం సహాయక చర్యలకు సిద్ధమైంది. వాకాడు మండలం తూపిలిపాళెం ఎస్టీకాలనీ వాసులను ప్రభుత్వ పాఠశాలలోని పునరావాస కేంద్రానికి తరలించారు. మిగతా మండలాల్లోని ప్రజలను రెవెన్యూ యంత్రాంగం అప్రమత్తం చేస్తూ ప్రభుత్వం ఏర్పాటు చేసిన పునరావాస కేంద్రాలకు వెళ్లాలని విజ్ఞప్తి చేసింది. మరోవైపు ఎన్‌డీఆర్‌ఎఫ్ బృందాలను గూడూరు ఆర్డీవో కార్యాలయానికి తరలించారు. గురువారం భారీ వర్షం కురిసే అవకాశం ఉండటంతో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, అత్యవసరమైతే కలెక్టరేట్‌లోని కంట్రోల్ రూముకు (ఫోను నెంబరు: 0877-2236007) లేదా ఆయా రెవెన్యూ డివిజన్ కార్యాలయాల్లోని కంట్రోల్‌రూమ్‌లకు సమాచారం ఇవ్వాలని అధికారులు తెలిపారు.

జమిలీ ఎన్నికలు రాబోతున్నాయి

● మనమే అధికారంలోకి వస్తాం- మాజీ ముఖ్యమంత్రి జగన్

ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి: జమిలీ ఎన్నికలు రాబోతున్నాయని.. మళ్లీ మనమే అధికారంలోకి వస్తామని ఏపీ మాజీ ముఖ్యమంత్రి, వైసీపీ అధినేత జగన్ కీలక సూచనలు చేశారు. గుంటూరు జిల్లా తాడేపల్లిలో పార్టీ జిల్లా అధ్యక్షులు, అనుబంధ సంఘాల నేతలతో సమావేశమైన ఆయన పలు అంశాలపై చర్చించారు. జమిలీ ఎన్నికలు అంటున్నారని, పార్టీ నేతలు సిద్ధంగా ఉండాలని సూచించారు. అన్ని కమిటీలు పూర్తి స్థాయిలో పని చేయాలని సూచించారు. ఇంట్లో కూర్చుంటే ఏమీ రాదని, సమస్యలపై పోరాటాలు చేయాలని చెప్పారు. అన్యాయాలపై ధర్నాలు, నిరసనలు తెలిపాలని, బాధితులకు అండగా నిలవాలని తెలిపారు. అలా చేస్తేనే ప్రజల్లో ఉధృతమైన స్పందన వస్తుందన్నారు. కష్టపడిన వారికి పార్టీలో అవకాశాలు లభిస్తాయని జగన్ పేర్కొన్నారు. నియోజకవర్గాల వారీగా త్వరలో సమీక్షలు నిర్వహిస్తామని, ఇంచార్జుల పని తీరు మెరుగుపర్చుకోవాలని, చురుగ్గా పని చేసిన వాళ్లకు రేటింగ్స్ ఇస్తామని పార్టీ నేతలకు జగన్ సూచించారు. పూర్తి స్థాయిలో కార్యవర్గాలను ఏర్పాటు చేయాలని నేతలకు పిలుపునిచ్చారు. త్వరలోనే అన్ని నియోజకవర్గాల్లో సమీక్షలు నిర్వహిస్తామని తెలిపారు. మంగళగిరి, రేపల్లె నియోజకవర్గాలకు కొత్త ఇంచార్జులను నియమించామని, త్వరలో మరికొన్ని నియోజకవర్గాలకు ఉంటాయని పేర్కొన్నారు. బూత్ లెవర్ కార్యక్రమాలు చేపట్టాలని పార్టీ నేతలకు జగన్ సూచించారు.

ఎంజిఆర్‌ని చూసి
స్ఫూర్తి పొందా

● అన్నా డీఎంకె పార్టీ అవిర్భావ దినోత్సవం ● శుభాకాంక్షలు తెలిపిన జనసేనాని పవన్ కళ్యాన్ ● పేదలు హుందాగా జీవించే హక్కు ● ఎంజీఆర్ కల్పించారంటూ కితాబు

ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి: అన్నాడీఎంకే పార్టీకి ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఈ మేరకు ఆయన ఎక్స్ లో పోస్టు చేశారు. ఎంజీ రామచంద్రన్ (ఎంజీఆర్) ఈ పార్టీని స్థాపించి తమిళనాడులో తిరుగులేని రాజకీయశక్తిగా ఎదిగారన్నారు. పేదలు, అన్నార్థులకు సాయం చేశారని.. వారికి హుందాగా జీవించే హక్కును కల్పించారని కొనియాడారు. ఆయన పాలనలో సంక్షేమం, అభివృద్ధి కార్యక్రమాలను సమానంగా చేపట్టారని.. తమిళనాడును దేశంలో సుసంపన్న రాష్ట్రంగా తీర్చిదిద్దారన్నారు. ప్రజల వర్తమాన అవసరాలను తీర్చడంతో పాటు దీర్ఘకాలిక భవిష్యత్తు, స్థిరాభివృద్ధి కోసం ఎంజీఆర్ గొప్ప పునాది వేశారు. ప్రజలు, పాలన పట్ల ఆయనకు ఉన్న చిత్తశుద్ధిని చూసి నేను స్ఫూర్తి పొందా. ఎంజీఆర్ తర్వాత ఆయన ఆశయాలు, నాయకత్వాన్ని జయలలిత విజయవంతంగా కొనసాగించారు. ఎంజీఆర్ ఆశయాలను మరింత ముందుకు తీసుకెళ్లి ప్రజల చేత 'అమ్మ'గా గౌరవాన్ని అందుకున్నారు. పళనిస్వామి నేతృత్వంలో అన్నాడీఎంకే ఎంజీఆర్ విలువల్ని ముందుకు తీసుకెళ్లాలి. ఎన్నో సవాళ్లు ఎదురైనా ఆ పార్టీ తమిళనాడు ప్రజల గొంతుకగా ఉంది. ఇదంతా ఆ పార్టీ విలువల వల్లే సాధ్యమైంది అని పవన్ కల్యాణ్ పేర్కొన్నారు.

నాశిరకం మద్యంతో జేబులు నింపుకున్నారు

● క్వార్టరు రూ. 70 నుంచి రూ 250కి పెంచారు - మంత్రి నిమ్మల

ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి: గత ప్రభుత్వం బ్రాందీ బాటిల్ క్వార్టర్ 70 రూపాయలు నుంచి రూ 250 రూపాయలు పెంచి నాసిరకం అమ్మి నిరుపేదల జీవితాలతో ఆడుకుని, అనారోగ్యం పాలు చేసి జేబులు నింపుకుందని మంత్రి నిమ్మల రామానాయుడు చెప్పారు. యలమంచిలి మండలం ఆర్యపేటలో రూ 10 లక్షల ఖర్చుతో నిర్మించిన సిసి రోడ్లకు మంత్రి శంఖుస్థాపన చేశారు. మంత్రి మాట్లాడుతూ బ్రాందీ షాపులు, డిస్టీలరీలు, అన్ని స్వంతంగా నడిపి 30 నుండి 40 వేల కోట్ల రూపాయలు గత ప్రభుత్వం నేతలు జేబులు నింపుకున్నారన్నారు. రాష్ట్ర ప్రభుత్వం సంబంధం లేకుండా పారదర్శకంగా బ్రాందీ షాపులను కేటాయించి కేవలం దరఖాస్తులు రుసుం మాత్రమే 1800 కోట్ల రూపాయలు ఆదాయం రాష్ట్ర ప్రభుత్వ ఖజానాకు జమ అయిందన్నారు. రాష్ట్రానికి పట్టుకొమ్మలు పల్లె సీమలు అని మంత్రి నిమ్మల చెప్పారు. రాష్ట్ర వ్యాప్తంగా పల్లె పండుగ పంచాయతీ వారోత్స వాలు ఘనంగా జరుగుతున్నాయని చెప్పారు. పూజ్య బాపూజీ కలలు సాకారం ఎన్డీఏ ప్రభుత్వంలోనే సాధ్యం అని ప్రజలు నమ్మి భారీ మెజార్టీతో మంచి ప్రజాతీర్పు ఇచ్చారని మంత్రి అన్నారు. రూ 14 లక్షల కోట్లు లోటు ఉన్నను సంక్షేమం అభివృద్ధికి నిధులు కొరత లేదని, దశలవారిగా ఇచ్చిన హామీలన్నీ నెరవేర్చి తీరుతామని అన్నారు. ప్రజలు మనోభావాలకు అనుగుణంగా ప్రజా ప్రభుత్వం సమర్థవంతంగా పని చేస్తుందని మంత్రి అన్నారు. ప్రమాణస్వీకారం అయిన వెంటనే మూడు వేల రూపాయలు పెన్షన్‌ను ఒకేసారి నాలుగు వేల రూపాయలకు పెంచడమే కాక 3నెలల బకాయిలను కలిపి మొత్తం ప్రతి గడపకు వెళ్ళి అందించామన్నారు. నిరు పేదల ఆకలిని తీర్చేందుకు రాష్ట్రంలో 200 దాకా అన్న క్యాంటీన్లు ప్రారంభించి, కేవలం పదిహేను రూపాయలకే మూడు పూటలు నాణ్యమైన ఆహారం అందిస్తున్నామని తెలిపారు. రాష్ట్ర అభివృద్ధికి విద్య ఒక్కటే రాజమార్గం అని 16 వేల 500 ఉపాధ్యాయ పోస్టులతో మెగా డిఎస్సీ ప్రకటించామని అన్నారు. దీపావళి నుండి ఉచిత గ్యాసు సిలెండర్ల మహిళలకు అందజేస్తున్నామన్నారు.

గత ప్రభుత్వం బ్రాందీ బాటిల్ క్వార్టరు 70 రూపాయలును రూ 250 రూపాయలు పెంచి నాసిరకం అమ్మి నిరుపేదల జీవితాలతో ఆడుకుని, అనారోగ్యం పాలు చేసి జేబులు నింపుకున్నారన్నారు. బ్రాందీ షాపులు,డిస్టీలరీలు, అన్ని స్వంతంగా నడిపి 30 నుండి 40 వేల కోట్ల రూపాయలు గత ప్రభుత్వం నేతలు జేబులు నింపుకున్నారన్నారు. రాష్ట్ర ప్రభుత్వం సంబంధం లేకుండా పారదర్శకంగా బ్రాందీ షాపులను కేటాయించి కేవలం దరఖాస్తులు రుసుం మాత్రమే 1800 వందల కోట్ల రూపాయలు ఆదాయం రాష్ట్ర ప్రభుత్వ ఖజానాకు జమ అయిందన్నారు. ఈ కార్యక్రమంలో డిఇలు పి.శ్రీనివాస రావు, కలవకొలను దుర్గా రామస్వామి, సి.హెచ్. వెంకట నారాయణ, రామాయణం త్రిమూర్తులు, జి. వెంకటరత్నం, తహాశీల్దారు జి.పవన్, యంపిడివో యన్.ప్రేమాన్విత, ఏఈలు వై.వి.ఆర్.నాగేశ్వరరావు, యం.సురేష్ బాబు, వివిధ శాఖలు అధికారులు, గ్రామ సర్పంచులు మేడిది విజయ జ్ఞానమణి, గంటా శాంత కుమారి, యంపిటిసి సభ్యులు దేగల సూర్య ప్రభ, మానుకొండ సోమరాజు, నాయకులు మామిడిశెట్టి సచివాలయ సిబ్బంది, గ్రామనాయకులు పాల్గొన్నారు.

పవన్ టీమ్‌లో ఐఏఎస్ అమ్రపాలీ

● అధికార వర్గాల్లో చర్చనీయాంశం

ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి: ఐఏఎస్ అమ్రపాలీ ఏపీలో విధులు నిర్వహించనున్నారు. అమ్రపాలిని ఏపీలో రిపోర్ట్ చేయాలని డీఓపీటీ ఇచ్చిన ఆదేశాల పైన న్యాయ పోరాటం చేసారు. క్యాట్.. ఆ తరువాత హైకోర్టులోనూ పోరాటం చేసినా ఫలితం దక్కలేదు. తెలంగాణ ప్రభుత్వం అమ్రపాలీని రిలీవ్ చేసింది. ఏపీ ప్రభుత్వంలో అమ్రపాలీకి దక్కే పోస్టు పైన అధికార వర్గాల్లో చర్చ మొదలైంది. ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ టీంలోకి అమ్రపాలీని నియమించనున్నట్లు తెలుస్తోంది. ఈ రోజు లేదా రేపు ఈ మేరకు అధికారిక ఉత్తర్వులు జారీ కానున్నట్లు సమాచారం. ఏపీలో పోస్టింగ్స్ ఐఏఎస్ అధికారి అమ్రపాలీ ఇప్పుడు ఏపీ ప్రభుత్వంలో కొత్తగా బాధ్యతలు నిర్వహించనున్నారు. విశాఖ తన స్వస్థలంగా అమ్రపాలీ డీఓపీటీకి ఇచ్చిన వివరాల్లో పేర్కొనటంతో ఏపీకి కేటాయిస్తూ తాజాగా ఉత్తర్వులు వెలువడ్డాయి. తెలంగాణలో పని చేస్తున్న అమ్రపాలిని ఏపీకి కేటాయించటంతో న్యాయ పోరాటం చేసారు. అమ్రపాలీతో సహా మిగిలిన అధికారులు క్యాట్, హైకోర్టును ఆశ్రయించారు. హైకోర్టు ముందుగా డీఓపీటీ ఇచ్చిన ఆదేశాల మేరకు కేటాయించిన ప్రాంతంలో విధుల్లో చేరాలని..ఆ తరువాత వాదనలు వింటామని స్పష్టం చేసింది. దీంతో, తెలంగాణ నుంచి రిలీవ్ అయిన అమ్రపాలీతో సహా ఇతర అధికారులు ఏపీలో రిపోర్ట్ చేసారు. పవన్ టీంలోకి వెళ్తారా అమ్రపాలీ చురుకైన అధికారిగా పేరు ఉంది. దీంతో, ప్రభుత్వం కేంద్రం నుంచి రప్పించి కీలకమైన జీహెచ్ఎంసీ కమిషనర్ గా నియమించింది. గతంలో ప్రధాని కార్యాలయంలోనూ అమ్రపాలీ పని చేసారు. దక్షిణాది రాష్ట్రాల వ్యవహారాలను పర్యవేక్షించేవారు.ఇప్పుడు ఏపీకి కేటాయించటంతో అమ్రపాలీ సేవలు తన శాఖల్లో వినియోగించుకోవాలని పవన్ భావిస్తున్నట్లు ప్రభుత్వ వర్గాల్లో చర్చ జరుగుతోంది. పవన్ డిప్యూటీ సీఎం హోదాలో తన శాఖలను ఏరి కోరి ఎంపిక చేసుకున్నారు. అదే విధంగా కేరళ్ కేడర్‌కు చెందిన అధికారి మైలవరపు కృష్ణతేజను పట్టు బట్టి తన టీంలో చేర్చుకున్నారు. ఇప్పుడు అమ్రపాలీ విషయంలోనూ అదే విధంగా నిర్ణయం ఉంటుందని చెబుతున్నారు. సీఎస్‌కు రిపోర్ట్ పవన్ వద్ద ఇప్పుడు పంచాయతీరాజ్, తాగు నీటి సరఫరా, గ్రామీణాభివృద్ధి, సైన్స్ అండ్ టెక్నాలజీ, అడవులు, పర్యావరణం శాఖలు ఉన్నాయి. అమ్రపాలీకి ఏపీలో పోస్టింగ్ ఈ శాఖల్లోనే ఉంటుందని ఉన్నతాధికారులు భావిస్తున్నారు. తాజాగా తెలంగాణ రిలీవ్ చేసిన అధికారులు ఏపీ సీఎస్ కు రిపోర్ట్ చేసారు. ప్రస్తుతం హర్యానాలో ఉన్న సీఎం చంద్రబాబు, పవన్ అమరావతికి తిరిగి వచ్చిన తరువాత తెలంగాణ నుంచి ఏపీకి కేటాయించిన అధికారుల పోస్టింగ్స్ పైన నిర్ణయం తీసుకోనున్నారు. అయితే, ప్రత్యేకించి అమ్రపాలీకి కేటాయించే పోస్టింగ్ ఏంటనేది ఆసక్తిగా మారుతోంది.

సూపర్ సిక్స్‌లో ఒక్క సిక్స్ అయినా అమలు చేశారా?

● ఏపీ ప్రభుత్వాన్ని దుమ్మెత్తి పోసిన షర్మిల ● లిక్కర్ విషయంలో దెందూ దెందే

ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి: ఏపీ మంత్రి మండలి భేటీలో సూపర్ సిక్స్ లో కనీసం ఒక్క సిక్స్ అయినా అమలు చేస్తారు అనుకున్నాం, మహిళలకు శుభవార్త చెప్తారు అని అనుకున్నాం, ఉచిత సిలిండర్లు, ఆర్టీసీ లో ఉచిత ప్రయాణం రెండు లో బడ్జెట్ స్కీమ్ లే .. కానీ బాబు సూపర్ సిక్స్‌లు గాలికి కొట్టుకు పోయాయని పీసీసీ చీఫ్ షర్మిలా తీవ్రంగా విమర్శించారు. విజయవాడ ఆంధ్రతర్న భవన్‌లో గురువారం విలేఖరుల సమావేశంలో ఏపీ ప్రభుత్వాన్ని దుమ్మెత్తి పోశారు. ఈ సందర్భంగా షర్మిల మాట్లాడుతూ, పాత సిక్స్ పోయి కొత్తగా సిక్స్ పాలసీలు వచ్చాయన్నారు. కొత్త పరిశ్రమలు రాష్ట్రానికి వస్తే మంచిదేనని, పెట్టుబడులు రావాలి, ఉద్యోగాలు రావాలి, రూ. 30 లక్షల కోట్ల పెట్టుబడులు తీసుకు వస్తామన్నారని, 20 లక్షల మందికి ఉద్యోగాలు కల్పిస్తామని ఆశ చూపారని, కానీ , కానీ ఇవ్వన్నీ అమలుచేసే చిత్త శుద్ధి బాబుకు ఉందా? అని షర్మిల ప్రశ్నించారు. అన్నారు .2014 లో పెద్ద పెద్ద పథకాలు అన్నారు, అమరావతిని సింగపూర్ చేస్తామన్నారు, త్రీడీ గ్రాఫిక్స్ చూపించారని, అప్పుడు చెప్పిన వాటికి, ఇప్పుడు చెప్పిన వాటికి ఏమాత్రం తేడా లేదని, పాత సినిమా కి కొత్త టైటిల్ పెట్టారని షర్మిల విమర్శించారు.బాబు చెప్తుంటే ఈ కథ ఎక్కడో విన్నట్లుగా ఉందని, పాత గిఫ్ట్ కొత్త బాక్స్‌లో ఇస్తున్నారని, ఇవి అమలు అవుతాయా లేదా అనే అనుమానాలు పెరుగుతున్నాయన్నారు.

ఒక విషయంలో బాబును స్వాగతిస్తున్నామని, జాబ్ ఫస్ట్ అనే నినాదం మంచిదే, రాష్ట్రంలో నిరుద్యోగం తారా స్థాయిలో ఉంది, ఉద్యోగాలు లేక వలసలు పోతున్నారు,గత 10 ఏళ్లుగా పరిశ్రమలు లేక యువకులు వలసలు పోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రస్తుతం రాష్ట్రంలో 50 లక్షల మంది నిరుద్యోగులు ఉన్నారని, ఈ లెక్కన బాబు చెప్పినట్లు ఏడాదికి 4 లక్షల ఉద్యోగాలు ఇస్తే 5 ఏళ్లలో 20 లక్షల మందికి ఉద్యోగాలు ఇస్తారు, ఏడాదికి 4 లక్షల ఉద్యోగాల కల్పన జరిగితే మిగతా వాళ్ల సంగతి ఏంటి? ఉద్యోగాలు అని గతంలో మోడీ ప్రభుత్వం కూడా మోసం చేసిందన్నారు. 20 కోట్ల ఉద్యోగాలలో మనకు ఎన్ని వచ్చాయని షర్మిల ప్రశ్నించారు. ఒక్క ఉద్యోగం ఇవ్వని మోడీ కి ఎందుకు బాబు మద్దతు ఇస్తున్నారు ? రాష్ట్రంలో మీరు ఇచ్చే 20 లక్షలకు తోడు మరో 30 లక్షల ఉద్యోగాలు మోడీ ఇవ్వాలని,బాబు కేంద్రాన్ని బాబు డిమాండ్ చేయాలన్నారు. మోడీ, బాబు ఇద్దరు కలిసి కూర్చొని ఉద్యోగాల కల్పనపై వైట్ పేపర్ రిలీజ్ చేయాలని షర్మిల డిమాండు చేశారు . రాష్ట్రంలో ప్రభుత్వ శాఖల పరిధిలో దాదాపు 3 లక్షల ఉద్యోగాలు ఖాళీగా ఉన్నాయని, ప్రభుత్వ ఉద్యోగాల భర్తీ ఎప్పుడు చేస్తారో శ్వేత పత్రం విడుదల చేయాలన్నారు. గత 10 ఏళ్లుగా ప్రభుత్వ ఉద్యోగాలు భర్తీ కావడం లేదు, మొత్తం ఎన్ని ఖాళీలు ఉన్నాయి తేల్చాలని, జాబ్ క్యాలెండర్ ప్రకారం అన్ని పోస్టులు భర్తీ చేయాలని షర్మిల డిమాండు చేశారు.

లోకేష్ బాబూ మోడీని నిలదీయండి

మోడీకి ఇచ్చిన మాట లోకేష్ నిలబెట్టుకున్నారట, 21 మంది ఎంపీలు ఇస్తామని చెప్పి మరీ ఇచ్చారట, అయ్య లోకేష్ మీరు ఇచ్చిన మాట సరే మోడీ ఇచ్చిన మాట ఏంటి ?రాష్ట్రంలోని 25 ఎంపీలు అందరు మోడీకి ఊడిగం చేస్తూనే ఉన్నారు. ఆంధ్ర ప్రదేశ్ కి ప్రత్యేక హోదా ఇస్తామని తిరుపతిలో నిలబడి మోడీ చెప్పారుఆయన ఇచ్చిన మాట ఎక్కడ పోయింది, అని షర్మిల ప్రశ్నించారు. హోదా వచ్చి ఉంటే పరిశ్రమల కోసం ఎక్కడికి పోవాల్సిన అవసరం లేదు పోటీ పడి మరీ పరిశ్రమలు వస్తాయన్నారు. ప్రత్యేక హోదా ఉన్న ఉత్తరాఖండ్ లో 2 వేల పరిశ్రమలు వచ్చాయి, హిమాచల్ ప్రదేశ్ లో దాదాపు 10 వేల పరిశ్రమలు వచ్చాయి, మరి హోదా మీద మోడీ ఇచ్చిన మాట ఎక్కడ పోయిందన్నారు. ఇక పోలవరం నాది భాధ్యత అని మోడీ అన్నారు, అమరావతి రాజధానిని న్యూ ఢిల్లీ మించిన రాజధాని అన్నారు, మట్టి కొట్టి పోయారు, తప్పితే ఒక్క రూపాయి ఇవ్వలేదని షర్మిల విమర్శించారు. వెనుక బడిన ప్రాంతాలకు ప్రత్యేక ప్యాకేజీలు అన్నారు, ఇవ్వలేదని, విశాఖ స్టీల్‌కి ఒక్క క్యాపిటల్ మైన్ ఇస్తే మోడీకి జరిగే నష్టం ఏముంది ? మోడీని నిలబెట్టి లోకేష్ అడగాలి అని షర్మిల డిమాండ్ చేశారు.

సూపర్ సిక్స్ పాలసీలు సరేసూపర్ సిక్స్ పతకాలు ఎక్కడ పోయాయి నిరుద్యోగ భృతి ఉన్నట్లా ? లేనట్లా ? 2014 లోనే మీరు 2 వేలు నిరుద్యోగ భృతి ఇస్తాం అన్నారు,ఇప్పుడు 3 వేలు అంటున్నారు. ఇంత వరకు భృతి పై జాడ లేదు, తల్లికి వందనం నిధుల కోసం పిల్లలు ఎదురు చూస్తున్నారు. మహాలక్ష్మి పథకం కింద 15 వందలు ఇస్తాం అన్నారు ఏమయ్యింది?ఉచిత సిలిండర్లకు దసరా అన్నాడు. దీపావళి అన్నారు రేపు సంక్రాంతి అంటారేమో.. అని షర్మిల ఎద్దేవ చేశారు. ఏడాదికి 2 వేల నుంచి 4 వేల కోట్లకు ఖర్చు అయ్యే పథకానికి నిధులు లేవా ?ఆర్టీసీ లో మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం ఏమయ్యింది ? అని ప్రశ్నించారు.హర్యానా ఎన్నికలతో ఏపీసీ జగన్ ఎలా పోలుస్తారు?, జగన్‌కు తెలియదు ఏవే- ఇక్కడ ప్రజల నాడికి అనుకూలంగా ఫలితాలు వచ్చాయి,హర్యానాలో ప్రజల నాడికి వ్యతిరేకంగా తీర్పు వచ్చింది. ఏపిలో ఫలితాలు అనుకున్నట్లే వచ్చాయి, జగన్ ప్రభుత్వాన్ని ప్రజలు చీదరించుకున్నారు అని షర్మిల అన్నారు. ఇక లిక్కర్ విషయంలో జగన్‌కి, బాబుకి పెద్ద తేడా లేదన్నారు. జగన్ హయంలో లిక్కర్ మాఫీయాకు తాడేపల్లి ప్యాలెస్‌కి లింక్ ఉందని, బాబు హయంలో నియోజక వర్గంలోని తమ్ముళ్ళ చేతుల్లో మాఫీయా చేరిందని, లిక్కర్ విషయంలో ఇద్దరు దొందు దొందే అని షర్మిల ఆరోపించారు.

25 నుంచి అమెరికాలో
మంత్రి నారా లోకేశ్

● పెట్టుబడులు రాబట్టేందుకు ప్రముఖ కంపెనీలతో భేటీ

ఏపీ స్టేట్ బ్యూరో, సూర్యప్రధాన ప్రతినిధి: ఈ నెల 25 నుంచి అమెరికాలో మంత్రి నారా లోకేశ్ పర్యటించనున్నారు. వచ్చే నెల ఒకటో తేదీ వరకు శాన్‌ఫ్రాన్సిస్కో నగరంలో ఆయన పర్యటిస్తారు. శాన్‌ఫ్రాన్సిస్కోలో 9వ ఐటీ సర్వ్ సినర్జీ కాన్ఫరెన్స్ ఉంటుంది. ఏపీలో పెట్టుబడులను రాబట్టేందుకు ప్రముఖ కంపెనీలతో ఆయన భేటీ కానున్నారు.

సజ్జల విచారణకు సహకరించలేదు

● ఫోన్ అడిగినా ఇవ్వలేదు
● సంఘటన జరిగిన రోజున తాను లేనని చెప్పారు
● విచారణాధికారి, సీఐ శ్రీనివాసరావు



ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి: మంగళగిరిలో టీడీపీ కార్యాలయంపై దాడి ఘటనలో ఏపీ ప్రభుత్వ మాజీ సలహాదారు సజ్జల రామకృష్ణారెడ్డిని పోలీసులు విచారించారు. ఆయన పాత్రపై ఆధారాలు లభించడంతో ఆయనను ఈ కేసులో నిందితుడిగా చేర్చారు. దర్యాప్తునకు రావాలని పోలీసులు నోటీసులు జారీచేయడంతో ఆయన గురువారం మంగళగిరి పోలీస్ స్టేషన్‌కు హాజరయ్యారు. విచారణ తర్వాత మంగళగిరి రూరల్ సీఐ శ్రీనివాసరావు మాట్లాడుతూ.. టీడీపీ కార్యాలయంపై దాడి ఘటనలో ఏ120గా ఉన్న సజ్జల రామకృష్ణారెడ్డిని విచారించామన్నారు. గతంలో సజ్జల రామకృష్ణారెడ్డి ప్రభుత్వ సలహాదారుగా ఉన్నారని తెలిపారు. తమవద్ద ఉన్న ఆధారాలతో సజ్జల రామకృష్ణారెడ్డిని ప్రశ్నించామని చెప్పారు. సజ్జల రామకృష్ణారెడ్డి ఫోన్ అడిగామని, ఆయన ఇవ్వలేదని, విచారణకు సహకరించలేదని తెలిపారు. తమ ప్రశ్నలకు వ్యతిరేక ధోరణిలో సమాధానాలు చెప్పారన్నారు. ఘటన జరిగిన రోజు తాను ఇక్కడ లేనని మాత్రమే చెప్పారన్నారు. ఈ కేసులో సజ్జల రామకృష్ణారెడ్డి పాత్ర ఉన్నట్లు తమ వద్ద ఆధారాలు ఉన్నాయన్నారు. గత మూడు నెలలుగా ఈ కేసును విచారిస్తున్నామని సీఐ తెలిపారు. కేసు దర్యాప్తు చివరకు వచ్చిందని, నిందితులు చాలా మంది కోర్టుల ద్వారా రక్షణ పొందారన్నారు. దీంతో కేసు దర్యాప్తు వేగంగా జరగటంలేదన్నారు. నిందితులను అరెస్ట్ చేస్తే విచారణ త్వరగా పూర్తవుతుందన్నారు. ఈ కేసు విచారణను ప్రభుత్వం సిఐడికి అప్పగించిందని, ఉత్తర్వులు రాగానే విచారణ ఫైలు సిఐడి అధికారులకు అప్పగిస్తామన్నారు. విచారణ తరువాత సజ్జల మీడియాతో మాట్లాడారు.

వైసీపీ నేతలను వేధించడమే టీడీపీ పని- సజ్జల

టీడీపీ అధికారంలోకి వచ్చాక ప్రజల సంక్షేమం, పరిపాలన గురించి వదిలేశారన్నారు. వైసీపీ నాయకులను వేధించడమే ప్రభుత్వం పనిగా పెట్టుకుందని సజ్జల రామకృష్ణారెడ్డి ఆరోపించారు. వైసీపీ నేతలను భయభ్రాంతులకు గురిచేస్తున్నారన్నారు. తనను గురువారం విచారణకు పిలిచి సంబంధం లేని ప్రశ్నలు వేశారని చెప్పారు. టీడీపీ కార్యాలయంపై దాడి కేసులో తమ పార్టీ నేతలను పోలీసులు వేధిస్తున్నారన్నారు. టీడీపీ అధికారంలోకి వచ్చాక ప్రజల సంక్షేమం, పరిపాలన గురించి వదిలేశారన్నారు. వైసీపీ నాయకులను వేధించడమే ప్రభుత్వం పనిగా పెట్టుకుందని సజ్జల రామకృష్ణారెడ్డి ఆరోపించారు. వైసీపీ నేతలను భయభ్రాంతులకు గురిచేస్తున్నారన్నారు.

తనను గురువారం విచారణకు పిలిచారని, రోజూ నిందితుల సంఖ్యను పెంచుకుంటూ వెళ్తున్నారని సజ్జల పేర్కొన్నారు. ఘటన జరిగిన రోజు తాను ఇక్కడ లేనని, ఇదే విషయాన్ని పోలీసుల విచారణలో తెలిపానన్నారు. టీడీపీ కార్యాలయంపై దాడి ఘటనతో తనకు ఏ మాత్రం సంబంధం లేదన్నారు. ఆ రోజు చాలా దూరంలో వేరే కార్యక్రమంలో పాల్గొన్నానని, ఆ వివరాలను విచారణ అధికారులకు ఇచ్చినట్లు తెలిపారు. విపక్షం లేకుండా చేయాలని టీడీపీ కూటమి ప్రభుత్వం భావిస్తోందన్నారు. వైసీపీకి సీట్లు తక్కువగా వచ్చి ఉండవచ్చని.. 40 శాతం ఓట్లు పడ్డాయనే విషయాన్ని గుర్తించుకోవాలన్నారు. ఎన్నికల హామీల అమలు నుంచి రాష్ట్ర ప్రజల దృష్టి మళ్లించడంకోసమే ఈ కేసులు పెడుతున్నారన్నారు.

పోలీసుల దర్యాప్తు పారదర్శకంగా జరగడం లేదని ఆరోపించారు. టీడీపీ ప్రభుత్వం మొదలు పెట్టిన తప్పుడు సంస్కృతికి బదులు కూడా ఇలాగే ఉంటుందని హెచ్చరించారు. 2019 నుంచి తాము కక్ష పూరితంగా వ్యవహరిస్తే టీడీపీ నాయకులు చాలా ఇబ్బంది పడేవారన్నారు. ఇప్పటికైనా టీడీపీ ప్రభుత్వం ఇటువంటి పనులు మానుకోవాలని తెలిపారు. దాడిలో పాల్గొన్నవారు తమ పేర్లు చెప్పారా లేదా పోలీసులు రాసుకున్నారా అని ప్రశ్నించారు.

వాల్మీకి జీవితాన్ని ప్రతి ఒక్కరూ
తెలుసుకోవాలి

ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి: ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వం వాల్మీకి ఋషి జయంతిని రాష్ట్ర పండుగగా నిర్వహిస్తోందని, రామాయణ మహా కావ్యాన్ని మానవాళికి అందించిన వాల్మీకి జీవితాన్ని ప్రతి ఒక్కరూ తెలుసుకోవాలని ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాన్ తెలిపారు. వేటగాడైన రత్నాకరుడు తారక మంత్రోపదేశం పొంది వాల్మీకిగా మారి రామాయణ కావ్యాన్ని రచించిన క్రమాన్ని తెలుసుకొంటే ఆధ్యాత్మిక జ్ఞానం విలువ తెలుస్తుందన్నారు. నేడు వాల్మీకి జయంతి సందర్భంగా దైవ చింతన కలిగే ప్రతి ఒక్కరికీ, వాల్మీకిని ఆరాధించేవారందరికీ శుభాకాంక్షలు తెలిపారు.

మహిళా ఐపీఎస్‌పై సీబీఐ కేసు

● రూ.1200 కోట్ల కుంభకోణం దర్యాప్తులో బయటపట్ట ఐపీఎస్ ఫోర్జరీ కుట్ర ● మహారాష్ట్రలో ఫిక్స్‌డ్ డిపాజిట్ల పేరుతో అనేక మందిని మోసం చేసిన ఓ సొసైటీ

ముంబయి: మహారాష్ట్రలోని ఓ మహిళా ఐపీఎస్ పై సీబీఐ కేసు నమోదు చేసింది. రూ. 1200 కోట్ల కుంభకోణానికి సంబంధించిన దర్యాప్తు వ్యవహారంలో ఆమె ఫోర్జరీ, నేరపూరిత కుట్రకు పాల్పడడమే అందుకు కారణంగా తెలుస్తోంది. ఈ విషయాన్ని సీబీఐ తాజాగా వెల్లడించింది. జల్గావ్ జిల్లాలోని భైచంద్ హీరాచంద్ రైసోనీ క్రెడిట్ సొసైటీ ఫిక్స్‌డ్ డిపాజిట్ల పేరుతో అనేకమందిని మోసం చేసింది. రూ. 1200 కోట్లకు పైగా కుంభకోణానికి పాల్పడింది. ఈ కుంభకోణం 2015లో వెలుగులోకి వచ్చింది. ఈ కేసు 2020లో సీబీఐకి బదిలీ అయింది. ఈ వ్యవహారానికి సంబంధించిన కేసులను దర్యాప్తు చేసిన సిట్కు ఐపీఎస్ అధికారిణి భాగ్యశ్రీ నవ్టకే నేతృత్వం వహించారు. ఈ క్రమంలోనే ఆమె దర్యాప్తులో ఎన్నో అవకతవకలకు పాల్పడినట్లు సీబీఐ పేర్కొంది. ఒకే రోజు ఒక్క నేరం కింద మూడు కేసులు నమోదు చేయడం.. కేసు కోసం హాజరుకాకుండానే ఫిర్యాదుదారుల సంతకాలను ఫోర్జరీ చేయడంలో అధికారిణి ప్రమేయం ఉన్నట్లు సీబీఐ విచారణలో తేలింది. దీంతో ఆమె నేరపూరిత కుట్రకు పాల్పడినట్లుగా దర్యాప్తు సంస్థ ఫిర్యాదులో ప్రస్తావించింది. ఈ పరిణామాల నేపథ్యంలో సీబీఐ కేసు నమోదు చేసింది. 2020లో ఈ వ్యవహారానికి సంబంధించి కంపెనీ డైరెక్టర్లపై సీబీఐ కేసు నమోదు చేసింది. మరుసటి ఏడాది ప్రధాన నిందితుడు జితేంద్ర కందారేను పుణె పోలీసులు అరెస్టు చేశారు.

తమిళ రాజకీయాలపై పవన్ ఆసక్తి

● అన్నా డీఎంకేకు మద్దతుగా పవన్ కళ్యాణ్ ప్రకటన ● అన్నాడీఎంకే ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా ఎక్స్ వేదికగా అభినందనలు ● సనాతన ధర్మంపై తమిళనాడు డిప్యూటీ సీఎం ఉదయనిధిని టార్గెట్ చేసిన పవన్ ● ఎంజీఆర్, జయలలిత వారసత్వాన్ని కొనసాగించాలని పిలుపు ● పళనిస్వామి -పన్నీర్ సెల్వం కలిసి పోవాలని పవన్ సూచన

చెన్నై: జనసేన అధినేత, ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ తమిళ రాజకీయాలపై ప్రభావం చూపేందుకు ఆసక్తి చూపుతున్నట్లు కనిపిస్తోంది. సనాతన ధర్మంపై ఇప్పటికే తమిళనాడు డిప్యూటీ సీఎం ఉదయనిధి స్టాలిన్ను టార్గెట్ చేసిన పవన్.. తాజాగా అన్నాడీఎంకేకి మద్దతు ప్రకటించారు. అన్నాడీఎంకే ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా ఆయన సోషల్ మీడియా ఫ్లాట్ఫామ్ ఎక్స్ వేదికగా అభినందనలు తెలిపారు. తమిళం, ఇంగ్లిష్లో ట్వీట్ చేశారు. ఎంజీఆర్, జయలలిత వారసత్వాన్ని కొనసాగిస్తూ తమిళ ప్రజల బలమైన స్వరంగా నిలవాలని ట్వీట్లో పవన్ కళ్యాణ్ పేర్కొన్నారు. అన్నాడీఎంకే ప్రధాన కార్యదర్శి ఎడప్పాడి పళనిస్వామితోపాటు పార్టీని వీడిన పన్నీర్ సెల్వానికి కూడా పవన్ కళ్యాణ్ అభినందనలు తెలిపారు. ఇద్దరు కలిసి పోవాలని పరోక్షంగా సూచించారు. తిరుపతి వారాహి సభలో పవన్ కళ్యాణ్ చేసిన కామెంట్స్.. ఇప్పుడు ఎక్కడికో దారితీస్తున్నాయి. దక్షిణాదిలో మొలకెత్తిన సనాతన వాదం.. పవన్ కళ్యాణ్ వర్సెస్ ఉదయనిధిగా మారింది.

వీళ్లిద్దరి సనాతన వాదన.. రెండు రాష్ట్రాల్లో కొత్త చర్చకు తావిచ్చాయి. ఇక ఇదే సమయంలో డీఎంకే పార్టీకి బద్ధశత్రువైన.. అన్నాడీఎంకే పార్టీని అభినందిస్తూ ఏపీ సీఎం పవన్ కళ్యాణ్ చేసిన ట్వీట్స్ ఇంట్రెస్టింగ్గా మారాయి. అన్నాడీఎంకే పార్టీ ఏర్పాటై 53 ఏళ్లు కావొస్తున్న నేపథ్యంలో ఆ పార్టీ వ్యవస్థాపకుడు, మాజీ సీఎం ఎంజీఆర్, మాజీ ముఖ్యమంత్రి జయలలిత గురించి జనసేన అధినేత పవన్ కళ్యాణ్ ఆసక్తికర ట్వీట్ చేశారు.మతం మన దేశంలో పదేపదే రాజకీయ అస్త్రంగా మారుతోంది. మతం ఆధారిత ఓటుబ్యాంకులే టార్గెట్గా రాజకీయ పార్టీలకు సంప్రదాయమైంది. తిరుపతి వారాహి డిక్లరేషన్ సందర్భంగా సనాతన ధర్మం గురించి మాట్లాడిన పవన్.. ఇదే క్రమంలో ఉదయనిధి స్టాలిన్ సనాతన ధర్మం గురించి చేసిన వ్యాఖ్యలు పెద్ద దుమారమే రేగాయి. రెండు రాష్ట్రాలకు ఇద్దరూ కొత్తగా కొలువునెక్కిన డిప్యూటీ సీఎంలు. తిరుగులేని పవర్ సెంటర్లు. పొలిటికల్ సత్తాలోనే కాదు.. యూత్ ఫాలోయింగులో కూడా ఒకరికొకరు తీసిపోరు.

సినిమా గ్లామర్లో ఎవరికివాళ్లే తీసిపోరు. వీళ్లు సైగ చేస్తే చాలు వేలాదిమంది కదలి వస్తారు. కానీ.. రాష్ట్రాలు వేరువేరైనా.. వీళ్లిద్దరి మధ్య ఇప్పుడొక అగాధం ఏర్పడింది. సనాతనం సబ్జెక్టు మీద వీళ్లిచ్చిన విరుద్ధమైన స్టేట్మెంట్లే దేశవ్యాప్తంగా చర్చనీయాంశంగా మారాయి. ఏపీ డిప్యూటీ సీఎంగా పవన్ కళ్యాణ్ బాధ్యతలు నిర్వహిస్తూనే హిందూత్వాన్ని గట్టిగా వినిపిస్తున్నారు. మనిషిగా మాత్రం నేను రాజీపడని సనాతన వాదిని.. అని నొక్కి చెప్పిన పవన్.. తనను తాను హిందుత్వ చాంపియన్గా ప్రకటించుకున్నారు. అక్కడితోనే ఆగలేదు. సనాతన ధర్మాన్ని అవహేళన చేసే ఏ శక్తినైనా వదిలే ప్రసక్తే లేదు.. సనాతన ధర్మాన్ని ఎవరూ నిర్మూలించలేరు.. ఎవరైనా ప్రయత్నిస్తే వాళ్లే కొట్టుకుపోతారు అంటూ కొందరి పేర్లు కూడా ప్రస్తావించారు. వాళ్లలో కాంగ్రెస్ పార్టీ సుప్రీం రాహుల్గాంధీ ఒకరు.. డీఎంకె యువ దళపతి ఉదయనిధి స్టాలిన్ మరొకరు. తను చేసే శబ్దం తమిళనాడు దాకా వినబడాలంటూ తమిళంలోనే ఝలక్ ఇచ్చారు పవన్. ఈ ఒక్క కామెంట్తో సనాతన ధర్మంపై ఏపీ, తమిళనాడు ఉప ముఖ్యమంత్రుల మధ్య కోల్డ్ వార్ మొదలైంది. భాషలు వేరైనా, రాష్ట్రాలు వేరైనా.. సనాతన సబ్జెక్ట్ ఇద్దరినీ ఒక్కటిచేసింది. ఇద్దరి మధ్య మంటలు రాజేసింది. గతంలో సనాతన ధర్మాన్ని వైరస్తో పోల్చిన ఉదయనిధి స్టాలిన్.. చాలా గ్యాప్ తర్వాత దేశవ్యాప్తంగా మత రాజకీయాల తేనెతుట్టను కదిపారు. సరిగ్గా ఏడాది కిందట తను హీరోగా చేసి మామన్నన్ సినిమా సక్సెస్ మీట్ సందర్భంగా ఉదయనిధి అన్న మాటలు.. అప్పట్లో ఒక సంచలనం అయ్యాయి.

అయితే డీఎంకేలో రైజింగ్స్టార్గా ఎదుగుతున్న తమ యువ కిశోరాన్ని పవన్ కల్యాణ్ పరోక్షంగా కామెంట్ చేశారని జీర్ణించుకోలేకపోయారు తమిళ అభిమానులు. స్టాలిన్ వ్యాఖ్యల్ని పవన్ వక్రీకరించారని మధురైలో కేసు కూడా పెట్టారు. ఇక తాజాగా పవన్ కళ్యాణ్ ఏఐడీఎంకే పార్టీని అభినందనలు తెలువుతూ ట్వీట్ చేయడం మరోసారి సంచలనంగా మారింది.

విశాఖ విజయసాయిరెడ్డికే.. జగన్ నయా ప్లాన్!



ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : విశాఖ సహా ఉత్తరాంధ్ర బాధ్యతలను రాజ్యసభ సభ్యుడు వి.విజయసాయిరెడ్డికి అప్పగించాలని జగన్ నిర్ణయించారని అంటున్నారు. తాజాగా వైసీపీ కో ఆర్డినేటర్లతో పార్టీ సమావేశాన్ని జగన్ నిర్వహించారు. అందులో విజయసాయిరెడ్డికి తిరిగి విశాఖ జిల్లా బాధ్యతలు అప్పగించేందుకు నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది. విజయసాయిరెడ్డికి ఉత్తరాంధ్రపై పట్టు ఉందని, ఆయన మళ్ళీ వైసీపీకి పూర్వ వైభవం తీసుకుని వస్తారని జగన్ నమ్ముతున్నట్లు సమాచారం.

వైసీపీలో చేరిన టీడీపీ కీలక నేత

ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : టీడీపీకి ఊహించని దెబ్బ తగిలింది. కాకినాడ జిల్లా ప్రత్తిపాడు నియోజకవర్గంలో టీడీపీ రాష్ట్ర కార్యదర్శి ముదునూరి మురళీకృష్ణంరాజు పార్టీకి రాజీనామా చేశారు.

వైసీపీ అధినేత, మాజీ సీఎం వైఎస్ జగన్మోహన్ రెడ్డి సమక్షంలో ఆ పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. మాజీ సీఎం జగన్ పార్టీ కండువా కప్పి ఆయనను ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో పలువురు పార్టీ నేతలు పాల్గొన్నారు.

మెరుగైన వైద్య సేవల కోసం 30 అంశాల కార్యాచరణ ప్రణాళిక

● ఆరోగ్య శాఖా మంత్రి సుదీర్ఘ సమీక్ష ● గత రెండు నెలల్లో ఏమేరకు మార్పు తెచ్చారని ప్రశ్నించిన మంత్రి సత్యకుమార్ యాదవ్ ● శుభ్రత, సైనేజ్ బోర్డులు, ఓపీ రిజిస్ట్రేషన్, రిసెప్షన్, ఫీడ్ బ్యాక్ , హాజరు నియంత్రణ, కేంద్రీకృత నమూనాల సేకరణ వంటి పలు అంశాల్లో మార్పులు తెచ్చామన్న జీజీహెచ్‌ల సూపరింటెండెంట్లు ● మార్పును ప్రజలు గమనించారా? మీడియా గుర్తించిందా ? అని అడిగిన మంత్రి ● సూపరింటెండెంట్లు, వైద్య సిబ్బంది కృషిని ప్రశంసిస్తూనే... చేయాల్సింది చాలా ఉందన్న మంత్రి ● పట్టుదల, కృషితో జీజీహెచ్ల నిర్వహణ, సేవల్ని మెరుగుపర్చాలన్న మంత్రి సత్యకుమార్ యాదవ్

ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి: ప్రభుత్వ సర్వజనాసుపత్రుల నిర్వహణ, సేవల్ని మెరుగుపర్చి వీటి పట్ల ప్రజల్లో సానుకూల అభిప్రాయాన్ని కలిగించేందుకు రెండు నెలల క్రితం రూపొందించిన 30 అంశాలతో కూడిన కార్యాచరణ ప్రణాళిక అమలుపై రాష్ట్ర వైద్య, ఆరోగ్య మరియు కుటుంబ సంక్షేమ శాఖా మంత్రి శ్రీ సత్యకుమార్ యాదవ్ గురువారంనాడు వెలగపూడి సచివాలయంలో సుదీర్ఘంగా సమీక్షించారు. మూడు గంటల పాటు సాగిన సమీక్షలో అంశాల వారీగా జీజీహెచ్లలో చేపట్టబడిన చర్యలపై వివరాల్ని మంత్రి అడిగి తెలుసుకున్నారు. పలు చర్యలు చేపట్టామని సూపరింటెండెంట్లు వివరించగా.... తద్వారా ఆసుపత్రుల నిర్వహణ, సేవల నాణ్యతలో వచ్చిన మార్పుల్ని ప్రజలు గమనించినప్పుడే సార్ధకత ఉంటుందని, ఈ దిశగా ప్రసార మాధ్యమాల్లో వార్తల్ని చూడలేదని మంత్రి వ్యాఖ్యానించారు. ఆసుపత్రుల అధికారులు తమ ప్రయత్నాల్ని, వాటి ఫలితాల్ని ప్రసార మాధ్యమాల ద్వారా ప్రజలకు తెలపాలని ఆయన సూచించారు.

ఈ సమీక్షా సమావేశంలో ప్రభుత్వ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి శ్రీ ఎం.టి.కృష్ణబాబు, డిఎంఇ డాక్టర్ నరసింహం , 16 ప్రభుత్వ సర్వజనాసుపత్రులు, విశాఖపట్నంలోని ఛాతి వ్యాధుల ఆసుపత్రి సూపరింటెండెంట్, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

సూపరింటెండెంట్లు, ఇతర వైద్య సిబ్బంది చేస్తున్న కృషిని ప్రశంసిస్తూ, ప్రభుత్వ వైద్య సేవల పట్ల ప్రజల్లో మరింత సానుకూల అభిప్రాయాన్ని కల్పించేందుకు ఇంకా శ్రమించి, గమనించదగ్గ మార్పులు తీసుకురావాల్సిన అవసరం ఉందని మంత్రి సత్యకుమార్ యాదవ్ వ్యాఖ్యానించారు. ప్రభుత్వాసుపత్రులు కొన్ని పరిమితులకు లోబడి పనిచేస్తున్నా నాణ్యమైన సేవల్ని ఆశించే హక్కు ప్రజలకు ఉందని, వారి అంచనాల మేరకు పనిచేయడం ప్రభుత్వ వైద్య సిబ్బంది బాధ్యత అని మంత్రి స్పష్టం చేశారు. తమ బాధ్యతల్ని గుర్తించి పట్టుదలతో కృషి చేస్తే సత్ఫలితాల్ని సాధించవచ్చని ఆయన అన్నారు. జీజీహెచ్లలో జరుగుతున్న కృషి, వాటి ఫలితాల్ని క్షేత్రస్థాయిలో పరిశీలించి వాస్తవాల్ని మదింపు చేసేందుకు తగు చర్యల్ని చేపడతామని ఆయన అన్నారు.

30 అంశాల కార్యాచరణ ప్రణాళికలో మొదటి కొద్ది నెలల్లో చేపట్టాల్సిన కొన్ని చర్యలపై 17 ఆసుపత్రుల సూపరింటెండెంట్లు తెలిపిన ప్రగతి వివరాలు

1) సాయంకాలం ఓపీ సేవలు అందిస్తున్న ఆసుపత్రులు–17
2) రోగులు, సహాయకుల నుంచి అభిప్రాయాలు సేకరిస్తున్న ఆసుపత్రులు–17
3) ఫిర్యాదులు, సలహాల పెట్టెలను ఏర్పాటు చేసిన ఆసుపత్రులు –17
4) ఆసుపత్రులు అందిస్తున్న సేవల వివరాల్ని తరచుగా ప్రజలకు మీడియా ద్వారా తెలియజేస్తున్న ఆసుపత్రులు–15
5) స్పెషలిస్టులు, సీనియర్ డాక్టర్ల ద్వారా మధ్యాహ్నం ఓపీ సేవల్ని అందిస్తున్న ఆసుపత్రులు–15
6) రోగులు, సహాయకులు ప్రయోజనాలతో సైనేజ్ బోర్డుల్ని ఏర్పాటు చేసిన ఆసుపత్రులు–14
7) ఓపీ సేవలకు సమీపంలో రక్త నమూనాల సేకరణ జరుపుతున్న ఆసుపత్రులు –14
8) వైద్యులు, ఇతర సిబ్బంది హాజరును పటిష్టంగా పర్యవేక్షిస్తున్న ఆసుపత్రులు –14
9) ఆసుపత్రులు, ప్రాంగణాల్లో పరిశుభ్రమైన వాతావరణాన్ని కల్పించిన ఆసుపత్రులు–13
10) రోగులకు కేవలం అర గంట సమయంలో ఓపీ రిజిస్ట్రేషన్ కల్పిస్తున్న ఆసుపత్రులు–12

మధ్య, దీర్ఘ కాలిక వ్యవధిలో పూర్తి చేయాల్సిన, వివిధ ఆసుపత్రులు చేపట్టిన చర్యల గురించి కూడా ఈ సమావేశంలో క్షుణ్ణంగా చర్చించారు. నిర్దేశించిన విధంగా వివిధ కాలపరిమితుల్లో రెండు నెలల క్రితం రూపొందించిన 30 అంశాల కార్యాచరణ ప్రణాళికను నిబద్ధతతో అమలు చేసి ప్రజోపయోగం కోసం సత్ఫలితాల్ని సాధించాలని మంత్రి సత్యకుమార్ యాదవ్ సూచించారు.

ప్రజలకు మెరుగైన సేవల్ని అందించడానికి రూ.240 కోట్ల విలువైన వివిధ డయాగ్నోస్టిక్ పరికరాల అవసరం ఉందని, రోగులకు సేవలందించేందుకు 725 మంది సహాయకులు, 300 మంది స్టాఫ్ నర్సుల అవసరం ఉందని వివిధ ఆసుపత్రుల సూపరింటెండెంట్లు మంత్రికి వివరించారు. అదే విధంగా వివిధ ఆసుపత్రుల్లో డాక్టర్ల కొరత ముఖ్యంగా రేడియాలజిస్టులు, రేడియోగ్రఫర్ల కొరత ఉందని మంత్రి దృష్టికి తెచ్చారు. ఈ అవసరాలతో పాటు గతంలో అందిన సమాచారం మేరకు పారామెడికల్, ల్యాబ్ టెక్నీషియన్ల కొరతను కూడా తీర్చడానికి తగు చర్యల్ని చేపట్టాలని మంత్రి సత్యకుమార్ యాదవ్ తమ శాఖ ఉన్నతాధికారుల్ని ఆదేశించారు.

ఇజ్రాయెల్‌కు ఇరాన్ వార్నింగ్

● మాపై దాడి చేస్తే.. తీవ్ర పరిణామాలు
● ఇరాన్ ఐఆర్జీసీ చీఫ్ చీఫ్ హసన్ సలామీ
● ప్రతీకారం తీర్చుకొనేందుకు సిద్ధమవుతున్నామని ప్రకటన

టెల్అవీవ్ : ఇరాన్పై ప్రతిదాడి చేస్తే ఆ తర్వాత చోటు చేసుకొనే పరిణామాలకు ఇజ్రాయెల్ బాధపడాల్సి ఉంటుందని ఐఆర్జీసీ చీఫ్ హసన్ సలామీ హెచ్చరించారు. ఇటీవల ఇజ్రాయెల్ దాడిలో చనిపోయిన జనరల్ అబ్బాస్ నీలోఫర్సన్ అంత్యక్రియల్లో పాల్గొన్న సందర్భంగా ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. పొరబాటున కూడా ఈ ప్రాంతంలో లేదా ఇరాన్పై గానీ దాడి చేస్తే.. మేము కచ్చితంగా తీవ్రంగా సమాధానం చెబుతాం అని సలామీ పేర్కొన్నారు. అమెరికా పంపించిన థాడ్ మిసైల్ డిఫెన్స్ వ్యవస్థ ఏమాత్రం ఆధారపడదగినది కాదని సలామీ విమర్శించారు. తమపై దాడులు చేసి ఎవరూ సురక్షితంగా ఉండలేరన్నారు. ఇజ్రాయెల్ బలహీనతలు తమకు బాగా తెలుసని పేర్కొన్నారు. మరోవైపు ఇజ్రాయెల్ దాడులను దౌత్యపరంగా కూడా ఎదుర్కొనేందుకు ఇరాన్ విదేశాంగ మంత్రి అబ్బాస్ అరాక్చీ పశ్చిమాసియా దేశాల్లో పర్యటిస్తూ మద్దతు కూడగడుతున్నారు. తాజాగా ఆయన నేడు కైరోకు చేరుకొన్నారు. నేడు ఈజిప్ట్ ఉన్నతాధికారులతో చర్చలు మొదలుపెట్టారు. ఇప్పటికే సౌదీ అరేబియా, ఖతర్, ఇరాక్, లెబనాన్లో పర్యటించిన విషయం తెలిసిందే. అక్టోబర్ 1వ తేదీన ఇరాన్ భారీ బాలిస్టిక్ క్షిపణులతో ఇజ్రాయెల్పై దాడులు చేసింది. వీటిల్లో కొన్ని లక్ష్యాలకు అత్యంత సమీపంలో పడ్డాయి. మిగిలిన వాటిని ఎయిర్డిఫెన్స్ వ్యవస్థలు అడ్డుకొన్నాయి. ఇరాన్ దాడికి ప్రతీకారం తీర్చుకోవడానికి ఇజ్రాయెల్ సన్నద్ధమైంది. చివరి క్షణంలో ఏమైనా మార్పులు చేర్పులు జరిగితే తప్ప.. ఇరాన్లో ఏయే లక్ష్యాలను ధ్వంసం చేయాలన్న అంశంపై ఇప్పటికే ఒక స్పష్టమైన ప్లాన్ సిద్ధం చేసినట్లు తెలుస్తోంది. ఈ మేరకు లక్ష్యాల జాబితాను ఇజ్రాయెల్ సైన్యం (ఐడీఎఫ్).. ప్రధాని నెతన్యాహుకు, రక్షణ మంత్రి యోవ్ గలాంట్కు సమర్పించినట్లు ఛానల్ 12 న్యూస్ పేర్కొంది. లక్ష్యాలు స్పష్టంగా ఉన్నాయి. ఎప్పుడు దాడి చేయాలన్నదే నిర్ణయం కావాలి అని కాన్ పబ్లిక్ బ్రాడ్కాస్టర్ కూడా ఓ కథనం ప్రచురించింది.

భారత్‌కు వ్యతిరేకంగా సాక్ష్యాలు లేవు

● ఎట్టకేలకు ఒప్పుకున్న కెనడా ప్రధాని జస్టిన్ ట్రూడో ● కేవలం ఇంటెలిజెన్స్ ఇన్పుట్స్ మాత్రమే ఉన్నాయని ప్రకటన ● ఘాటుగా స్పందించిన భారత్ ● ఇరుదేశాల మధ్య సంబంధాలు దెబ్బతినడానికి ట్రూడోనే బాధ్యత వహించాలన్న భారత్

టొరంటో: ఖలిస్తానీ ఉగ్రవాది హర్దీప్ సింగ్ నిజ్జర్ హత్య భారత్, కెనడాల మధ్య చిచ్చుపెట్టింది. గతేడాది నుంచి ఇరుదేశాల మధ్య సంబంధాలు అంతంతమాత్రంగానే ఉన్నాయి. తాజాగా కెనడా ప్రభుత్వం ఈ హత్యలో భారత దౌత్యవేత్తల ప్రమేయం ఉందని, ముఖ్యంగా భారత అగ్రశ్రేణి దౌత్యవేత్త సంజయ్ కుమార్ వర్మతో పాటు మరికొందరు ఇన్వాల్వ్ అయ్యారని ఆరోపించింది. దీంతో ఒక్కసారిగా భారత్ ఫైర్ అయింది. కెనడాలోని భారత రాయబారుల్ని ఉపసంహరించుకుంది. ఇండియాలో కెనడా రాయబారుల్ని దేశం వదిలి వెళ్లాలని ఆదేశించింది. గతేడాది నిజ్జర్ హత్య తర్వాత కెనడా పీఎం జస్టిన్ ట్రూడో మాట్లాడుతూ, భారత ప్రభుత్వ ఏజెంట్ల పాత్ర ఉందని చెప్పాడు. అయితే, దీనికి సాక్ష్యాలు సమర్పించాలని అప్పటి నుంచి భారత ప్రభుత్వం అడుగుతూనే ఉంది.

ఇదిలా ఉంటే, తాజాగా తమ వద్ద సాక్ష్యాలు లేవని ఆ దేశ ప్రధాని జస్టిన్ ట్రూడో అంగీకరించాడు. ఇంటెలిజెన్స్ ఇన్పుట్స్ ఉన్నాయి తప్పితే, బలమైన సాక్ష్యాలు లేవని అన్నారు. కెనడాతో పాటు ఫైవ్ ఐస్ మిత్రదేశాల నుంచి ఇంటెలిజెన్స్ ఉందని, ఇందులో భారత ప్రమేయం ఉందని స్పష్టంగా ఉంది. కెనడియన్ గడ్డపై కెనడియన్ని చంపేశారు అన్నాడు.కెనడా, యునైటెడ్ స్టేట్స్, యునైటెడ్ కింగ్డమ్, ఆస్ట్రేలియా మరియు న్యూజిలాండ్లతో కూడిన ఫైవ్ ఐస్ నెట్వర్క్ నిఘా మరియు సిగ్నల్స్ ఇంటెలిజెన్స్ పై దృష్టి పెడుతుంది.

మోడీ ప్రభుత్వాన్ని విమర్శించే కెనడియన్ల సమాచారాన్ని సేకరించే పనిలో భారత దౌత్యవేత్తలు ఉన్నారని, ఈ డేటాను లారెన్స్ బిష్ణోయ్ గ్యాంగ్కి పంపించారని, బిష్ణోయ్తో పాటు భారత సీనియర్ అధికారులు, నేరసంస్థలకు పంపినట్లు ట్రూడో ఆరోపించాడు. 2023 బ్రిటీష్ కొలంబియాలోని సర్రేలో గురుద్వారా వెలుపల నిజ్జర్ని కాల్చి చంపారు. ఈ హత్యలో ఆరుగురు భారత దౌత్యవేత్తలకు సంబంధం ఉందని రాయల్ కెనడియన్ మౌంటెడ్ పోలీస్ ఆరోపించింది. అయితే, జస్టిన్ ట్రూడో ఎన్నికల్లో ఓటు బ్యాంకు రాజకీయాల కోసం, ఖలిస్తానీ సిక్కుల ఓట్లు పొందేందుకు ఈ తరహాలో భారత్పై వ్యతిరేక ప్రచారం చేస్తున్నారని మన విదేశీ వ్యవహారాల మంత్రిత్వ శాఖ ఆరోపించింది.

భారత్కి పెద్ద విజయం:

గతేడాది కాలంగా కెనడా నుంచి భారత్ సాక్ష్యాలను కోరుతోంది. కెనడా ఈ సాక్ష్యాలను ఇవ్వడం లేదు. ఇదే విషయాన్ని భారత్ పలుమార్లు ఆ దేశం దృష్టికి తీసుకెళ్లింది. తాజాగా కెనడా ప్రధాని ఇలా సాక్ష్యాలు లేవని ఒప్పుకోవడం భారత్కి ఘన విజయమని చెప్పవచ్చు. కెనడియన్ జర్నలిస్ట్ డేనియల్ బోర్డ్మాన్ మాట్లాడుతూ.. ఇది భారతీయ కథనానికి ఒక పెద్ద విజయమని అభివర్ణించాడు.

దీనిపై భారత్ కూడా ఘాటుగా స్పందించింది. తాము గత ఏడాది కాలంగా ఇదే విషయాన్ని చెబుతున్నట్లు పేర్కొంది. ఈ రోజు కెనడా పీఎం చెప్పిన విషయాన్ని, మేము నిరంతరంగా చెబుతూనే ఉన్నాము. కెనడా భారత్ మరియు భారత దౌత్యవేత్తలకు వ్యతిరేకంగా తీవ్రమైన ఆరోపణలకు మద్దతుగా ఎలాంటి సాక్ష్యాధారాలను అందించలేదు అని విదేశాంగ మంత్రిత్వ శాఖ ఒక ప్రకటనలో పేర్కొంది. కెనడా–భారత్ మధ్య దౌత్యవివాదానికి పీఎం ట్రూడోనే బాధ్యత వహించాలని చెప్పింది.

రాజ్యాంగంలో మార్పులు చేసిన కిమ్

దక్షిణ కొరియా శత్రు దేశంగా పేర్కొంటూ సవరణలు



సియోల్: ఉత్తర, దక్షిణ కొరియాల మధ్య శత్రుత్వం గురించి ప్రపంచమంతటా తెలిసిందే. ఇరుదేశాల మధ్య వైరం కొనసాగుతోంది. ఈక్రమంలో ఉత్తర కొరియా కీలక నిర్ణయం తీసుకుంది. దక్షిణకొరియాను శత్రుదేశంగా పరిగణిస్తూ తమ రాజ్యాంగంలో మార్పులు చేపట్టినట్లు ఉత్తర కొరియా తాజాగా వెల్లడించింది. 1991లో ఉత్తర–దక్షిణకొరియా దేశాల మధ్య జరిగిన కీలక ఒప్పందాన్ని కిమ్ సర్కారు రద్దు చేసుకోవాలని నిర్ణయించింది. అందులోభాగంగా తమ రాజ్యాంగంలో న్యాయపరమైన సవరణలు చేయల్సిఉందని ఉత్తర కొరియా అధ్యక్షుడు కిమ్ జోంగ్ ఉన్ ఈ ఏడాది ప్రారంభంలో వ్యాఖ్యానించారు. అధ్యక్షుడి ఆదేశాల మేరకే రాజ్యాంగంలో మార్పులు చేసినట్లు పాగ్యాంగ్ వెల్లడించింది. దక్షిణ కొరియాను శత్రుదేశంగా పరిగణించడం అనివార్యమైన, న్యాయపరమైన చర్యగా కిమ్ సర్కార్ పేర్కొంది. అయితే ఈ రాజ్యాంగ సవరణలకు సంబంధించిన మరిన్ని విషయాలు వెల్లడికావాల్సి ఉంది. ఇటీవల ఉత్తర, దక్షిణ కొరియాల మధ్య తీవ్ర ఉద్రిక్తతలు నెలకొన్నాయి. మే చివరివారం నుంచి దక్షిణ కొరియా గగనతలంపైకి వేల సంఖ్యలో చెత్త బెలూన్లు పంపుతుంది. ఈక్రమంలోనే దక్షిణ కొరియాతో తమకున్న సరిహద్దును పూర్తిగా మూసివేస్తున్నట్లు కిమ్ సర్కారు నిర్ణయించింది. అందులోభాగంగా ఇరుదేశాలను కలిపే రోడ్లు, రైల్వే మార్గాలను ఉత్తర కొరియా బాంబులతో పేల్చివేసింది. అయితే.. ఈ రోడ్లు, రైల్వే మార్గాల తొలగింపును సైన్యం దశలవారీగా పూర్తి చేస్తుందని వెల్లడించింది. మరోవైపు ఉత్తరకొరియా సరిహద్దుల వెంబడి తన సైన్యాన్ని పటిష్టం చేస్తుంది.

గ్యాంగ్‌స్టర్‌కు సల్మాన్ మాజీ ప్రేయసి మెసేజ్

● నమస్తే లారెన్స్ భాయ్.. అంటూ ఇన్ స్టా వేదికగా పోస్ట్ ● మీతో మాట్లాడాలని ఉంది.. ఫోన్ నెంబర్ చెప్పమని కోరిన సోమీ అలీ ● పాకిస్థానీ అమెరికన్ నటి సోమీ అలీ పోస్ట్ నెట్టింట వైరల్ ● గతంలో సల్మాన్ ఖాన్ శాడిస్ట్ అంటూ దూషించిన సోమీ అలీ

ముంబయి: బాలీవుడ్ నటుడు సల్మాన్ ఖాన్పై బెదిరింపులకు పాల్పడే లారెన్స్ బిష్ణోయ్ గ్యాంగ్పేరు తరచూ వార్తల్లో వినిపిస్తూ ఉంటుంది. ఎన్సీపీ నేత బాబా సిద్దిఖీ హత్యతో ఆ పేరు మరోసారి మారుమోగింది. ఈ తరుణంలో ఆ గ్యాంగ్స్టర్ పేరును ప్రస్తావిస్తూ సల్మాన్ మాజీ ప్రేయసి సోమీ అలీ ఇన్స్టాగ్రాం వేదికగా ఒక మెసేజ్ పెట్టారు. ఇప్పుడు ఈ పోస్టు నెట్టింట్లో వైరల్గా మారింది. నమస్తే లారెన్స్ బిష్ణోయ్. జైలు నుంచి కూడా మీరు జూమ్ కాల్స్ చేస్తారని నాకు తెలిసింది. నేను మీతో కొన్ని విషయాలు చర్చించేందుకు మీతో మాట్లాడాలని అనుకుంటున్నా. మిమ్మల్ని ఎలా సంప్రదించాలి. ఈ ప్రపంచంలో రాజస్థాన్ నాకు ఇష్టమైన ప్రదేశం. తొలుత మీతో జూమ్ కాల్లో మాట్లాడిన తర్వాత అక్కడికి వెళ్లాలని అనుకుంటున్నాను. నన్ను నమ్మండి.. ఇదంతా మీ మంచికోసమే. మీ మొబైల్ నంబర్ ఇస్తే.. సంతోషిస్తా అంటూ ఆమె తన పోస్టులో రాసుకొచ్చారు. అలాగే బిష్ణోయ్ ఫొటో షేర్ చేశారు. ఇప్పుడు ఈ పోస్టు చర్చనీయాంశంగా మారింది. ప్రస్తుతం ఆ గ్యాంగ్స్టర్ గుజరాత్ జైల్లో ఉన్నాడు.

ఇదిలా ఉంటే.. గతంలో సల్మాన్పై సోమీ అలీ తీవ్ర ఆరోపణలు చేశారు. సల్మాన్ నటించిన సూపర్హిట్ చిత్రం మైనే ప్యార్ కియా పోస్టర్ షేర్ చేసిన ఆమె.. అమ్మాయిల్ని కొట్టేవాడు. కేవలం నన్ను మాత్రమే కాదు ఎంతోమంది మహిళల్ని. దయచేసి ఇకనైనా ఆయన్ని అభిమానించడం ఆపండి. అతనొక శాడిస్ట్. మానసిక రోగి. ఈ విషయం మీ ఎవరికీ తెలియదు అని రాసుకొచ్చారు. అయితే ఆ పోస్టు వైరల్ కావడంతో తర్వాత దానిని డిలీట్ చేశారు.సోమీ అలీ పాకిస్థానీ అమెరికన్ నటి. పలు బాలీవుడ్ చిత్రాల్లో నటించారు. ఆందోళన్, మాఫియా వంటి చిత్రాలతో ఆమె గుర్తింపు తెచ్చుకున్నారు. సల్మాన్ ఖాన్ – సోమీ అలీ ప్రధాన పాత్రల్లో గతంలో ఓ చిత్రాన్ని ప్రకటించారు. చిత్రీకరణ దశలో ఉండగానే ఈ సినిమా ఆగిపోయింది. అయితే, ఈ సినిమా షూటింగ్ సమయంలోనే సోమీ – సల్మాన్ ప్రేమలో పడినట్లు అప్పట్లో వార్తలు చక్కర్లు కొట్టాయి. ఇదే విషయంపై ఓ సందర్భంలో సోమీ స్పందిస్తూ.. సల్మాన్ అంటే నాకెంతో ఇష్టం. సల్మాన్కు నా ప్రేమను తెలియజేశా అని చెప్పారు.

ఆ తర్వాత ఏమైందో ఏమో తెలియదు వీళ్లిద్దరూ విడిపోయారు. ఇక, సల్మాన్ ఖాన్ 1998లో కృష్ణ జింకలను వేటాడారు. దానికి సంబంధించి ఆయనపై కేసు నడుస్తోంది. కృష్ణజింకలను బిష్ణోయ్ వర్గం వారు పవిత్రంగా పరిగణిస్తారు. వీటిని వేటాడటం అదే వర్గానికి చెందిన లారెన్స్కు ఎంతమాత్రం నచ్చలేదు. 2018 నుంచి సల్మాన్ ఖాన్ను లక్ష్యంగా చేసుకొని ఈ గ్యాంగ్ పనిచేస్తోంది. 2024 ఏప్రిల్లో బాలీవుడ్ స్టార్ ఇంటిపై కాల్పులు జరిపింది. అంతకు ముందు అతడి ఫామ్ హౌస్ వద్ద రెక్కీలు నిర్వహించింది. దాదాపు పాతిక మందిని సల్మాన్పై దాడికి సిద్ధం చేసినట్లు నిఘా వర్గాలు గుర్తించాయి. తాజాగా సల్మాన్ హత్యకు కుట్ర కేసులో పోలీసులు ఒక వ్యక్తిని అరెస్టు చేశారు. అతడిది లారెన్స్ గ్యాంగ్ అని పోలీసులు తెలిపారు.

కుప్పం టీడీపీ నేత రాసలీలలు

సోషల్ మీడియాలో చక్కర్లు కొడుతున్న వీడియో

ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : ఏపీలో అధికార పార్టీలకు చెందిన నాయకుల రాసలీలలు ఒకొక్కటిగా వెలుగులోకి వస్తున్నాయి. అధికారంలో ఉన్న మూడు పార్టీలకు చెందిన నాయకుల లైంగిక వేధింపులకు పాల్పడటం ఇప్పుడు రాష్ట్ర రాజకీయాల్లో హాట్ టాపిక్గా మారింది. తిరుపతి జిల్లా సత్యవేడు నియోజకవర్గం టీడీపీ ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలంతో మొదలైన ఈ తతంగం ఇప్పటికీ కొనసాగుతూనే ఉంది. జిల్లా మహిళా అధ్యక్షురాలు వరలక్ష్మీతో టీడీపీ ఎమ్మెల్యే కోనేటి శృంగారం చేసిన వీడియో లీక్ అయిన సంగతి తెలిసిందే.తనని లైంగికంగా టీడీపీ ఎమ్మెల్యే లొంగదీసుకున్నారని వరలక్ష్మీ పోలీసులకు ఫిర్యాదు చేశారు.దీనికి సంబంధించిన వీడియోలు సైతం బయటకు రావడంతో కోనేటి ఆదిమూలంను పార్టీ నుంచి చేయడం జరిగింది. తాజాగా మరో టీడీపీ నేత రాసలీలలు వీడియో బయటకొచ్చింది. టీడీపీ నేత ఖాదర్ బాషా తనని లైంగికంగా వేధించారని ఓ యువతి పోలీసులకు ఫిర్యాదు చేసింది.

రేషన్ కార్డు ,ఇంటి స్థలం , పెన్షన్ ఇప్పిస్తానని నమ్మించి ఖాదర్ బాషా తనపై లైంగిక దాడికి పాల్పడ్డారని బాధితురాలు తన ఫిర్యాదులో పేర్కొంది. దీనికి సంబంధించిన వీడియో సోషల్ మీడియాలో మారింది. ఖాదర్ బాషా జిల్లా మంత్రి ప్రధాన అనుచరుడని తెలుస్తోంది. టీడీపీ ప్రధాన కార్యదర్శిగా ఖాదర్ బాషా పని చేస్తున్నారు. గత ఎన్నికల్లో కుప్పం పరిశీలకుడుగా కూడా ఖాదర్ బాషా కీలక పాత్ర పోషించారు. ప్రభుత్వం పథకాలు ఇప్పిస్తానని చెప్పి పేద మహిళలను ఖాదర్ బాషా లైంగికంగా లొంగదీసుకుంటున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. మరోవైపు ఈ వీడియో బయటకు వచ్చిన దగ్గర నుంచి ఖాదర్ బాషా అజ్ఞాతంలోకి వెళ్లాడని తెలుస్తోంది. అయితే దీనిపై కూటమి ప్రభుత్వం కానీ టీడీపీ నేతలు కానీ ఎవరూ కూడా ఇప్పటి వరకు స్పందించలేదు.



సొమ్ము భారతీయ విద్యార్థులది సోకు యూకె యూనివర్సిటీలది !

దూరపు కొండలు నున్నగా కనిపిస్తాయి. పొరుగింటి పుల్ల కూర రుచిగానే ఉంటుంది. విదేశీ చదువులు ఆకర్షణీయంగా తోస్తాయి. సొమ్మొకడిది, సోకొకడిది లాగా ఉంది విదేశీ యూనివర్సిటీల తీరు. మన యూనివర్సిటీలు అంటే అంత ఇష్టం ఉండదు. మధ్య తరగతితో పాటు పేద విద్యార్థులు కూడా రుణాలు తీసుకొని విదేశీ చదువులకు క్యూ కడుతున్నారు. తీరా చదువులు పూర్తి అయ్యాక ఉద్యోగ ఉపాధులు దొరక్క, చేసేదేమీ లేక నిరాశానిస్పృహలతో మూట ముల్లె సర్దుకొని వెనుదిరుగుతున్నారు. యూకె (యునైటెడ్ కింగ్‌డమ్) లేదా గ్రేట్ బ్రిటన్ అంటే ధనిక దేశమని ఓ అపోహ మన తల్లితండ్రులు, యువతలో కనిపిస్తున్నది. మన బలహీనతను ఆసరాగా చేసుకొని విదేశీ యూనివర్సిటీలు, ముఖ్యంగా యూకె లాంటి దేశాల ఉన్నత విద్యా సంస్థలు మన యువత చెల్లించే అపరిమిత ఫీజులతో మనుగడ సాగించడం, నాణ్యత కొరవడిన విద్యను అందించడం, కోర్సు పూర్తి కాగానే మీ దేశం వెళ్లమని గెంటేయడం అనాదిగా కొనసాగుతున్నది.

విద్యా సంవత్సరం 2022-23లో దాదాపు33 శాతం బ్రిటన్ లేదా యూకె విశ్వవిద్యాలయాలు నిధుల కొరతతో లోటు బడ్జెట్ నడుమ నత్తనడకతో కొనసాగుతున్నాయని, ఈ యూనివర్సిటీల మనుగడ విదేశీ విద్యార్థులు, ముఖ్యంగా భారతీయ యువత అధిక మొత్తంలో చెల్లించే ఫీజులతో ఆధారపడుతున్నట్లు తాజా విశ్లేషణలు స్పష్టం చేస్తున్నాయి. యూకె పౌరుల నుంచి అతితక్కువ ఫీజులు వసూలు చేస్తూ, విదేశీ విద్యార్థుల నుంచి అధిక మొత్తంలో ముక్కు పిండి వసూలు చేస్తూ తమ పబ్బం గడుపుతుంటున్నాయి. భారతీయ విద్యార్థులు 49 శాతం యూకెలోని తక్కువ ర్యాంకులు/ నాణ్యత కొరవడిన కోర్సులు కలిగిన యూనివర్సిటీల్లో, మామూలు ర్యాంకులు పొందిన యూనివర్సిటీల్లో 41 శాతం మంది, 10 శాతం మంది ఏ ర్యాంకు పొందని యూనివర్సిటీల్లో చేరుతున్నట్లు తెలుస్తున్నది. తొలి పది అత్యుత్తమ ర్యాంకులు పొందిన యూనివర్సిటీల్లో 4 శాతం మంది భారతీయ యువత మాత్రమే అడ్మిషన్లు పొంది చదువులు కొనసాగిస్తున్నారు. ఏరు దాటాక తెప్ప తగిలేసినట్లు, అధిక ఫీజులు చెల్లించి కోర్సులు పూర్తి చేసిన భారతీయ యువత వీసా గడువులు ముగియడంతో ఉద్యోగాలు దొరక్క బలవంతంగా వెనుదిరగడం జరుగుతున్నది. 2021-22 విద్యా సంవత్సరంలో 60 శాతం యూకె యూనివర్సిటీలు లోటు బడ్జెట్‌లో పడ్డాయని, 2022-23 నాటికి వీటి సంఖ్య 33 శాతానికి చేరిందని విశ్లేషించబడింది. రోజురోజుకు విదేశీ విద్యార్థుల సంఖ్య, వారు చెల్లించే ఫీజుల మొత్తం క్రమంగా పెరగడంతో యూకెలోని విఫల యూనివర్సిటీల మనుగడకు వరంగా మారడం గమనించారు. 2022-23లో విదేశీ విద్యార్థులు 23.7 శాతం అడ్మిషన్లు పొందగా, వారు చెల్లించే ఫీజులు మాత్రం 53 శాతం వాటాను పొందడంతో బ్రిటన్ యూనివర్సిటీలు విదేశీ విద్యార్థుల ఫీజులతోనే నడుస్తున్నట్లు తెలుస్తున్నది.

2022-23లో ప్రపంచ దేశాల్లోనే (చైనాను కూడా అధిగమించి) అత్యధికంగా 1.25 లక్షల భారతీయ యువతయూకె యూనివర్సిటీల్లో చేరారని, వీరు చెల్లించే ఫీజులు అధిక మొత్తంలో ఉంటున్నాయని తెలుస్తున్నది. భారతీయ యువతకు ఐదేళ్ల కాల పరిమితులతో యూకె వీసాలు ఇస్తున్నారని, గడువు పూర్తి కాగానే 70 - 80 శాతం యువత తిరుగు ప్రయాణం చేస్తున్నారని, కేవలం 24 శాతం మంది మాత్రమే వర్క్ వీసాలకు అర్హత పొందుతున్నారని తెలుసుకోవాలి. యూకెలో కాల పరిమితులు లేని వీసాలు పొందడం భారతీయ యువతకు అసాధ్యంగానే తోస్తున్నది. ఈ విషయాలన్నింటినీ క్షుణ్ణంగా విశ్లేషించుకొని నాణ్యతా ప్రమాణాలు కలిగిన యూకె యూనివర్సిటీల్లో మాత్రమే అడ్మిషన్లు పొంది తమ ఉజ్వల భవిష్యత్తుకు బాటలు వేసుకోవాలని తల్లితండ్రులకు, విద్యార్థులకు సూచిస్తున్నారు.

శాంతికి విఘాతం - అశాంతికి ఆహ్వానం

■ మానవాళి వినాశనానికి అంతు తెలియని అస్త్రం ■ ప్రపంచ జీవన విధానం అస్తవ్యస్తం
■ సామాన్యుల జీవితాలు మరింత ఛిన్నాభిన్నం
■ అధిపత్యధోరణికి, అహంకారానికి రాజ్యాధికారానికి ఓ పరాకాష్ట

- బుగ్గన మధుసూదనరెడ్డి
9000369660

యుద్ధాల వల్ల ప్రపంచ మానవాళి యొక్క జీవితాలు అతలాకుతలం, చిన్నాభిన్నం,అస్తవ్యస్థం.యుద్ధాల వల్ల ఆకలికేకలు,మృత్యుఘోష తప్పదు కాక తప్పదు.అయిన మారని మానవత్వం బొత్తిగా మరచిన అయా దేశాల నియంతల మూలాన ప్రపంచ మానవాళికికే పెను ముప్పు ఓక శని రాక్షసుడిలా వచ్చి పడింది. యుద్ధం అనేది అధిపత్యధోరణికి, అహంకారానికి రాజ్యాధికారానికి ఓ పరాకాష్టగా నిలుస్తున్న దయనీయ పరిస్థితి నేడు ప్రపంచవ్యాప్తంగా మన కళ్ల ముందు సాక్షాత్కరిస్తునది అనే మాట అక్షర సత్యం.అర్థం,పర్థం లేని మత చాంధసవాదాన్ని అడ్డం పెట్టుకొని ఓక సిద్ధాంతం అంటూ లేకుండా టెర్రరిస్ట్ సంస్థలు అనుసరిస్తున్న దుర్మార్గపు ఆగడాలు,ం కిరాతక ఎత్తుగడలు ప్రపంచ మానవాళికి పెనుశాపంగా మారిన వైనం చాలా ఆందోళనకరం.ఇలా గతంలో జపాన్, ఇరాన్, ఆఫ్ఘనిస్తాన్,పాలస్తీనా,పాకిస్తాన్ ఈ మధ్యకాలంలో యుక్రెయిన్, గాజా, హమాస్ వంటి పలు దేశాలు ఈ యుద్ధోన్మాదానికి బలి అయినవే, అటు ఆర్ధికంగా,ఇటు సైనిక పరంగా చాలా తీవ్ర స్థాయిలో నష్ట పోయినవే అనే మాట సత్యదూరం కాదు.ఇక యుద్ధోన్మాదాన్ని పెంచి పోషిస్తూ పెద్దన్న పాత్ర పోషిస్తున్న అమెరికా, రష్యా, చైనా, ఇజ్రాయెల్ వంటి దేశాలు సైతం ఈ యుద్ధాల దాటికి అంతో ఇంతో నష్టపోయినవే అనడంలో ఎలాంటి సందేహానికి తావు లేదు.అన్నింటికి మించి యుద్ధం అంటేనే మానవత్వానికి ఒక ఫుల్ స్టాప్ పెట్టి రాక్షసత్వానికి పెద్ద పీట వేయడమే,ద్వారాలు తెరచడమే. అన్నింటికి మించి ఈ ప్రపంచంలోని అన్ని దేశాల పాలకులు తమ ప్రజల యోగ,క్షేమాలు కోరుకునేవారే అయితే ఈ యుద్ధం అనే పైశాచిక,హింసత్మక ధోరణికి వీలయినంత త్వరగా చరమగీతం పాడేలా చేయగలిగితే విశ్వవ్యాప్తంగా కూడా శాంతి,సామరస్యం, ప్రశాంతత అనేవి మూడు పువ్వులు ఆరు కాయలుగా వర్ధిల్లి యావత్ విశ్వ ప్రజానీకం సుఖ,సంతోషాలతో మరో పది కాలాల పాటు వర్ధిల్లడం తథ్యం.

ఏదిఏమైనా సాంకేతికంగా ఎంతో అభివృద్ధి పథంలో దూసుకుపోతున్న మన ప్రపంచదేశాలు ఎందుకనో అత్యంత మూర ంగా, అవివేకం తో వ్యవహరిస్తూ ప్రపంచ మానవాళికి శాంతిని దూరం చేసి వారి మాన, ప్రాణాలకు ఏ మాత్రం రక్షణ లేకుండా చేసే ఈ యుద్ధరక్కసిని, రక్తచరిత్రను,ఈ హింసాత్మక ప్రవృత్తిని దూరం చేసుకోలేక,వదలుకోలేక చాలా తీవ్ర స్థాయిలో భారీ మూల్యం చెల్లిస్తుండటం మాత్రం మానవత్వం వున్న ప్రతి ఒక్కరి హృదయాలను తీవ్రంగా కలిచివేసేదే అనడంలో ఎలాంటి సందేహం లేదు. ఏమైనా అధిపత్యం అనే అర్ధం,పర్ధం లేని ఆయుధాన్ని భుజాన వేసుకున్న కొన్ని ప్రపంచ దేశాలు చీటికీ,మాటికీ చిన్న చిన్న దేశాలతో గిల్లి కజ్జాలు పెట్టుకుంటూ, కయ్యానికి కాలు దువ్వుతూ ఇలా యుద్ధం అనే రాక్షస క్రీడకు అజ్యం పోస్తుండటం అనేది మన యావత్తు ప్రపంచ మానవాళిని ఎనలేని ఆందోళనకు గురి చేయడంతో పాటు,వారంతా ఏ క్షణంలో ఏమి జరుగుతుందో తెలియని దిక్కుతోచని పరిస్థితుల్లోకి నెట్టి వేయబడటమే కాదు, నిద్ర లేని రాత్రులను గడిపేలా,వారి జీవితాలు అశాంతికి నిలయం అయ్యేలా చేస్తున్నాయి అనడంలో ఎలాంటి సందేహం లేదు. యుద్ధోన్మాదం నశించాలి - ప్రపంచశాంతి వర్ధిల్లాలి!

సింగరేణిని బతికించుకోవటం ఎలా?

■ బొగ్గుబావుల పరిరక్షిస్తేనే అది సాధ్యం ■ దక్షిణాసియాలో పేరు ప్రతిష్టలున్న గనులపై శీతకన్ను
■ కార్మికులు చేస్తున్నత్యాగా లకు కనిపించని పరిష్కారాలు ■ మూసివేపే దిశగా అడుగులేస్తున్న
కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు ■ మాటలలో కాకుండా చేతలలో చూపాలి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి

జె. సీతారామయ్య
9490700954

సింగరేణి సంస్థను బతికించుకుందాం.మనము బతుకుదామంటూ ఈనెల 11న తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి,ఆయన మంత్రి వర్గం ఇటీవల ప్రకటనలు చేసింది. మాటలు వినరడానికి బాగానే ఉన్నాయి.కానీ ఆచరణలో చేసే చిత్తశుద్ధి ప్రభుత్వానికి ఉందా అనేది పరిశీలనలో తేలుతుంది.

సింగరేణి ఎవరి నుండి బతికిస్తారు? దక్షిణాసియాలో ఎంతో పేరు ప్రతిష్ట లతో వెలిగిన సింగరేణి కాలరీస్ కంపెని మనుగడకు ప్రమాదకరంగా ఏర్పడిన పరిస్థి తులు ఏమిటి? నల్లనిబొగ్గు రాళ్లకింద నలిగి పోతు తమ ఎర్రనిరక్తాన్ని అద్ధి నిర్దేశించుకున్న వార్షిక ఉత్పత్తి లక్ష్యాన్ని సాధించడానికి కార్మికులు చేస్తున్నత్యాగా లకు రాష్ట్ర ప్రభుత్వం చూపిస్తున్న పరిష్కారాలుఏమి టి ఆలోచన చేయాల్సిన అవసరం ఉన్నది. సింగరేణి కాలరీస్‌లో భూగర్భగనులు తగ్గిపోవటాని కి,ఓపెన్ కాస్ట్ లు పెరిగిపోవడానికి అనవసరమైన యాంత్రికరణ పెరిగిపోవడానికి,కార్మికులను కుదించడానికి, కాంట్రాక్టు కార్మికులను అపరిమితంగా పెంచడానికి, బొగ్గు ఉత్పత్తి ఉత్పాదకత మార్కెటింగ్ గడ్డు పరిస్థితుల్లో ఉండటానికి దారి తీసిన పరిస్థితి ఏమిటి అనేది ఆలోచన చేయాల్సిన అవసరం ఉంది.నేటికీ గోదావరి నదీ తీరప్రాంతంలో అపారమైన బొగ్గు ఖనిజాలు భూతల్లి గర్భంలో దాగున్నప్పటికీ దానిని వెలికితీసేందుకు భూగర్భగనులకు ఎందుకు పెంచలే కపోతున్నారు. ఇప్పటికే ఉన్న భూగర్భ గనులను ఎందుకు మూసివేస్తున్నారు.దానిని అరికట్టేందుకు రాష్ట్ర ప్రభుత్వంచేసే ఆలోచన ఏమిటి.కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు ఇప్పటివరకు అనుసరిస్తూ వచ్చిన సింగ రేణి అభివృద్ధి వ్యతిరేక విధానపరమైన విషయాలపై ప్రస్తుత తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వం తమవైఖరిని ప్రకటించాల్సిన అవసరం ఉంది.1991లో కాంగ్రెసు పార్టీ అధికారంలో ఉన్నప్పుడు ప్రధాని పివి నర్సింహారావు మెనార్టీ ప్రభుత్వం సరళీకరణ విధానాలు అమలు చేసేందుకు పూనుకొన్నది. రాష్ట్రంలో ఇప్పుడు ప్రభుత్వంలో ఉన్న కాంగ్రెసు పార్టీ ప్రతినిధిగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాటలలో కాకుండా చేతలలో సింగరేణి ఎలా బతికిస్తారో స్పష్టీకరించాల్సిన అవసరం ఉంది.

140 ఏళ్ళక్రితం సింగరేణి కంపెనీ ఇల్లందు ఏరియా లో ఏర్పడింది. బ్రిటిష్ అధికారి డాక్టర్ విలియం కింగ్ బొగ్గు ఖనిజాన్ని కనుగొనడం ద్వారా 1886లో బొగ్గుట్ట(ఇల్లందుకు మారుపేరు వచ్చింది ఇందుకే)లో అపారమైన బొగ్గు నిక్షేపాలు ఉన్నాయని గుర్తించిన బ్రిటిష్ ప్రభుత్వం ఇల్లందులో బొగ్గు తవ్వకాలను ప్రారంభిం చారు. నాటినుండి నేటి వరకు యదేచ్ఛగా సింగరేణి కాలరీస్ నడుస్తున్నది.సింగరేణి 1లక్ష 16 వేల మంది కార్మికులతో 72 భూగర్భ బావులతో గనులు(అండర్ గ్రౌండ్) ఉండి 1991ముందు ఇల్లందు,కొత్తగూడెం,రామగుండం,బెల్లంపల్లి, శ్రీరాంపూర్, మణుగూరు, రామకృష్ణపూర్ లాంటి పారిశ్రామిక కేంద్రాల లో బొగ్గగని కార్మికులతో జన సంద్రంలాగా వర్ధిల్లింది.నేడు ఖమ్మం,భద్రాద్రి కొత్తగూ డెం,జయశంకర్ భూపాలపల్లి,పెద్దపల్లి, మంచిర్యాల, కొమరం భీం ఆసిఫాబాద్ జిల్లాలలో సింగరేణి విస్తరించి ఉన్నది. సింగరేణిసంస్థ ఉత్పత్తి చేసిన బొగ్గును తెలంగాణతో పాటు ఆంధ్రప్రదేశ్, కర్ణాటక, ఒరిస్సా,మహారాష్ట్ర,మధ్యప్రదేశ్,కేరళ,హర్యానా, ఉత్తర ప్రదేశ్,ఝూరండ్,హిమాచల్ ప్రదేశ్, గుజరాత్, పశ్చిమ బెంగాల్,గోవా,చత్తీస్‌ఘడ్‌లాంటి రాష్ట్రాలకు సప్లయి చేయబడుతున్నది. అంతే కాకుండా సింగ రేణి సంస్థ తెలంగాణా రాష్ట్రంలోనే కాకుండా ఒరిస్సాలో ఉన్న నైని కోల్ బ్లాక్ ను నిర్వహిస్తున్నది. సింగరేణి లో ఉన్న భూగర్భగనులలో 30 గనులను ఇప్పటికే మూసివేశారు.మిగిలిన 15 గనులలో రానున్నమూడే ళ్లలో 10 గనులను మూసివేయ బోతున్నారు.సింగరే ణి సంస్థలో 9 ఉపరితల గనులు(%బాజూ%)ఉండగా అవి నేడు 20కి చేరాయి. వాటి జీవనకాలం కూడా త్వర లో ముగియబోతున్నది.

తెలంగాణ రాష్ట్రంలో గోదావరి లోయ పరివాహక ప్రాంతంలో అపారమైన బొగ్గునిక్షేపాలు ఉన్నప్పటికీ కొత్త భూగర్భగనుల తవ్వకానికి అనుమతులు రావడం లేదని చెప్పి కొత్తబావులు తవ్వడం లేదు. అంతేకాకుండా(బోర్డు ఆఫ్ ఇండస్ట్రియల్ ఫైనాన్స్ రీ కంస్ట్రక్షన్స్ (బిఐఎఫ్ఆర్)కు వెళ్లిన సింగరేణి పరిస్థితి ప్రమాదకరంగా మారడంతో సింగరేణి కార్మికులు దానిని బతికించుకోవడానికి నడుంబిగించారు. ఇందుకై బొగ్గుగని కార్మికులు నల్లటి బొగ్గుకు తమ ఎర్రటిరక్తం అద్ది ఉత్పత్తిని పెంచి కంపెనీని లాభాలలో బాటలోకి తీసుకువచ్చారు. సింగరేణి సంస్థ గత 25 సంవత్సరాలుగాకోట్లాది రూపాయలను లాభాలను సాధించడం జరుగుతున్నది.సింగరేణి బతికించు కునేందుకు కార్మికుల ప్రాణత్యాగంచేసి సంపాదించిన లాభాలను కొత్త బావులు తీసేందుకు వెచ్చించకపోగా వాటిని కార్మికులను ఉద్యోగాల నుంచి తొలగించడం దానికి ఉపయోగించుకోవడం జరుగుతున్నది.

ఇలాంటివి అత్యంత దారుణమైన విషయం.సింగరేణి గని కార్మికులు సింగరేణి సంస్థ ఎన్నో ఏళ్ల కృషి,కోట్ల రూపాయల డబ్బు ఖర్చుపెట్టి ఎక్స్ ప్లోరేషన్ చేసినకోయ గూడెం సత్తుపల్లి,శ్రావణపల్లి,కళ్యాణిఖని 4 బొగ్గుబ్లాక్ లను కేంద్ర ప్రభుత్వం సింగరేణి కేటాయించకుండా అమ్మకానికి పెట్టింది.సింగరేణిలో 51శాతం వాటాలు కలిగిన రాష్ట్ర ప్రభుత్వం మోడీ ప్రభుత్వ అమ్మకాలకు పెడుతున్న నాలుగు బొగ్గు గనులను ఎలా కాపాడగలుగుతారు.దీనిపై స్పష్టంగా రాష్ట్రప్రభుత్వం పెద్దలు ప్రకటించాలి.సింగరేణిలో ఉన్న అపారమైన బొగ్గునిక్షేపాలను వెలికితీసేందుకు భూగర్భగనులకు తవ్వకాలకు అనుమతులు తీసుకొచ్చి అండర్ గ్రౌండ్ బొగ్గుబావులను ప్రారంభం చేయడం ద్వారా మాత్రమే సింగరేణి భవిష్యత్తు ఆధారపడి ఉంది. కొత్త బావులు తవ్వకాలతోనే సింగరేణిని బ్రతికించుకోవడం సాధ్యం అవుతుంది. భూగర్భగనులకు ప్రారంభానికి తవ్వకానికి రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఎలాంటి బాధ్యతను తీసుకుంటుందో చెప్పాల్సిన అవసరం ఉంది.

పర్యావరణం తీవ్రంగా దెబ్బతిస్తూ అధికంగా ప్రారం భించిన ఓపెన్ కాస్ట్ ల వల్ల కేవలం భూమికి పై నుండి ఉండే 300 మీటర్ల పరిధిలోని ఉన్న బొగ్గును తవ్వేందుకు అవకాశం ఉన్న సమయంలో ఓపెన్ కాస్ట్ లకు వ్యతిరేకంగా భూగర్భ గనులకు ప్రాధాన్యత ఇచ్చే విధంగా రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకొని అందుకు ముందుకు వచ్చి తగిన చర్యలు తీసుకుంటుందా స్పష్టంచేయాలి.సింగరేణిలో 39వేల మంది పర్మినెంటు గనికార్మికులుండగా మరో 35వేల మంది కాంట్రాక్టు కార్మికులుపనిచేస్తున్నారు.కాంట్రాక్టు కార్మికులకు బొగ్గు పరిశ్రమలో కార్మికులకు జరుగుతున్న వేతనఒప్పందం ప్రకారం ఇవ్వాల్సిన వేతనాలు కానీ,కోల్ ఇండియా హై పవర్ కమిటీ నిర్ణయించిన వేతనాలు కానీ,సుప్రీంకోర్టు ఆదేశించిన సమానపనికి సమాన వేతనాలు కానీ అమలు జరగడంలేదు.అతి తక్కువ వేతనాలు ఇస్తూ రోడ్లు, భవనాల విభాగంలో పనిచేస్తున్న కాంట్రాక్టు కార్మికులకు వర్తించే వేతన లను అమలు చేస్తున్నారు. కాంట్రాక్టు కార్మికుల పరిస్థితి కనీస వేతనాలు లేవు,

పిఎఫ్,సెలవులు,బోనసు,గ్రాట్యూటి,ప్రసూతి సెలవు లు,క్యాంటీన్, క్వార్టర్ తదితర చట్టబద్ధమైన సౌకర్యాలు అమలుచేయడం లేదు. నిర్దిష్ట పనిగంటలు లేక దుర్భర దారిద్ర జీవితాలను గడుపుతున్నారు.సింగరే ణిలో అత్యధిక వాటాలు కలిగి రాష్ట్ర ప్రభుత్వానిదే ఆధిపత్యం ఉన్నందున కాంట్రాక్టు కార్మికులకు సుప్రీంకోర్టు వేతనాలను అమలు చేయించగలుగు తారా?లాభాలతో నడుస్తున్న సింగరేణి సంస్థలో పనిచేస్తున్న కాంట్రాక్టు కార్మికుల పని అవసరం ఉన్నందున వారిని పర్మినెంటు చేసే అధికారం రేవంత్ రెడ్డి ప్రభుత్వానికి ఉంది.ఇది చేయడం వలన రాష్ట్ర ప్రభుత్వంపై నయాపైసా భారం పడేదిలేదు.కాంట్రాక్టు కార్మికులను పర్మినెంటు చేసి లక్షలాది కుటుంబాలను బతికించి సింగరేణిని బతికించేందుకు రేవంత్ రెడ్డి ప్రభుత్వం సిద్ధంకావాలి.సింగరేణి అభివృద్ధిపై ఎన్నికల సందర్భంగా ఇచ్చిన గ్యారెంటీలలో భాగంగా ఎలా సింగరేణిని పరిరక్షిస్తుందో రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించాల్సిన అవసరం ఉంది. సింగరేణిని బ్రతికించుకోవడం అంటే భూగర్భ గనులను పెంచాలి. మనం బతుకు దాశీ అంటే కొత్తబావులు తవ్వకాలను చేపట్టడం ద్వారా తెలంగాణ రాష్ట్రంలో ఉన్న నిరుద్యోగ యువతకు ఉద్యోగాలు కల్పించాలి.సింగరేణిలో ఉన్న అపారమైన బొగ్గునిక్షే పాలను తీసుకునే అధికారం సింగరేణికే ఉండాలి.మోడీ ప్రభుత్వం బొగ్గుబావులను కారుచౌకగా తన మిత్రులకు అమ్మకానికి పెట్టింది.దీని కోసమే బొగ్గుగనుల చట్టాన్ని సవరణ చేసింది.రాష్ట్ర ప్రభుత్వం బొగ్గు గనుల సవరణ చట్టానికి అమలు చేయబోమని అసెంబ్లీలో తీర్మాణం చేయగలదా? సింగరేణి కార్మికులు రక్త తర్పణల తో నిర్ణయించుకున్న టార్గెట్ కు అనుగుణంగా ఉత్పత్తిని సాధిస్తూ లాభాల బాటలో నడిపిస్తున్న సందర్భంలో కొత్త బావులు తీయడానికి కొత్త ఉద్యోగాలు ఇవ్వడానికి మోడీ రేవంత్ రెడ్డి ప్రభుత్వాలకు పైసా ఖర్చు కానీ సందర్భంలో ఆ నిర్ణయాన్ని తీసుకోవడం చేస్తారా?మోడీ మిత్రులు కార్పొరేట్ శక్తులకు బొగ్గును టన్ను కు 25 వేలకు అమ్ముకునే అవకాశం కల్పించిన కేంద్రం ప్రభు త్వం కోల్ ఇండియా బొగ్గురేటు పెంచుకునేందుకు అడ్డుపడుతూ అదేటన్ను బొగ్గు 3 వేలకు అమ్మాలని ఆంక్షలు విధించారు. సింగరేణిని బతికించుకోవాలి అంటే రాష్ట్ర ప్రభుత్వం బొగ్గురేటు పెంపుదలకు సహకారం అందించాలి .పర్యావరణాన్ని పల్లెలను పంట భూములను విధ్వంసం చేస్తున్న ఓపెన్ కాస్ట్‌లను రేవంత్ రెడ్డి ప్రభుత్వం వ్యతిరేకిస్తుందా?కాంగ్రెసు మిత్రపక్షమైన సిపిఐ పార్టీకి అనుబంధంగా ఉన్న ఏఐటియుసి సింగరేణి కార్మిక సంఘం ఎన్నికల్లో గెలిచి గుర్తింపుసంఘంగా ఉంది.కాంగ్రెసు పార్టీ అనుబంధ సంస్థ ఐఎన్ టియుసి 6 చోట్ల ఏరియా ప్రాతినిధ్యం సంఘంగా ఉంది.సింగరేణి యాజమా న్యం, సింగరేణిలో గుర్తింపు,ప్రాతినిధ్య సంఘాలు రాష్ట్ర ప్రభుత్వానికి అనుకూలంగానే ఉన్న సందర్భం లో సింగరేణి భవిష్యత్తును తీర్చిదిద్దేందుకు, అభివృద్ధి చేసేందుకు కొత్తబావులు తీసేందుకు కాంట్రాక్టు కార్మికులను పర్మినెంటు చేసేందుకు, అనవసరమైన యాంత్రికరణను నివారించేందుకు అడ్డం ఎవరు లేరు.ఈ పనులైన చేసి సింగరేణి సంస్థను బతికించటం ఆ సంస్థ మీద ఆధారపడిన ప్రత్యక్ష కార్మికులు,పరోక్షంగా ఉపాధి పొందుతున్న తెలంగాణ ప్రజలను బతికించుకుంటారా రాష్ట్ర ప్రభుత్వమే చెప్పాలి.

అంతర్జాతీయంగా పెరుగుతున్న ఆర్థిక అసమానతలు

డా: బుర్ర మధుసూదన్ రెడ్డి
9949700037

■ బహువ్యాధి లక్షణంగా మారి ప్రపంచ మానవాళిని పట్టి పీడిస్తున్న పేదరికం
■ అంతర్జాతీయ పేదరిక నిర్మూలన దినాలు ఎన్ని చేసి ప్రయోజనం ■ శాంతియుత సమ్మిళిత అభివృద్ధికి అంతా నడుంబిగించడం అవశ్యం ■ ప్రభుత్వం సదాలోచనలు క్షేత్రస్థాయి ఆచరణలు కావాలి
■ ఐరాస రూపొందించిన 'సుస్థిరాభివృద్ధి లక్ష్యాలు-2030' దిశగా మన పయనం

పేదరికం ఓ బహువ్యాధి లక్షణంగా మారి ప్రపంచ మానవాళిని పట్టి పీడిస్తున్నది. పేదరికం ఒక ఆర్థిక సమస్య మాత్రమే కాదు, అది ఒక బహుముఖీన సమస్యలతో కూడిన విషవలయం. పేదరికంతో నిరక్షరాస్యత, మానవ హక్కుల ఉల్లంఘన, హింస, దోపిడీల, దొంగతనాలు, అసాంఘిక కార్యకలాపాలు, జీవన ప్రమాణాలు, అసురక్షిత గృహవసతులు, పోషకాహార లోపం, ఆరోగ్య అభద్రత, ఆకలిచావులు వంటివి ప్రత్యక్ష సంబంధాన్ని కలిగి ఉంటాయి. ప్రపంచవ్యాప్తంగా 1990 విశ్వజనాభాలో 36 శాతం దారిద్ర్యరేఖ దిగువన ఉండగా, 2018 గణాంకాల ప్రకారం 8 శాతం మాత్రమే ఉన్నారని తేలింది. దక్షిణ ఆసియా, సబ్-సహారా ఆఫ్రికావాసులు అధిక శాతం పేదరికం అనుభవిస్తు న్నారని అంచనా. విశ్వవ్యాప్తంగా 55 శాతం జనాభాకు కనీసం ఒక సామాజిక రక్షణతో కూడిన ఆర్థిక చేయూతకు దూరంగా ఉన్నారని తేలింది.

1987లో జోసఫ్ వ్రెసిన్స్కి చొరవతో ఫ్రాన్స్, పారిస్ నగరంలో పేదరికం, ఆకలి చావులు, హింస, ప్రాణభయం బారినపడిన ప్రపంచ పౌరుల సమస్యలను చర్చించేందుకు ఒక లక్ష మందితో సమావేశం ఏర్పాటు చేయడం, 1992లో ఈ తీవ్ర సమస్యలకు స్పందించిన ఐక్యరాజ్యసమితి 17 అక్టోబర్ రోజున ప్రతి ఏటా "అంతర్జాతీయ పేదరిక నిర్మూలణ దినం" పాటించాలని నిర్ణయం తీసుకున్నారు. అంతర్జాతీయ పేదరిక నిర్మూలన దినం-2024 థీమ్‌గా "శాంతియుత సమ్మిళిత అభివృద్ధికి సామాజిక, వ్యవస్థీకృత దుర్వినియోగాలకు అంతం పలుకుదాం" అనబడే అంశాన్ని తీసుకొని అవగాహన కల్పించుట జరుగుతున్నది. పేదల దుస్థితిని సహానుభూతితో ఆకలింపు చేసుకొని, పేదరిక నిర్మూలనకు సదాలోచనలు, క్షేత్రస్థాయి ఆచరణలు చేయడానికి ఈ రోజును పాటించాలని సూచిస్తున్నారు. ఆర్థిక అసమానతలను



తగ్గించడం, పేదల బడుగు బలహీన వర్గాల సుస్థిరాభివృద్ధికి కృషి చేయడం ప్రభుత్వాల కనీస భాద్యత అవుతుంది.

ఐరాస సుస్థిరాభివృద్ధి లక్ష్యం :

2015లో ఐరాస రూపొందించిన 'సుస్థిరాభివృద్ధి లక్ష్యాలు-2030' ప్రకారం 2030 నాటికి పేదరికం, ఆకలి లేని ప్రపంచం అవతరించే దిశలో కార్యక్రమాలు రూపొందించాలని మార్గనిర్దేశనం చేస్తున్నారు. పేదల కష్టాలను అర్థం చేసుకోవడం, వారి గోడును సానుభూతితో ఆలకించడం, పేదరిక నిర్మూలనకు సరైన కార్యాచరణ చేపట్టడం ప్రస్తుత కర్తవ్యంగా ప్రపంచ దేశాలు భావించాలి. పేద పిల్లలకు (బాలురు, బాలికలు) విద్య అందించడంతో భవిష్యత్తులో వారికి ఆర్థికాదాయం పెరగడం, పేదరికం/నిరుద్యోగం తగ్గడం జరుగుతాయి. బాలలకు ఆర్థిక, పౌర, సామాజిక, రాజకీయ, సాంస్కృతిక హక్కులను కల్పించడానికి కృషి చేయాలి. ఆహార పదార్థాల ప్రజాపంపిణీ, వైద్య సదుపాయాల కల్పన, సురక్షిత నీరు, పరిసరాల పరిశుభ్రత, గర్భవతులకు పోషకాహారం అందించడం, ఉపాధి కల్పన లాంటి ప్రభుత్వ చర్యలు పేదరికాన్ని తగ్గించవచ్చు.

భారతంలో పేదరికం

అధిక జనాభాగల భారత్‌లో 6.5 శాతం (73 మిలియన్లు) ప్రజలు దారిద్ర్యరేఖ దిగువన ఉన్నారని, గత దశాబ్దకాలంలో 271 మిలియన్లను పేదరిక ఊబీలోంచి బయటకు తీసుకురావడం జరిగిందని నివేదికలు తెలుపుతున్నాయి. ఇండి యా లోని ఒక శాతంగా ఉన్న ధనివంతులే 73 శాతం సంపదను అనుభవిస్తుండగా, 670 మిలియన్ల పేదల ఆదాయం ఒక శాతం మాత్రమే పెరిగిందని అంచనా వేశారు. మన దేశంలో అధిక జనాభా, వ్యవసాయ ఉత్పత్తుల తగ్గుదల, మౌళిక వసతుల లేమి, ఆర్థికవృద్ధి రేటు తగ్గడం, ధరల పెరుగుదల, నిరుద్యోగం, ఔత్సాహిక పారిశ్రామిక వేత్తలు తక్కువగా ఉండడం, వైద్య ఆరోగ్య వసతుల కొరత, సామాజిక కారణాలు, శ్రమదోపిడి, వాతావరణ కారకాలు లాంటి సమస్యలతో పేదరికం ప్రబలటం జరుగుతున్నది. భారత ప్రభుత్వం ఐఆర్‌డిపి, జవహర్ రోజ్‌గార్ యోజన, గ్రామీణ గృహవసతి, కరువు పనుల కల్పన, వృధాప్య పెన్షన్, అన్నపూర్ణ పథకం, గ్రామీణ ఉపాధి కల్పన, నేషనల్ అర్బన్ లైవ్‌లీహుడ్ మిషన్, ప్రధానమంత్రి కౌషల్ వికాస్ యోజన, ప్రధానమంత్రి జన్ ధన్ యోజన లాంటి పథకాలతో పేదరిక నిర్మూలన కార్యక్రమాలు అమలు చేస్తున్నది. రాష్ట్రప్రభుత్వాలు ప్రజాపంపిణీ ద్వారా ఆహార ధాన్యాలను అందిస్తూ, పలు పథకాలతో పేదరిక నిర్మూలన దిశగా చేయూతను ఇస్తున్నారు. భారతదేశంలో పేదరికం ఫలితంగా శిశుమరణాలు(సాలీనా 1.4 మిలియన్లు), పోషకాహారలోపం(61 మిలియన్లు), బాలకార్మిక దురాచారం (12.5 మిలియన్లు), బాలల అవిద్య (25 శాతం), బాల్యవివాహాలు(44.5 శాతం), హెచ్‌ఐవి- ఏయిడ్స్ (2.7 మిలియన్లు) లాంటి దుష్పరిణామాలు కలుగుతున్నాయి. ప్రజలకు పని కల్పన, పోషకాహార భద్రత, అందరికీ ఉచిత విద్య అమలు ద్వారా మాత్రమే సమాజం ఆరోగ్యంగా, పేదరికానికి దూరంగా జీవించగలుగుతారు.

పేదరిక అగ్నికి ఆజ్యం పోస్తున్న విపత్తులు:

గత దశాబ్ద కాలంలో విపత్తుల వల్ల పేదలు అదనంగా 143-163 మిలియన్లు పెరిగే ప్రమాదంతో పాటుగా మిలియన్ల ప్రజలకు తీవ్ర ఆకలి సమస్యలు ఉత్పన్నం అవుతున్నాయని తెలుస్తున్నది. కరోనా విజృంభనతో ఆహారపదార్థాల సరఫరాలో ఆటంకం ఏర్పడటం, ఆహార కొరత ఎదురుకావడం, నిరుద్యోగం పెరగడం, కొనుగోలు సామర్థ్యం తగ్గడం విధిగా జరగడం చూసాం. వాతావరణ ప్రతికూల మార్పులు, విపత్తులు, కరువులు లాంటి ఏ ఉపద్రవం ఎగిసినా పేదలే ముందు తీవ్రంగా ప్రభావితం కావడం సర్వదా సహజంగా జరుగుతున్నది. పేదరిక నిర్మూలనలో ప్రభుత్వాలు, స్వచ్ఛంద సంస్థలు, పౌరసమాజం తమ చేయూతను అందిస్తూ, మానవ హక్కులకు పట్టం కట్టి, ఆకలి చావులు లేని సంతోష తోరణాలు నిండిన భారతాన్ని నిర్మించుకుందాం.

బిజినెస్

నవంబర్ 4న శ్రీరామ్ లిక్విడ్ ఫండ్ ప్రారంభం

ముంబై : శ్రీరామ్ గ్రూప్ లో భాగమైన శ్రీరామ్ ఎసెట్ మేనేజ్ మెంట్ కంపెనీ 2024 నవంబర్ 4న శ్రీరామ్ లిక్విడ్ ఫండ్ ను ప్రారంభించనుంది. డెట్, మనీ మార్కెట్ సాధనాల్లో ఇన్వెస్ట్ చేయడం ద్వారా తక్కువ నుంచి మధ్యస్థ స్థాయి రిస్క్, అధిక లిక్విడిటీతో సరైన రాబడులను ఆర్జించడమే ఈ కొత్త ఫండ్ లక్ష్యం. ఈ ఫండ్ సగటున 91 రోజుల మెచ్యూరిటీని కలిగి ఉంటుంది. 2024 నవంబర్ 8వ తేదీతో ఎన్ఎఫ్ఓ ఆఫర్ ముగియనుంది. శ్రీరామ్ ఎసెట్ మేనేజ్ మెంట్ కంపెనీ లిమిటెడ్ ఎండీ, సీఈఓ కార్తీక్ ఎల్ జైన్ మాట్లాడుతూ, "శ్రీరామ్ లిక్విడ్ ఫండ్ పెట్టుబడిదారులకు ఆర్థిక సౌలభ్యాన్ని పెంచే పరిష్కారాలను అందించే మా లక్ష్యానికి అనుగుణంగా ఉంది. ఫండ్ విలువ ప్రతిపాదన ఎస్ఎల్ఆర్ విధానం చుట్టూ ఉంది, నిలకడగా ఉండే, లిక్విడిటీ, రిటర్న్స్ సంభావ్యతల సమతుల మిశ్రమాన్ని అందిస్తుంది. ఇది రిటైల్, కార్పొరేట్ పెట్టుబడిదారులకు అనువైన ఎంపికగా మారుతుంది. రిటైల్ ఇన్వెస్టర్లు తమవద్ద ఉన్న నగదును సేవింగ్స్ ఖాతాల్లో పొదుపు చేయడం కంటే మెరుగైన రాబడులను ఆర్జించడంలో ఈ ఫండ్ సహాయపడుతుంది, కార్పొరేట్లకు నగదు నిర్వహణ ప్రయోజనాల కోసం తక్కువ అస్థిరతతో వారికి లిక్విడిటీని అందిస్తుంది. కంటింజెన్సీ ఫండ్లను సురక్షితంగా, సమర్థవంతంగా నిర్వహించాలనుకునే పెట్టుబడిదారులకు ఇది అనువైన ఎంపిక. ఈ కొత్త ఉత్పత్తితో, మా వినియోగదారుల అభివృద్ధి చెందుతున్న అవసరాలను తీర్చడానికి మేము మా పోర్ట్ఫోలియోను విస్తరించడం కొనసాగిస్తాము. వారి ఆర్థిక లక్ష్యాలను సాధించడంలో సహాయపడే నమ్మకమైన, పరిశోధన ఆధారిత పెట్టుబడి ఎంపికలకు అందుబాటు ఉందని నిర్ధారించుకుంటున్నాము" అని చెప్పారు.

రూ 10 నాణేలపై హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్
ప్రజా చైతన్య ప్రచారం

దేశంలోని ప్రముఖ ప్రైవేట్ బ్యాంక్ హెచ్డీఎఫ్సీ బ్యాంక్, తెలంగాణలోని 33 జిల్లాల్లో విస్తరించిన తన 430 శాఖలు మరియు 542 బీసీల ద్వారా రూ10 నాణేల స్వీకరణపై రాష్ట్రవ్యాప్తంగా రెండు రోజుల పబ్లిక్ అవేర్నెస్ క్యాంపెయిన్ (పిఎసి) నిర్వహించింది. రూ10 నాణేల చట్టపరమైన చెల్లుబాటుకు సంబంధించి ఉన్న అపోహలను తగ్గించడం 10 నాణేలపై ఎక్కువ నమ్మకాన్ని, విశ్వాసాన్ని పెంపొందించడంలో సహాయపడే ఉద్దేశంతో పబ్లిక్ అవేర్నెస్ క్యాంపెయిన్ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి భారతీయ రిజర్వు బ్యాంకు, హైదరాబాద్ ప్రాంతీయ కార్యాలయం సహకారాన్ని అందించింది. ఈ క్యాంపెయిన్లో బ్యాంక్ మొత్తం రూ.10.96 లక్షల విలువైన రూ10 నాణేలను పంపిణీ చేసింది/మార్పిడి చేసింది. ఈ కార్యక్రమాన్ని మొదటిగా తెలంగాణ రాష్ట్రంలో బ్యాంకు నిర్వహించింది. గత ఏడాది రూ.16.90 లక్షల విలువైన ?10 నాణేలు పంపిణీ చేయబడ్డాయి/మార్పిడి చేయబడ్డాయి. ప్రముఖ మార్కెట్ ప్రాంతాలు/ రైతు బజార్, స్థానిక మార్కెట్లలో పోస్టర్లు/బ్యానర్లు/కొలేటరల్లు/కరపత్రాల ద్వారా ప్రజలకు అవగాహన కల్పించడమే కాకుండా, ప్రజల అవగాహన కోసం ఈ క్యాంపెయిన్లో సమర్థవంతమైన బ్రాంచ్ డిజిటల్ లెడ్ స్క్రీన్లు మరియు ఏటీఎంలలోనూ నిర్వహించిన ప్రత్యక్ష ప్రదర్శనకు చక్కని స్పందన లభించింది.

టొయోటా కిర్లోస్కర్ మోటార్ నుంచి
అర్బన్ క్రూయిజర్ టైజర్

బెంగుళూరు : పండుగ ఉత్సాహానికి మరింత సంతోషం జోడిస్తూ, టొయోటా కిర్లోస్కర్ మోటార్ (టికెఎం) ఈరోజు తమ అత్యంత ప్రజాదరణ పొందిన మోడల్ – అర్బన్ క్రూయిజర్ టైజర్ యొక్క లిమిటెడ్ ఎడిషన్ను విడుదల చేసినట్లు ప్రకటించింది. ఈ ప్రత్యేక ఎడిషన్, స్టైల్ మరియు ప్రీమియం–నెస్ని మెరుగుపరచడంపై దృష్టి సారించి రూపొందించబడింది, కస్టమర్లకు మరింత ఆనందం ఇస్తూ ఈ పరిమిత ఎడిషన్ రూ. 20,160 విలువ కలిగిన టొయోటా జెన్యూన్ యాక్సెసరీస్ (టిజిఏ) ప్యాకేజీతో వస్తుంది. టొయోటా కిర్లోస్కర్ మోటార్, సేల్స్–సర్వీస్–యూజ్డ్ కార్ బిజినెస్ వైస్ ప్రెసిడెంట్ శబరి మనోహర్ మాట్లాడుతూ , "టొయోటా వద్ద, మా ప్రయత్నాలు ఎల్లప్పుడూ మా కస్టమర్ల ప్రత్యేకత వేడుకలో భాగం కావడంపైనే కేంద్రీకృతమై ఉన్నాయి. అర్బన్ క్రూయిజర్ హైరైడర్ ఫెస్టివ్ ఎడిషన్ను ఇటీవలే పరిచయం చేసిన తర్వాత, ఈ పండుగ సీజన్ కోసం తాజా మరియు ఉత్తేజకరమైన జోడింపులు చేస్తూ అర్బన్ క్రూయిజర్ టైజర్ ఫెస్టివ్ ఎడిషన్ను అందించడానికి మేము సంతోషిస్తున్నాము. ఈ కొత్త జోడింపులో మా కస్టమర్లు గొప్ప విలువను పొందుతారని మేము విశ్వసిస్తున్నాము.." అని అన్నారు.

గుంటూరులో కొలొస్టమి కేర్ క్లినిక్ ఆరంభం

గుంటూరు : గుంటూరు లోని మెహర్ నగర్ వద్ద వున్న ఒమేగా కాన్సర్ హాస్పిటల్ వద్ద ఈ రోజు ఒమేగా కాన్సర్ హాస్పిటల్ చీఫ్ సర్జికల్ అంకాలజిస్ట్ మరియు మెడికల్ డైరెక్టర్ డాక్టర్ ఎం జి నాగ కిషోర్ చేతుల మీదుగా కొలొస్టమి కేర్ క్లినిక్ మరియు పెయిన్ మేనేజ్మెంట్ సెంటర్ ప్రారంభించబడినవి. ఈ కార్యక్రమంలో ఒమేగా హాస్పిటల్ క్యాన్సర్ స్పెషలిస్ట్ హెల్త్ టీమ్ తో పాటుగా హాస్పిటల్ కు చెందిన నిర్వహణ బృందం, సిబ్బంది పాల్గొన్నారు. ఈ సందర్భంగా డాక్టర్ ఎం జి నాగ కిషోర్ గారు మాట్లాడుతూ " కొలొస్టమి మరియు దీర్ఘకాలంగా నొప్పి సమస్యలను ఎదుర్కొంటున్న రోగుల కోసం ప్రత్యేకమైన సదుపాయాలను అందించటానికి కొత్త కొలొస్టమి కేర్ క్లినిక్ మరియు దీర్ఘ కాలిక నొప్పి నిర్వహణ కేంద్రాన్ని ప్రారంభించబడినది " అని తెలిపారు. ఈ క్లినిక్ ద్వారా వ్యక్తిగత కొలొస్టమి కేర్ నిపుణుల బృందం కొలొస్టమి నిర్వహణకు అవసరమైన శిక్షణ మరియు మద్దతు అందిస్తుందని తెలిపారు. పెయిన్ మేనేజ్మెంట్ క్లినిక్ ద్వారా సాధారణంగా తీసుకునే మందుల నుంచి ప్రత్యేక చికిత్స వరకూ అన్ని రకాల నొప్పి నిర్వహణ చికిత్సలు అందించనున్నామన్నారు.

కోకా-కోలా కు సిఎస్ఆర్ కార్పొరేట్ ఎక్సలెన్స్
మహాత్మా అవార్డు



న్యూఢిల్లీ : నీటి నిర్వహణ, వృత్తాకార ఆర్థిక వ్యవస్థ మరియు స్థిరమైన వ్యవసాయం వంటి కార్యక్రమాల ద్వారా సామాజిక మరియు పర్యావరణ బాధ్యతకు విశేషమైన సహకారం అందించినందుకు గానూ కోకా–కోలా ఇండియా గుర్తింపు పొందడంతో పాటుగా కార్పొరేట్ సామాజిక బాధ్యతలో కార్పొరేట్ ఎక్సలెన్స్కు గౌరవనీయమైన మహాత్మా గాంధీ అవార్డును అందుకుంది. అక్టోబర్ 1 గాంధీ జయంతి సందర్భంగా న్యూఢిల్లీలోని ఇండియా ఇంటర్నేషనల్ సెంటర్లో డాక్టర్ కిరణ్ బేడీ, మాజీ ఐపీఎస్ అధికారి ఈ అవార్డును ప్రదానం చేశారు.

ఈ గుర్తింపుపై రాజేష్ అయాపిల్ల, సీనియర్ డైరెక్టర్– సిఎస్ఆర్ మరియు సస్టైనబిలిటీ, కోకా–కోలా ఇండియా& సౌత్వెస్ట్ ఆసియా మాట్లాడుతూ సిఎస్ఆర్లో లో కార్పొరేట్ ఎక్సలెన్స్ కోసం ఈ అవార్డును అందుకోవడం మాకు గర్వకారణం. ఇది పర్యావరణ నిర్వహణ పట్ల మా నిరంతర నిబద్ధతను ప్రతిబింబిస్తుంది మరియు వ్యవసాయం, వ్యర్థాల నిర్వహణ మొదలైన వాటిలో స్థిరమైన పద్ధతులను ఉపయోగించేందుకు సంఘాలకు సాధికారత కల్పిస్తుంది. ఈ గౌరవం మా మొత్తం బృందం, మా భాగస్వాములు మరియు మేమంతా కలిసి సృష్టించడానికి ప్రయత్నిస్తున్న అర్థవంతమైన ప్రభావానికి నిదర్శనంగా నిలుస్తుంది."అని అన్నారు.

నష్టాల్లో దేశీయ స్టాక్ మార్కెట్ సూచీలు
సెన్సెక్స్ 494, నిఫ్టీ 221 పాయింట్లు చొప్పున నష్టం



ముంబయి: దేశీయ స్టాక్ మార్కెట్ సూచీలు మరోసారి నష్టాల్లో ముగిశాయి. ఆసియా మార్కెట్ల నుంచి ప్రతికూల సంకేతాలు, విదేశీ మదుపర్ల నిధుల ఉపసంహరణ కొనసాగుతుండడం సెంటిమెంట్ను దెబ్బతీసింది. ఇప్పటికే వెలువడిన త్రైమాసిక ఫలితాలు కూడా మార్కెట్ను మెప్పించకపోవడం మరో కారణం. దీంతో సూచీలు రెండు నెలల కనిష్ఠానికి చేరాయి. నేడు వెలువడనున్న విప్రో, ఇన్ఫోసిస్ త్రైమాసిక ఫలితాలపై మదుపర్లు దృష్టి సారించనున్నారు. బలహీన త్రైమాసిక ఫలితాల కారణంగా బజాజ్ ఆటో షేర్లు ఇవాళ 13 శాతం మేర కుంగాయి.

సెన్సెక్స్ ఉదయం 81,758.07 పాయింట్ల వద్ద (క్రితం ముగింపు 81,501.36) లాభాల్లో ప్రారంభమైంది. కాసేపటికే నష్టాల్లోకి జారుకుంది. ఇంట్రాడేలో 80,905.64 కనిష్ఠాన్ని తాకిన సూచీ.. చివరికి 494.75 పాయింట్ల నష్టంతో 81,006.61 వద్ద ముగిసింది. నిఫ్టీ సైతం 221.45 పాయింట్ల నష్టంతో 24,749.85 పాయింట్ల వద్ద స్థిరపడింది. డాలరుతో రూపాయి మారకం విలువ 84.07గా ఉంది.

సెన్సెక్స్లో నెస్లే ఇండియా, మహీంద్రా అండ్ మహీంద్రా, అల్ట్రాటెక్ సిమెంట్, బజాజ్ ఫిన్సర్వ్, టైటాన్ షేర్లు నష్టాల్లో ముగిశాయి. ఇన్ఫోసిస్, టెక్ మహీంద్రా, పవర్గ్రిడ్ కార్పొరేషన్, ఎల్అండ్టీ, స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా షేర్లు లాభపడ్డాయి. అంతర్జాతీయ మార్కెట్లో బ్రెంట్ క్రూడ్ బ్యారెల్ ధర 74.57 డాలర్ల వద్ద కొనసాగుతుండగా.. బంగారం ఔన్సు 2696.70 డాలర్ల వద్ద ట్రేడవుతోంది.

బజాజ్ ఆటో షేర్లు నేడు భారీ నష్టాల్లో ముగిశాయి. ఎన్ఎస్ఈలో 13.11 శాతం క్షీణించి రూ.1523 నష్టంతో రూ.10,093.50 వద్ద ముగిశాయి. సెప్టెంబర్తో ముగిసిన త్రైమాసికంలో కంపెనీ రూ.1,385 కోట్ల ఏకీకృత నికర లాభాన్ని నమోదు చేసింది. 2023–24 ఇదే కాల లాభం రూ.2,020 కోట్లతో

అక్రమ వైద్య పరికరాల దిగుమతిపై పిల్
ఢిల్లీ హైకోర్టులో ప్రజా ప్రయోజన వ్యాజ్యం దాఖలు చేసిన పీఎస్ఏఐఐఎఫ్

న్యూఢిల్లీ : పునరుద్ధరించబడిన వైద్య పరికరాల పెరుగుతున్న ధోరణి రోగి భద్రతకు గణనీయమైన ప్రమాదాలను కలిగిస్తుంది. ఆరోగ్య సంరక్షణ వ్యవస్థకు కీలకమైన ఈ పరికరాల విశ్వసనీయత మరియు ప్రభావం గురించి ముఖ్యమైన ప్రశ్నలను లేవనెత్తుతుంది. పునరుద్ధరించిన వైద్య పరికరాల దిగుమతిలో అనేక ఉల్లంఘనలు, పాటించకపోవడంపై పేషెంట్ సేఫ్టీ అండ్ యాక్సెస్ ఇనిషియేటివ్ ఆఫ్ ఇండియా ఫౌండేషన్ (పీఎస్ఏఐఐఎఫ్) ఢిల్లీ హైకోర్టులో ప్రజా ప్రయోజన వ్యాజ్యం (పిల్) దాఖలు చేసింది. కోర్టు జారీ చేసిన ఆదేశాల ప్రకారం ఇటీవల పిఎస్ఎఐఐఎఫ్ డైరెక్టరేట్ జనరల్ ఆఫ్ హెల్త్ సర్వీసెస్ (డిజిహెచ్ఎస్) మరియు పర్యావరణ, అటవీ మరియు వాతావరణ మార్పు మంత్రిత్వ శాఖ (ఎంఒఇఎఫ్సిసి) నుండి ప్రతిస్పంద నలను అందుకుంది.

పునరుద్ధరించిన వాటితో సహా వైద్య పరికరాలు భారతదేశంలో మెడికల్ డివైజ్ రూల్స్, 2017 కింద కఠినమైన నియంత్రణ నిఘా ద్వారా నిర్వహించబడతాయి. మార్కెట్లోకి ప్రవేశించే ముందు వైద్య పరికరాలు కఠినమైన భద్రతా మరియు సమర్థత ప్రమాణాలకు అనుగుణంగా ఉన్నాయని నిర్ధారించడం ఈ నిబంధనల లక్ష్యం. అయినప్పటికీ, సరైన ధృవీకరణలు లేకుండా సిటి స్కానర్లు, ఎంఆర్ఐ యంత్రాలు, అల్ట్రాసౌండ్ పరికరాలు, ప్రయోగశాల పరికరాలు మరియు శస్త్రచికిత్స రోబోటిక్స్ వంటి పునరుద్ధరించబడిన పరికరాలను దిగుమతి చేసుకునే ధోరణి పెరుగుతోంది. ఇది భారతదేశ స్వావలంబనకు భంగం కలిగించే లొసుగును సృష్టిస్తుంది మరియు రోగి భద్రతకు సంభావ్య ప్రమాదాలను కలిగిస్తుంది. ఏఐఎంఈడీ, ఫిక్కీ వంటి సంఘాలు, పలు దేశీయ కంపెనీలు భారత్ లో పునరుద్ధరించిన వైద్య పరికరాల దిగుమతిని వ్యతిరేకిస్తూ నిర్ణయాత్మక చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని కోరాయి.

అవసరమైన అనుమతులు పొందకుండా పునరుద్ధరించిన వైద్య పరికరాలను భారతదేశంలోకి అక్రమంగా దిగుమతి చేసుకోవడం ప్రజారోగ్యం, నియంత్రణ సమగ్రత మరియు భారతదేశ స్వావలంబనకు గణనీయమైన ఆందోళనలను లేవనెత్తే ఒక ముఖ్యమైన సమస్య. ఈ అభ్యాసం స్థాపించబడిన వైద్య పరికర ఫ్రేమ్వర్క్ను బలహీనపరచడమే కాకుండా, వారి ఆరోగ్యం మరియు శ్రేయస్సు కోసం ఈ ఉత్పత్తులపై ఆధారపడే రోగులకు తీవ్రమైన ప్రమాదాలను కలిగిస్తుంది. దీనిపై స్పందించిన పీఎస్ఏఐఐఎఫ్ తొలుత ఢిల్లీ హైకోర్టులో రిట్ పిటిషన్ దాఖలు చేసింది. కేంద్ర పరోక్ష పన్నులు, కస్టమ్స్ బోర్డు, డీజీహెచ్ఎస్, ఎంఒఈఎఫ్సీసీ, డీజీఎఫ్టీ, సర్జికల్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ సహా పలువురిని ఈ పిటిషన్లో చేర్చారు.

2028 నాటికి గేమింగ్ పరిశ్రమ రెట్టింపు

న్యూ ఢిల్లీ న్యూ ఢిల్లీలో జరిగిన ఇండియన్ గేమింగ్ కన్వెన్షన్లో " ఫ్రమ్ సన్ రైజ్ టు సన్ షైన్ : ది కంట్రిబ్యూషన్ అఫ్ ఆన్లైన్ గేమింగ్ టు ది విక్షిత్ భారత్ జర్నీ అండ్ ఇండియా'స్ కల్చరల్ పవర్ ("సూర్యోదయం నుండి సూర్య ప్రకాశనం వరకు: వికసిత భారత్ ప్రయాణం మరియు భారతదేశం యొక్క సాంస్కృతిక శక్తికి ఆన్లైన్ గేమింగ్ యొక్క సహకారం") శీర్షికన ఒక నివేదికను పిడబ్ల్యుసి ఇండియా విడుదల చేసింది.

అభివృద్ధి చెందుతున్న గ్లోబల్ మరియు భారతీయ గేమింగ్ మార్కెట్లపై ఈ నివేదిక పలు విషయాలను చర్చించింది. ఇది వికసిత్ భారత్ ప్రయాణాన్ని భారత్ చేస్తున్న వేళ, గేమింగ్ ఏ విధంగా సహాయపడుతుందో చెబుతూ పలు మార్గాలను కూడా చర్చించింది మరియు గేమింగ్ కంపెనీలు ఎదుర్కొంటున్న వివిధ సవాళ్లను వివరించింది. శక్తివంతమైన మరియు బాధ్యతాయుతమైన గేమింగ్ పర్యావరణ వ్యవస్థను నిర్మించ ుడానికి గేమింగ్ కంపెనీలు, గేమర్లు, ప్లాట్ఫారమ్ ప్రొవైడర్లు, ప్రభుత్వాలు మరియు ఇతర వాటాదారులచే సమిష్టిగా అమలు చేయవలసిన చర్యలను సైతం ఈ నివేదిక సిఫార్సు చేస్తుంది. టిఎంటి సెక్టార్ లీడర్ మరియు పిడబ్ల్యుసి ఇండియా చీఫ్ డిజిటల్ ఆఫీసర్ మన్ప్రీత్ సింగ్ అహుజా మాట్లాడుతూ , "మూలధన ప్రవాహం గేమింగ్ రంగంపై గణనీయమైన ఆర్థిక ప్రభావాన్ని సృష్టిస్తోంది, వృద్ధిని నడుపుతోంది మరియు బహుళ పరిశ్రమలలో కొత్త అవకాశాలను తెరుస్తోంది. భారతదేశం, దాని నైపుణ్యం కలిగిన ప్రతిభావంతులు మరియు భారీ దేశీయ మార్కెట్తో, గ్లోబల్ గేమింగ్ పవర్హౌస్గా తన స్థానాన్ని పటిష్టం చేసుకోవడానికి కీలక దశలో ఉంది. నైపుణ్యాభివృద్ధి , మౌలిక సదుపాయాలు , ఆవిష్కరణ మరియు వ్యవస్థాపకతను ప్రోత్సహించడం ద్వారా, మనం ఈ పరిశ్రమ యొక్క పూర్తి సామర్థ్యాన్ని వినియోగించుకోగలము. శక్తివంతమైన గేమింగ్ పర్యావరణ వ్యవస్థను పెంపొందించడం, అట్టడుగు స్థాయిలో ఈ –స్పోర్ట్లను ప్రోత్సహించడం మరియు విదేశీ పెట్టుబడులను ఆకర్షించడం చాలా అవసరం. బాధ్యతాయుతమైన గేమింగ్ పద్ధతులు మరియు పటిష్టమైన ప్లేయర్ ప్రొటెక్షన్ విధానాలను రూపొందించడం నమ్మకాన్ని కాపాడుకోవడానికి మరియు పరిశ్రమ యొక్క స్థిరమైన వృద్ధిని నిర్ధారించడానికి కీలకం.." అని అన్నారు.

సేల్స్ ఫోర్స్ రన్ హైదరాబాద్ మేరతాన్ 2024



హైదరాబాద్ : సేల్స్ ఫోర్స్ రన్ మేరతాన్ యొక్క మూడవ ఎడిషన్ హైదరాబాద్ లో మొదలయ్యింది. అది ట్రైల్ కి వచ్చేవారిని, సేల్స్ ఫోర్స్ ఉద్యోగులను, ఫ్యూచర్ ఫోర్స్ ఇంటర్న్ లను, వినియోగదారులని మరియు భాగస్వాములను కలిసి కట్టుగా ఒక దెగ్గర చేర్చి మెరుగైన మరియు మరింత కనెక్టెడ్ గా ఉండే భవిష్యత్తు ని నిర్మించాలి అనే గమ్యం తో ఉంది. గత సంవత్సరం వచ్చిన గొప్ప విజయానికి గాను ఈ చొరవ సేల్స్ ఫోర్స్ యొక్క నిబద్దత నుంచి మంచి కి ఒక ఉదాహరణ గా నిలుస్తుంది. అది మీకు సామాజిక భాద్యత ని మరియు సంఘ నిర్మాణాన్ని అందిస్తూ పిల్లల కు విద్యని మరియు పచ్చదనాన్ని అందించడానికి మద్దతు ఇవ్వడానికి భాగస్వాముల తో కలిసి నడుస్తుంది.

ఈ సంవత్సరం సేల్స్ ఫోర్స్ రెండు ముఖ్యమైన కారణాల అయిన పిల్లల చదువు మరియు పచ్చదనం కోసం 2కోట్ల రూపాయలను వ్యచ్చించాలి అనుకుంటుంది. అంతరంగ్ ఫౌండేషన్, గ్రీన్ యాత్ర సహకారంతో సేల్స్ఫోర్స్ ఈ రంగాల్లో అర్థవంతమైన ప్రభావాన్ని చూపడానికి ప్రయత్నిస్తుంది. ఇందులో భాగంగా రెండు నెలల పాటు ప్రీ–రన్ క్యాంపెయిన్ నిర్వహించారు, ఈ సందర్భంగా సేల్స్ఫోర్స్ ఉద్యోగులు వర్చువల్ పోటీలలో నిమగ్నమయ్యారు, నగరాల వారీగా వారి రోజువారీ రన్లను లాగిన్ చేశారు. ఇప్పటివరకు 3.5 లక్షల కిలోమీటర్లకు పైగా ప్రీ–రన్ కార్యకలాపాలు సమోదయ్యాయి, ప్రధాన కార్యక్రమానికి ముందే ప్రతిజ్ఞ లక్ష్యంలో సగం సాధించారు.

ఈ కార్యక్రమం గురించి సేల్స్ ఫోర్స్ యొక్క అపరేషన్స్ మరియు టెక్నాలజీ మేనేజింగ్ డైరెక్టర్ సంకేత్ అటల్ మాట్లాడుతూ "సేల్స్ ఫోర్స్ నడిపే ఎదుగుదల అనేది మన సంస్థ యొక్క చర్యల కు ఒక విలువ ని అందిస్తుంది మరియు అది ఒక ఉదాహరణ గా నిలుస్తుంది. మా ఉద్యోగుల అభిరుచి మరియు మంచి కోసం మా నిబద్దత మరియు తిరిగి ఇవ్వడం అనేది చాలా చెప్పుకోదగినవి. ప్రతి అడుగు సానుకూల మార్పుకు ఆజ్యం పోస్తుంది, మరియు మా సమిష్టి ప్రయత్నాలు గణనీయమైన ఫలితాలను ఇస్తాయని చూడటానికి నేను ఉత్సాహంగా ఉన్నాను. మేము మా లక్ష్యాలను అధిగమించడానికి మరియు ఈ పరుగును చిరస్మరణీయ మైలురాయిగా మార్చడానికి ట్రాక్ లో ఉన్నాము." అని అన్నారు.

మోతీలాల్ ఓస్వాల్ మ్యూచువల్ ఫండ్
డిజిటల్ ఇండియా ఫండ్ ప్రారంభం

ముంబై : మోతీలాల్ ఓస్వాల్ మ్యూచువల్ ఫండ్ తన సరికొత్త కొత్త ఫండ్ ఆఫర్ " మోతీలాల్ను ప్రారంభించినట్లు ప్రకటించింది ఓస్వాల్ డిజిటల్ ఇండియా ఫండ్". ఫండ్ అనేది డిజిటల్ స్పేస్లో పెట్టుబడి పెట్టే ఓపెన్–ఎండ్ ఈక్విటీ స్కీమ్, దీర్ఘకాలంలో మూలధన ప్రశంసలను చూసే పెట్టుబడిదారుల కోసం టెక్నాలజీ, టెలికాం, మీడియా, ఎంటర్టైన్మెంట్ మరియు ఇతర సంబంధిత అనుబంధ రంగాలపై దృష్టి సారిస్తుంది.

డిజిటల్ చెల్లింపులు చాలా లావాదేవీలకు కేంద్ర పద్ధతిగా మారాయి, ముఖ్యంగా గ్రామీణ భారతదేశంలో, 38% మంది వినియోగదారులు డిజిటల్ చెల్లింపులను ఉపయోగిస్తున్నారు. ఇ–కామర్స్ వెబ్సైట్లు, సోషల్ మీడియా ప్లాట్ఫారమ్లు మరియు ఆన్లైన్ మార్కెట్ ప్రదేశాలలో అత్యధిక ట్రాఫిక్తో సగటు భారతీయుడు ప్రతిరోజూ దాదాపు 6 గంటల 45 నిమిషాలు ఆన్లైన్లో గడుపుతాడు. గత ఐదేళ్లలో, %ఖుఖుూ% కంపెనీలు, బి2బి ఆన్లైన్ ప్లాట్ఫారమ్లు, డిజిటల్ ప్రకటనలు, సాఫ్ట్వేర్ పరిశ్రమ, ఫిన్టెక్ , ఫుడ్టెక్ , ఇన్సర్టెక్ మరియు డిజిటల్ లాజిస్టిక్స్ అన్నీ పరిశ్రమ పరిమాణం మరియు ఆదాయం రెండింటిలోనూ గణనీయమైన వృద్ధిని సాధించాయి. దీని ఫలితంగా సుమారుగా విలువైన ఘాతాంక డిజిటల్ అవకాశం ఏర్పడింది.

డిజిటల్ ఫండ్ స్పేస్పై మోతీలాల్ ఎండి మరియు సిఈఓ సి రాటెక్ అగర్వాల్ ఓస్వాల్ మాట్లాడుతూ , అసెట్ మేనేజ్మెంట్ కంపెనీ , " యుఎస్, చైనా మరియు ప్రపంచవ్యాప్తంగా ఉన్న విధంగా భారతదేశం ఇంటర్నెట్ ఆర్థిక వ్యవస్థ వేగంగా వృద్ధి చెందుతుందని భావిస్తున్నారు. మంచి పెట్టుబడి ఫలితాలను పొందడానికి బలమైన మరియు స్థిరమైన వ్యాపార వృద్ధి కీలకం. ఇది మేము ఫోకస్ చేసిన థీమ్ మరియు మా డైవర్సిఫైడ్ ఫండ్లో చాలా వరకు ప్రాతినిధ్యాన్ని కనుగొంది మరియు ఇప్పుడు మేము థీమ్పై దృష్టి కేంద్రీకరించిన ఫండ్ను తీసుకువస్తున్నాము. డిజిటల్ మరియు టెక్నాలజీ సంబంధిత కంపెనీల ఈక్విటీలు మరియు ఈక్విటీ సంబంధిత సాధనాల్లో ప్రధానంగా పెట్టుబడి పెట్టడం ద్వారా దీర్ఘకాలికంగా మూలధన ప్రశంసలను కోరుకునే పెట్టుబడిదారుల కోసం ఈ ఫండ్ రూపొందించబడిందన్నారు.

ఐఎస్బి లీడర్షిప్ సమ్మిట్ 2024లో సిఎం రేవంత్

ఐఎస్బి పిజిపి క్లాస్ ఆఫ్ 2025 తన వార్షిక మార్క్యూ ఈవెంట్ 'ఐఎస్బి లీడర్షిప్ సమ్మిట్ 2024'ని అక్టోబర్ 20, 2024న హైదరాబాద్ క్యాంపస్లో నిర్వహిస్తోంది. తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి అనుముల రేవంత్ రెడ్డి గా సమ్మిట్లో ముఖ్య వక్తగా ఉండేందుకు దయతో అంగీకరించారని ఐఎస్బి ఓ ప్రకటనలో తెలిపింది.

ఐఎస్బి లీడర్షిప్ సమ్మిట్ నాయకత్వం, శ్రేష్ఠత మరియు వైవిధ్యం గురించిఐఎస్బి దృష్టితో ప్రతిధ్వనిస్తుంది. ప్రతి సంవత్సరం, ఐఎస్బి సంబంధిత రంగాలలో ఆదర్శప్రాయమైన నాయకులుగా ఉన్న ప్రముఖులకు ఆతిథ్యం ఇస్తుంది మరియు ఐఎస్బి సూచించే సంపూర్ణ విద్యా తత్వశాస్త్రంలో విలువైన అంతర్దృష్టులను జోడించవచ్చు. ఈ సంవత్సరం సమ్మిట్ 'న్యూ ఇండియాలో లీడర్షిప్' అనే థీమ్పై దృష్టి పెడుతుంది. %×ూదీ% లీడర్షిప్ సమ్మిట్ 2024లో తమ ఆలోచనలను పంచుకునే ఇతర ప్రముఖులు ఎయిర్ చీఫ్ మార్షల్ వివేక్ రామ్ చౌదరి, మాజీ చీఫ్ ఆఫ్ ఇండియా ఎయిర్ స్టాఫ్బీ డాక్టర్ షమిక రవి, ప్రధానమంత్రి ఆర్థిక సలహా మండలి సభ్యుడుబీ శ్రీ సురేష్ నారాయణన్, ఛైర్మన్ %ం% ఎండి – నెస్లే ఇండియా లిమిటెడ్బీ ప్రొఫెసర్ మదన్ పిల్లుట్ల, డీన్, %×%ఐఎస్బి తదితరులు పాల్గొంటారు.

ఆదా చేయడంలో సహాయపడుతున్న
గోడాడీ ఐరో సొల్యూషన్

చిన్న వ్యాపారాల కోసం, ప్రతి సెకను ఆదా చేయడం మరియు ఖర్చు చేసే ప్రతి రూపాయి సద్వినియోగం కావటం ఆ వ్యాపార మనుగడ మరియు అభివృద్ధి చెందడం మధ్య వ్యత్యాసం చూపుతుంది. గోడాడీ ఇటీవల 94% భారతీయ చిన్న వ్యాపార యజమానులు తమ వ్యాపారాలలో ఏఐ ని జోడించడం ద్వారా సానుకూల ప్రభావం చూడగలుగుతున్నారని కనుగొంది. "ఏఐ–శక్తితో కూడిన గోడాడీ ఐరో, నిరంతరం అభివృద్ధి చెందుతుంది మరియు మెరుగుపడుతుంది, చిన్న వ్యాపారాలు తాజా సాంకేతికతలో ముందంజలో ఉండేలా చూస్తుంది " అని గోడాడీ ఇంటర్నేషనల్ ప్రెసిడెంట్ లౌరా మెస్సర్స్మిట్ అన్నారు. "చిన్న వ్యాపారాలకు ఎలాంటి ఇబ్బంది లేని మరియు స్పష్టమైన పరిష్కారాలను అందించడం ద్వారా మనకు తెలిసిన రీతిలో వాడుక పరంగా సౌలభ్యంతో సరికొత్త ఏఐ సాంకేతికతను మిళితం చేసే అత్యాధునికసాధనాలతో వ్యవస్థాపకులకు సాధికారత కల్పించడం మా లక్ష్యం." అని అన్నారు.

డిజి యాత్ర డి-కెవైసి ప్రచారం ప్రారంభం

బెంగళూరు : విమానాశ్రయాల్లో కాంటాక్ట్లెస్ మరియు సీమ్లెస్ ప్యాసింజర్ ప్రాసెసింగ్ కోసం ఫేస్ బయోమెట్రిక్ టెక్నాలజీని ఉపయోగించే అత్యాధునిక సెల్ఫ్–సోవరిన్ ఐడెంటిటీ (ఎస్ఎస్ఐ) ఆధారిత పర్యావరణ వ్యవస్థ డిజి యాత్ర తన డి–కెవైసి ప్రచారాన్ని ప్రారంభించినట్లు ప్రకటించింది. ఇది అక్టోబర్ 4న ప్రత్యక్ష ప్రసారం చేయబడింది. 'డోంట్ నో యువర్ కస్టమర్' అనే బ్యానర్ కింద, వారి వ్యక్తిగత సమాచారాన్ని నిల్వ చేయకుండా లేదా యాక్సెస్ చేయకుండా కస్టమర్ అవసరాలను తీర్చడంలో డిజి యాత్ర యొక్క నిబద్ధతను ప్రచారం హైలైట్ చేస్తుంది. డేటా ఉల్లంఘనలు మరియు దుర్వినియోగం సర్వసాధారణం అయిన ప్రపంచంలో, డిజి యాత్రా విధానం సురక్షితమైన మరియు బాధ్యతాయుతమైన డేటా నిర్వహణ కోసం కొత్త ప్రమాణాన్ని సెట్ చేస్తుంది.డిజి యాత్ర కార్యకలాపాల యొక్క ప్రధాన అంశంగా సెల్ఫ్ సావరిన్ ఐడెంటిటీ (ఎస్.ఎస్.ఐ.) సూత్రాలు మరియు వరల్డ్ వైడ్ వెబ్ కన్సార్టియం (డబ్ల్యు3సి) ప్రమాణాలకు కట్టుబడి ఉంటాయి. వెరిఫైయబుల్ క్రెడెన్షియల్స్ (వి.సి.లు), వికేంద్రీకృత ఐడెంటిఫైయర్లు (డి.ఐ.డి.లు) మరియు డిస్ట్రిబ్యూటెడ్ లెడ్జర్ టెక్నాలజీ (డి.ఎల్.టి.)ని ఉపయోగించడం ద్వారా, ప్రయాణికులు తమ వ్యక్తిగత డేటాపై పూర్తి నియంత్రణను కలిగి ఉండేలా కంపెనీ నిర్ధారిస్తుంది. డేటా రక్షణ మరియు గోప్యత కోసం అత్యధిక ప్రపంచ ప్రమాణాలకు కట్టుబడి, బయలుదేరిన 24 గంటలలోపు అన్ని సున్నితమైన సమాచారం సురక్షితంగా తొలగించబడుతుంది.

ఫ్లిప్ కార్ట్ హెూల్ సేల్ 'దీపావళి షాపోత్సవ్' 2024

బెంగళూరు భారతదేశంలో స్వదేశీయంగా అభివృద్ధి చెందిన ఫ్లిప్కార్ట్ గ్రూప్ డిజిటల్ బి 2బి మార్కెట్ప్లేస్ అయిన ఫ్లిప్కార్ట్ హోల్సేల్, దాని బి 2బి సభ్యుల కోసం 2024 అక్టోబర్ 9 నుండి నవంబర్ 1వ తేదీ మధ్య దీపావళి షాపోత్సవ్ను ప్రారంభించినట్లు ప్రకటించింది. 'డీల్స్ ఆప్కే లియే కుషియాన్ సబ్కే లియే' ట్యాగ్ లైన్ తో నిర్వహించబడుతున్న ఈ సేల్ ఈవెంట్ ఫ్లిప్కార్ట్ హోల్సేల్ యొక్క మొత్తం 26 స్టోర్లు మరియు ఆన్లైన్ ఛానెల్లలో అందుబాటులో ఉంటుంది.కిరాణా భాగస్వాములు అన్ని ఉత్పత్తి విభాగాలలో గొప్ప డీల్లను పొందవచ్చు. కంపెనీ తమ బి2బి సభ్యులకు మరింత పొదుపు మరియు లాభాలను పెంచుకునే అవకాశాన్ని అందించాలని లక్ష్యంగా పెట్టుకుని ఈ కార్యక్రమం నిర్వహిస్తుంది.ఫ్లిప్కార్ట్ హోల్సేల్ హెడ్ ఆఫ్ స్ట్రాటజీ %ం% ట్రాన్స్ఫర్మేషన్ వైస్ ప్రెసిడెంట్ మరియు గ్రూప్ హెడ్ దినకర్ అయిలవరపు మాట్లాడుతూ, " కిరాణా సభ్యులు, ఎస్ఎంఈ లు (చిన్న మరియు మధ్యతరహా పరిశ్రమలు) మరియు ఇతర వ్యాపార యజమానులకు పండుగల సీజన్లో వినియోగదారుల అవసరాలను తీరుస్తూనే, తమ పొదుపును పెంచుకోవడానికి మరియు లాభాలను మెరుగుపరుచుకోవటానికి అవకాశాన్ని దీపావళి షాపోత్సవ్ అందిస్తుంది. అని అన్నారు.

ఎంజి మోటార్ ఇండియా 3వ 'ప్రాజెక్ట్ రివైవ్'

జెఎస్డబ్ల్యు ఎంజి మోటార్ ఇండియా ఈవి టెక్నాలజీలో ఆవిష్కరణలలో ముందంజ లో ఉంది మరియు ఉపయోగించిన ఈవీ బ్యాటరీలను పునర్నిర్మించే రంగంలో గణనీయమైన పురోగతిని సాధించింది. ఈ ఊపును కొనసాగిస్తూ, బ్రాండ్ ప్రకటించింది %– % 'ప్రాజెక్ట్ రివైవ్'లో భాగంగా విజన్ మెకాట్రానిక్స్ సహకారంతో స్వదేశీ బ్యాటరీ మేనేజ్మెంట్ సిస్టమ్ తో భారతదేశపు మొట్టమొదటి హై–వోల్టేజ్) సెకండ్ లైఫ్ బ్యాటరీ. ఈ ఉత్పత్తి అక్టోబర్ 3–5, 2024 నుండి గ్రేటర్ నోయిడాలోని ఇండియా ఎక్స్పో మార్ట్లో జరిగిన బ్యాటరీ షోలో ప్రదర్శించబడుతుంది.కొత్త ప్రాజెక్ట్ గురించి జెఎస్డబ్ల్యు ఎంజి మోటార్ ఇండియా చీఫ్ గ్రోత్ ఆఫీసర్ గౌరవ్ గుప్తా మాట్లాడుతూ, "విజన్ మెకాట్రానిక్స్తో మా భాగస్వామ్యం ఈవీ బ్యాటరీలలో సర్క్యులారిటీని తీసుకురావడానికి నిదర్శనం, ఇది పెద్ద–స్థాయి పారిశ్రామిక అనువర్తనానికి రెండవ జీవితాన్ని అందించడం ద్వారా. స్వదేశీ బిఎంఎస్ తో భారతదేశం యొక్క మొట్టమొదటి హై–వోల్టేజ్ సెకండ్–లైఫ్ బ్యాటరీ అయిన ఈ ప్రాజెక్ట్ను ప్రారంభించడం నిజంగా ఒక ఆవిష్కరణ మరియు మేము వినూత్న విలువలతో బాధ్యతాయుతమైన ఓఈఎం గా ఉన్నాము మరియు ఈ ప్రాజెక్ట్ నిర్మాణంలో వేగాన్ని పెంచడానికి మా నిరంతర పనిని హైలైట్ చేస్తుంది ఈవీ బ్యాటరీలకు రెండవ జీవితాన్ని అందించే ప్రదేశంలో ు పచ్చటి మరియు మరింత స్థిరమైన భవిష్యత్తుకు మార్గం సుగమం చేస్తున్నాయి.

సుప్రీం తదుపరి సీజేగా సంజీవ్ ఖన్నా

● సిఫార్సు చేసిన ప్రస్తుత సీజేఐ చంద్రచూడ్ ● కేంద్రం ఆమోదం తెలిపాక సుప్రీంకోర్టు 51వ సీజేగా జస్టిస్ ఖన్నా
● నవంబర్ 11తో ముగియనున్న చంద్రచూడ్ పదవీకాలం

ఢిల్లీ: దేశ అత్యున్నత న్యాయస్థానం సుప్రీంకోర్టు తదుపరి సీజేగా సీనియర్ న్యాయమూర్తి జస్టిస్ సంజీవ్ ఖన్నా నియమితులయ్యే అవకాశం ఉంది. ఈమేరకు తన తర్వాత భారత ప్రధాన న్యాయమూర్తిగా జస్టిస్ సంజీవ్ ఖన్నా పేరును ప్రస్తుత సీజేఐ జస్టిస్ డి.వై.చంద్రచూడ్ కేంద్ర ప్రభుత్వానికి ప్రతిపాదించారు. ఈ సిఫార్సులకు కేంద్రం ఆమోదం తెలిపితే సుప్రీంకోర్టు 51వ సీజేగా జస్టిస్ ఖన్నా నియమితులు కానున్నారు. నిబంధనల ప్రకారం.. ఈ ప్రతిపాదనను ప్రస్తుత సీజేఐ లేఖ రూపంలో కేంద్ర న్యాయశాఖకు పంపుతారు. ఆ లేఖను కేంద్ర న్యాయశాఖ.. ప్రధానమంత్రి పరిశీలన కోసం పంపనుంది. ఆయన ఆమోదం తర్వాత రాష్ట్రపతికి చేరుకుంటుంది.
అంతిమంగా రాష్ట్రపతి అనుమతితో తదుపరి ప్రధాన న్యాయమూర్తి బాధ్యతలు చేపడతారు. సంప్రదాయం ప్రకారం సీజేఐ తన తర్వాత ఆ పదవిని చేపట్టేందుకు సుప్రీంకోర్టులోని అత్యంత సీనియర్ న్యాయమూర్తి పేరును సిఫార్సు చేస్తారు. ఆ లెక్కన జస్టిస్ డి.వై.చంద్రచూడ్ తర్వాత జస్టిస్ ఖన్నా అత్యంత సీనియర్గా ఉన్నారు.
ప్రస్తుత ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ డి.వై.చంద్రచూడ్ పదవీకాలం ఈ ఏడాది నవంబరు 11తో ముగియనుంది.
ఆ మరుసటిరోజున అంటే నవంబరు 12న జస్టిస్ ఖన్నా సీజేఐగా బాధ్యతలు చేపట్టే అవకాశం ఉంది. ఆరు నెలల పాటు ఆయన ఈ పదవిలో కొనసాగనున్నారు. వచ్చే ఏడాది మే 13న ఆయన పదవీ విరమణ చేస్తారు.

ఎన్డీఏ సీఎంలతో
ప్రధాని మోడీ భేటీ

● పాల్గొన్న 18మంది సీఎంలు, 16మంది డిప్యూటీ సీఎంలు
● ఈ తరహా ఎన్డీఏ సీఎంల సమావేశం ఇదే తొలిసారి
● జార్ఖండ్, మహారాష్ట్ర ఎన్నికలతో పాటు తాజా రాజకీయ పరిస్థితులపై చర్చలు ● అమృత మహోత్సవంపైనా చేసినట్టు సమాచారం

ఢిల్లీ: హర్యానా రాజధాని చండీగఢ్లో ఎన్డీఏ కూటమి సీఎంలతో ప్రధాని నరేంద్ర మోడీ గురువారం భేటీ అయ్యారు. సీఎం సైనీ ప్రమాణ స్వీకారానికి హాజరైన మోడీ అనంతరం ముఖ్యమంత్రులతో సమావేశం ఏర్పాటు చేశారు. ఎన్డీయే పాలిత రాష్ట్రాల సీఎంలు, ఉప ముఖ్యమంత్రులు మీటింగ్కు హాజరైనట్టు తెలుస్తోంది. ఈ కార్యక్రమానికి మోడీనే అధ్యక్షత వహించగా.. జార?ండ్, మహారాష్ట్ర ఎన్నికలతో పాటు ప్రస్తుత రాజకీయ పరిస్థితులపై చర్చించినట్టు తెలుస్తోంది. అలాగే అమృత్ మహోత్సవ్పైనా డిస్కస్ చేసినట్టు సమాచారం. ఎన్డీఏకు చెందిన 18 మంది ముఖ్యమంత్రులు, 16 మంది డిప్యూటీ సీఎంలు ఈ భేటీలో పాల్గొన్నారు. గత కొన్నేళ్లలో ఈ తరహా ఎన్డీఏ సీఎంల సమావేశం జరగడం ఇదే తొలిసారి కావడం గమనార్హం. ఈ సమావేశానికి హర్యానా సీఎం సైనీతో పాటు, మధ్యప్రదేశ్ సీఎం మోహన్ యాదవ్, అసోం సీఎం హిమంత బిస్వ శర్మ, నాగాలాండ్ సీఎం నైఫియు రియో, ఉత్తరాఖండ్ సీఎం పుష్కర్ సింగ్ ధామి, అరుణాచల్ ప్రదేశ్ సీఎం పెమా ఖండూ, ఛత్తీస్గఢ్ సీఎం విష్ణు దేవ్ సాయి, మేఘాలయ సీఎం సంగ్మా, మణిపూర్ సీఎం బీరెన్ సింగ్, ఒడిశా సీఎం మోహన్ చరణ్ మాఝీ, సిక్కిం సీఎం ప్రేమ్ సింగ్ తమాంగ్, త్రిపుర సీఎం మాణిక్ సాహా, ఆంధ్రప్రదేశ్ సీఎం చంద్రబాబునాయుడు సహా పలు రాష్ట్రాల ఉపముఖ్యమంత్రులు హాజరైనట్టు సన్నిహిత వర్గాలు తెలిపాయి. అలాగే బీజేపీ చీఫ్ జేపీ నడ్డా, కేంద్ర మంత్రులు రాజ్ నాథ్ సింగ్, అమిత్ షాలు సైతం అటెండ్ అయ్యారు.

నయాబ్ సింగ్ సైనీ అనే నేను..

● హర్యానా ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం ● ప్రమాణ స్వీకారం చేయించిన గవర్నర్ బండారు దత్తాత్రేయ
● వేదికపై అటు దత్తాత్రేయ ఇటు చంద్రబాబు

న్యూఢిల్లీ: హర్యానా ముఖ్యమంత్రిగా నయాబ్ సింగ్ సైనీ కొద్ది సేపటి క్రితం ప్రమాణ స్వీకారం చేశారు. హర్యానా రాష్ట్రానికి రెండోసారి సీఎంగా బాధ్యతలు చేపట్టిన సైనీతో గవర్నర్ బండారు దత్తాత్రేయ ప్రమాణ స్వీకారం చేయించారు. బీజేపీ ఎమ్మెల్యేలు అనిల్ విజ్, క్రిషన్ లాల్ పన్వార్, రావ్ నర్బీర్ సింగ్, మహిపాల్ ధండా, విపుల్ గోయెల్ కూడా మంత్రులుగా ప్రమాణం చేశారు.
దేవాలయంలో ప్రార్థనలు: ప్రమాణ స్వీకారోత్సవానికి ముందు జిల్లా కేంద్రం పంచకులలోని మానస దేవి ఆలయంలో ప్రార్థనలు చేశారు సైనీ. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. "డబుల్ ఇంజన్ సర్కారు విధానాలపై నమ్మకంతో ఓటు వేసి గెలిపించిన హర్యానా ప్రజలకు నా ధన్యవాదాలు. ప్రధాని మోదీ నాయకత్వంలో రానున్న రోజుల్లో హర్యానాను శరవేగంగా అభివృద్ధి చేస్తాం" అని వార్తా సంస్థ తో అన్నారు.
అతిథుల్లో ఏపీ నుంచి సీఎం చంద్రబాబు: భారీ భద్రతా ఏర్పాట్ల మధ్య పంచకులలో ఏర్పాటు చేసిన ప్రమాణ స్వీకారోత్సవ కార్యక్రమానికి ప్రధానమంత్రి నరేంద్ర మోదీ హాజరయ్యారు. ఆయనతో కేంద్ర హెూం మంత్రి అమిత్ షా, కేంద్ర రక్షణ మంత్రి రాజ్నాథ్ సింగ్, కేంద్ర రోడ్డు రవాణా, రహదారుల శాఖ మంత్రి నితిన్ గడ్కరీ, కేంద్ర మంత్రులు మనోహర్ లాల్ ఖట్టర్, జేపీ నడ్డా, ఉత్తరప్రదేశ్ ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్, గుజరాత్ ముఖ్యమంత్రి భూపేంద్ర పటేల్, మధ్యప్రదేశ్ ముఖ్యమంత్రి మోహన్ యాదవ్, ఛత్తీస్గఢ్ ముఖ్యమంత్రి విష్ణు దేవ్ సాయి, ఉత్తరాఖండ్ ముఖ్యమంత్రి పుష్కర్ సింగ్ ధామి, అస్సాం ముఖ్యమంత్రి హిమంత బిస్వా శర్మ, త్రిపుర ముఖ్యమంత్రి మాణిక్ సాహా, మహారాష్ట్ర ఉప ముఖ్యమంత్రి దేవేంద్ర ఫడ్నవీస్, పశ్చిమ బెంగాల్ గవర్నర్ సివి ఆనంద బోస్ కూడా ఈ వేడుకకు హాజరయ్యారు. వీరితో పాటు ఎన్డీఏ భాగస్వామ్యులు అయిన ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి ఎన్ చంద్రబాబు నాయుడు, మహారాష్ట్ర ముఖ్యమంత్రి ఏక్నాథ్ షిండే కూడా విచ్చేశారు.
మూడోసారి అధికారంలోకి: అక్టోబరు 5న జరిగిన హర్యానా ఎన్నికలలో 90 మంది సభ్యుల అసెంబ్లీలో 48 స్థానాలను గెలుచుకుని మూడవసారి %దీభ్రీ% అధికారంలోకి వచ్చింది. కాంగ్రెస్కు 37 సీట్లు దక్కాయి. అంతకుముందు రోజు (బుధవారం) పంచకులలోని పార్టీ కార్యాలయంలో బుధవారం జరిగిన సమావేశంలో బీజేపీ శాసనసభా పక్ష నేతగా సైనీని (54) ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.
బీజేపీ నమ్మకాన్ని నిజం చేసిన సైనీ: మార్చిలో హర్యానా ముఖ్యమంత్రిగా మనోహర్ లాల్ ఖట్టర్ స్థానంలో ఓబీసీ నేత సైనీ నియమితులయ్యారు. కురుక్షేత్ర జిల్లాలోని లాడ్వా అసెంబ్లీ స్థానంలో ఆయన 16,054 ఓట్ల తేడాతో గెలుపొందారు. ఖట్టర్ తొమ్మిదిన్నరేళ్ల పదవీకాలంలో రైతుల సమస్యలు, నిరుద్యోగం, ద్రవ్యోల్బణం, అగ్నిపథ్ పథకంపై ప్రతిపక్షాల నుంచి పార్టీ అధికార వ్యతిరేకతను ఎదుర్కొంటున్న సమయంలో.. మార్చిలో సైనీని హర్యానా బీజేపీ అధ్యక్ష పదవి నుంచి ముఖ్యమంత్రిగా ఎదిగారు. ఎగ్జిట్ పోల్ అంచనాలను భిన్నంగా సైనీ అధికారంలోకి రావడంతో బీజేపీ రాష్ట్రంలో హ్యాట్రిక్ కొట్టింది.
వేడుకపై స్టే ఇవ్వని సుప్రీంకోర్టు.: ఇదిలావుండగా హర్యానాలో నయాబ్ సింగ్ సైనీ నేతృత్వంలోని బీజేపీ ప్రభుత్వ ప్రమాణ స్వీకారోత్సవంపై స్టే ఇచ్చేందుకు సుప్రీంకోర్టు గురువారం నిరాకరించింది. ప్రధాన న్యాయమూర్తి డీవై చంద్రచూడ్, న్యాయమూర్తులు జేబీ పార్దివాలా, మనోజ్ మిశ్రాతో కూడిన ధర్మాసనం పిటిషన్ను తీవ్రంగా పరిగణించింది. ఎన్నికైన ప్రభుత్వాన్ని ప్రమాణ స్వీకారం చేయకుండా ఎలా అడ్డుకోగలం అని సీజేఐ ప్రశ్నించారు. ఈ పిటిషన్ దాఖలు చేసిన పిటిషనర్పై జరిమానా విధించవచ్చని పేర్కొంది.

న్యాయదేవత కొత్త విగ్రహం ఆవిష్కరణ

● బ్రిటిష్ వాసన లేకుండా లేని భారతీయ న్యాయదేవత ● పూర్తిగా భారతీయ స్త్రీ వేషధారణలో కళ్లకు గంతలులేని న్యాయదేవత ● కుడి చేతిలో త్రాసు.. ఎడమ చేతిలో రాజ్యాంగం ● కొత్త విగ్రహాన్ని ఆవిష్కరించిన సీజేఐ జస్టిస్ దచూడ్

ఢిల్లీ: భారతదేశానికి స్వాతంత్ర్యం వచ్చి 77 ఏళ్లు గడుస్తున్నా ఇప్పటివరకు మనం బ్రిటిష్ న్యాయదేవత (లేడీ అఫ్ జస్టిస్) విగ్రహాన్నే భారత న్యాయదేవతగానూ భావిస్తూ వస్తున్నాం. కానీ ఈ పద్ధతికి చీఫ్ జస్టిస్ ఆఫ్ ఇండియా (సుప్రీం కోర్టు ప్రధాన న్యాయమూర్తి) జస్టిస్ డీవై చంద్రచూడ్ స్వస్తి పలికారు. న్యాయస్థానం అనుమతితో బ్రిటిష్ న్యాయదేవత విగ్రహాన్ని తొలగింపజేసి ఆ స్థానంలో అచ్చమైన భారతీయ వేషధారణలో ఉన్న స్త్రీమూర్తి విగ్రహాన్ని న్యాయదేవతగా ఆవిష్కరించారు. ఇన్నాళ్లూ ఉన్న బ్రిటిష్ న్యాయదేవత ఓ పలుచటి గౌను ధరించి, కుడిచేతిలో కొలతల త్రాచు, ఎడమ చేతిలో ఖడ్గాన్ని ధరించి ఉండేది. ఈ విగ్రహం కళ్లకు గంతలు కట్టి ఉండేవి. అంటే చట్టానికి కళ్లులేవని, చట్టం ముందు అందరూ సమానులే అని, బోనులో నిలబడిన వారి తప్పొప్పుల ఆధారంగా వారికి శిక్ష విధించడం జరుగుతుందనే ఉద్దేశాన్ని ప్రతిబింబించేది. అయితే తాజాగా అమలులోకి తీసుకొచ్చిన న్యాయదేవత విగ్రహం పూర్తిగా స్వచ్ఛమైన తెలుపు రంగులో ఎలాంటి న్యాయవ్యవస్థలో స్వచ్ఛతను ప్రతిబింబిస్తోంది. సంప్రదాయబద్ధమైన చీరకట్టుతో తలపై కిరీటం, మెడలో ఆభయరణాలు ధరించి పూర్తి భారతీయ వేషధారణలో ఉంటుంది. ఈ విగ్రహం కూడా కుడి చేతిలో కొలతల త్రాచును పట్టుకుని ఉండగా.. ఎడమ చేతిలో మాత్రం రాజ్యాంగ గ్రంథాన్ని పట్టుకున్నట్లు ఉంటుంది. అంటే బోనులో నిలబడిన వారిని చూసి, పరికించి, వారి తప్పొప్పులను బేరీజు వేసి ఆ తర్వాత రాజ్యాంగ బద్ధంగా శిక్ష శిధించబడుతుందనే అర్థాన్ని ఈ విగ్రహం ప్రతిబింబిస్తోంది.

వాల్మీకి గుడిలో రాహుల్ గాంధీ పూజలు

● హర్యానా ఓటమితో కాంగ్రెస్ కనువిప్పు ● ఓటర్లను ఆకట్టుకునేందుకు యత్నం ● త్వరలో జార్ఖండ్.. మహారాష్ట్రలో పోలింగ్
● ఆయా రాష్ట్రాల్లో దళితుల శాతం ఎక్కువ

ఢిల్లీ: రెండు పెద్ద రాష్ట్రాలైన మహారాష్ట్ర, జార?ండ్లలో ఎన్నికల నగారా మోగడంతో పార్టీలు మళ్లీ ప్రచారానికి దిగాయి. దళితుల ఓట్లను రాబట్టుకునే పనిలో పార్టీలన్నీ బిజీగా ఉన్నాయి. మహర్షి వాల్మీకి జయంతి సందర్భంగా అన్ని పార్టీలు దళితులకు నిజమైన శ్రేయోభిలాషులు అనే సందేశాన్ని ఇవ్వడంలో బిజీగా ఉన్నాయి. హర్యానాలో వాల్మీకి జయంతి సందర్భంగా సీఎం నయాబ్ సింగ్ సైనీ ప్రమాణ స్వీకారోత్సవాన్ని బీజేపీ నిర్వహించింది. ప్రమాణ స్వీకారానికి ముందు, సైనీ పంచకులలోని వాల్మీకి ఆలయానికి చేరుకుని ప్రార్థనలు చేశారు. మరోవైపు కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ కూడా ఢిల్లీలోని వాల్మీకి ఆలయానికి చేరుకుని పూజలు చేశారు. హర్యానాలో దళిత ఓటర్ల ఛిన్నాభిన్నం, ఓటమి నుంచి గుణపాఠం నేర్చుకున్న కాంగ్రెస్.. ఇప్పుడు మహారాష్ట్ర, జార?ండ్లలో వారిని ఆకర్షించే పనిలో పడింది.
జార?ండ్, మహారాష్ట్ర ఎన్నికలకు పార్టీలు సిద్ధం: రాహుల్ గాంధీ వాల్మీకి దేవాలయంలో పూజలు చేసి దళిత ఓటర్లకు ఆకట్టుకునేందుకు రాహుల్ గాంధీ ప్రయత్నం ప్రారంభించారు. ఎందుకంటే రెండు రాష్ట్రాల్లోనూ దళితుల ఓట్లు చాలా ముఖ్యమైనవి. గెలుపు లేదా ఓటమిని నిర్ణయాత్మకంగా నిరూపించగలరు. మహారాష్ట్రలోని 288 అసెంబ్లీ స్థానాలకు ఒకే దశలో నవంబర్ 20న పోలింగ్ జరగనుంది. 81 స్థానాలున్న జార?ండ్ అసెంబ్లీకి నవంబర్ 13, నవంబర్ 20 తేదీల్లో రెండు దశల్లో పోలింగ్ జరగనుంది. ఫలితాలు నవంబర్ 23న వెల్లడించనున్నారు. ఇదిలా ఉండగా.. మహారాష్ట్రలో దళితుల జనాభా 14 శాతం. వీరిలో సగానికి పైగా మహర్లు కాగా, మిగిలిన వారు మాతంగ్, భంబీ మరియు ఇతర కులాలు. ఇది కాకుండా.. జనాభాలో 8 శాతం కంటే ఎక్కువ మంది షెడ్యూల్డ్ తెగ అంటే ఎస్టీ కమ్యూనిటీకి చెందినవారు.
హర్యానాలో కాంగ్రెస్ ఓటమికి ప్రధాన కారణం ఇదే: ఆదేవిధంగా జార?ండ్లో కూడా దళిత, గిరిజన ఓట్లు చాలా ముఖ్యమైనవి. జార?ండ్లో, షెడ్యూల్డ్ కులాల జనాభా 12 శాతం కాగా, గిరిజన సమాజ జనాభా 26 శాతం. హర్యానాలో కాంగ్రెస్ ఓటమికి దళితుల ఓట్లు చీలిపోవడమే ప్రధాన కారణం. ఎన్నికల తర్వాత సీఎస్డీఎస్– లోక్నీతి (%జూణూ-ూశీఎఅఱ%) నిర్వహించిన సర్వే ప్రకారం.. హర్యానాలో కాంగ్రెస్కు జాతవ్ ఓట్ల మద్దతు లభించింది. అయితే జాతవ్– కాని దళితులు దాని నుంచి విడిపోయారు. పార్టీ దళిత ముఖం అయిన కుమారి సెల్జా జాతవ్ కమ్యూనిటీ నుంచి వచ్చింది. సర్వే ప్రకారం కాంగ్రెస్కు దాదాపు 50 శాతం జాతవ్ ఓట్లు రాగా, జాతవేతర ఓట్లు 33 శాతం మాత్రమే వచ్చాయి. మరోవైపు బీజేపీకి 35 శాతం జాతవ్, 43 శాతం నాన్ జాతవ్ ఓట్లు వచ్చాయి.

షేక్ హసీనాకు అరెస్టు వారెంట్

● నవంబర్ 18లోగా హాజరుపరచాలని బంగ్లా కోర్టు ఆదేశం ● భారత్లో ఆశ్రయం పొందుతున్న బంగ్లాదేశ్ మాజీ ప్రధాని షేక్ హసీనా ● ఆగస్టు 5న పదవి నుంచి దిగిపోయి భారత్కలో ఆశ్రయం ● హసీనాను అప్పగించాలంటూ భారత్ పై ఒత్తిడి చేస్తున్న బంగ్లాదేశ్ తాత్కాలిక ప్రభుత్వం

ఢాకా: బంగ్లాదేశ్ మాజీ ప్రధాని షేక్ హసీనా పై అరెస్టు వారెంట్ జారీ అయింది. ఆ దేశానికి చెందిన ఇంటర్నేషనల్ క్రైమ్స్ ట్రిబ్యునల్ ఈ వారెంట్ ఇచ్చింది. నవంబరు 18లోగా ఆమెను అరెస్టు చేసి తమ ఎదుట హాజరు పరచాలని ఐసీటీ చీఫ్ ప్రాసిక్యూటర్ మహమ్మద్ తజుల్ ఇస్లాం తన ఆదేశాల్లో పేర్కొన్నారు. రిజర్వేషన్లపై విద్యార్థుల నిరసనలు హింసాత్మకంగా మారడంతో.. ప్రధానిగా ఉన్న షేక్హసీనా పదవి నుంచి వైదొలిగిన విషయం తెలిసిందే. తర్వాత నుంచి ఆమె భారత్లో ఆశ్రయం పొందుతున్నారు. జులై 15 నుంచి ఆగస్టు 5 వరకు జరిగిన మారణహోమం, ఇతర నేరాల ఆరోపణలపై హసీనాకు వ్యతిరేకంగా ఐసీటీకి 60 ఫిర్యాదులు అందాయి. వాటిపై ట్రిబ్యునల్ ఇటీవల దర్యాప్తు ప్రారంభించింది. భారత్లో ఆశ్రయం పొందుతున్న ఆమెను బంగ్లాదేశ్కు రప్పిస్తామని, ఆమెపై అరెస్టు వారెంట్లు జారీ చేస్తామని ఐసీటీ నూతన ప్రాసిక్యూటర్ పేర్కొన్న సంగతి తెలిసిందే. ఆమెను స్వదేశానికి రప్పించేందుకు అన్ని చర్యలు తీసుకుంటామన్నారు. ఈ క్రమంలోనే తాజా పరిణామం చోటుచేసుకుంది. హసీనా పాలనపై తీవ్ర నిరసన వ్యక్తంచేసిన విద్యార్థి సంఘాలు ఆమె భారత్లో ఉండటాన్ని వ్యతిరేకిస్తున్నారు. ఇదిలాఉంటే.. హసీనాను చట్టబద్ధంగా తమ దేశానికి అప్పగించాలంటూ బంగ్లాదేశ్ నేషనలిస్ట్ పార్టీ (బీఎన్పీ) భారత ప్రభుత్వాన్ని డిమాండు చేసిన సంగతి తెలిసిందే. మరోపక్క ఆమె దౌత్య పాస్పోర్టు రద్దయిన సంగతి తెలిసిందే. హసీనా హయాంలో ఎంపీలకు జారీ చేసిన దౌత్య పాస్పోర్టులను రద్దు చేసినట్లు బంగ్లా హెూం మంత్రిత్వ శాఖ వెల్లడించింది. ఈ పాస్పోర్టు ఉన్నవారు కొన్ని నిర్దిష్ట దేశాలు వీసా లేకుండా ప్రయాణించే వీలు ఉంటుంది. ఆగస్టు 5న పదవి నుంచి దిగిపోయి భారత్కు చేరుకున్న తర్వాత బహిరంగంగా ఎక్కడా కనిపించలేదు. ఇదిలా ఉంటే.. హసీనాను బంగ్లాకు రప్పించడానికి యూనస్ ప్రభుత్వం అన్ని యత్నాలు చేస్తుందని ఆ దేశ విదేశీ వ్యవహారాల శాఖ గతంలో పేర్కొంది. హసీనాను అప్పగించాలా, వద్దా అనే విషయంపై నిర్ణయం తీసుకోవాల్సిన బాధ్యత భారత్పైనే ఉందని వ్యాఖ్యానించిన సంగతి తెలిసిందే.

దేశ వ్యాప్తంగా 500 జిల్లాల్లో
రైతుల 'హెచ్చరిక' ర్యాలీలు

● నవంబర్ 26న నిర్వహించాలని రైతు సంఘాల నేతల నిర్ణయం ● తమ డిమాండ్లు పరిష్కరించకపోతే మరో ఉద్యమం తప్పదనేందుకే ఈ ర్యాలీలు ● ఢిల్లీ సరిహద్దుల్లో చేపట్టిన ఉద్యమానికి నాలుగేళ్లు పూర్తవుతున్న సందర్భంగా ప్రత్యేక కార్యక్రమాలు
● కిసాన్ మోర్చా నేతల ప్రకటన

ఢిల్లీ: పంటలకు కనీస మద్దతు ధరపై చట్టం చేయడంతోపాటు పలు డిమాండ్ల సాధన కోసం దిల్లీ సరిహద్దుల్లో చేపట్టిన ఉద్యమానికి నాలుగేళ్లు పూర్తవుతున్న సందర్భంగా రైతులు ప్రత్యేక కార్యక్రమాలకు పిలుపునిచ్చారు. నవంబర్ 26న దేశ వ్యాప్తంగా 500 జిల్లాల్లో చేతావనీ (హెచ్చరిక) ర్యాలీలు నిర్వహించాలని సంయుక్త్ కిసాన్ మోర్చా నిర్ణయించింది. తమ డిమాండ్లు పరిష్కరించకపోతే వచ్చే ఏడాది మరో ఉద్యమం తప్పదనేందుకు ఈ ర్యాలీలను ఓ హెచ్చరికగా పేర్కొంది. ఎస్కేఎం జనరల్ బాడీ సమావేశంలో పలు రైతు సంఘాల నేతలు ఈ నిర్ణయం తీసుకున్నారు. 'కేంద్ర ప్రభుత్వం రైతులకు ఇచ్చిన హామీలను ఇప్పటివరకు అమలు చేయకుండా మోసం చేసింది. అందుకే నిరసనగా మేం దేశ వ్యాప్తంగా ఈ ర్యాలీలు చేపట్టాలని నిర్ణయించాం' అని ఏఐకేఎస్ నేత హన్నన్ మొల్లా తెలిపారు. క్రాంతికారి కిసాన్ యూనియన్ అధ్యక్షుడు దర్శన్ పాల్ మాట్లాడుతూ.. 'రైతుల డిమాండ్లను నెరవేర్చడంలో జాప్యం చేస్తే.. వచ్చే ఏడాది భారీ ఉద్యమాన్ని చేపడతాం. దీనికి ప్రభుత్వమే బాధ్యత వహించాల్సి ఉంటుంది" అన్నారు. రైతు ఉద్యమం భారీగా జరిగిన హరియాణాలో ఇటీవల జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో భాజపా అధికారంలోకి రావడంపై దర్శన్ పాల్ స్పందించారు. అక్కడ భాజపా గెలిచినా.. దాదాపు 60శాతం ప్రజలు వాళ్లకు వ్యతిరేకంగా ఓటు వేశారని.. అందులో అత్యధికులు రైతులేనన్నారు. కార్మిక, వ్యవసాయ కార్మిక సంఘాలతో పాటు ఎస్కేఎం రాష్ట్ర కమిటీల ఆధ్వర్యంలో నవంబర్ 7 నుంచి 25 వరకు 50 వేల గ్రామాల్లో ప్రచార కార్యక్రమం చేపట్టనున్నట్లు ఎస్కేఎం ఈ సందర్భంగా వెల్లడించింది. ప్రతి జిల్లాలో 100 గ్రామాలను కవర్ చేసేలా వాహన జాతాలు, పాదయాత్రలు నిర్వహించి తమ డిమాండ్లను ఇంటింటికీ వివరిస్తామని రైతు నేతలు తెలిపారు.

కమలాహారిస్ గెలవాలని కోరుకుంటున్నాం: చైనా

● ఎన్నికల్లో కమలా హారిస్ విజయం సాధిస్తే బాగుంటుంది
● ద్వైపాక్షిక సంబంధాలను దృష్టిలో ఉంచుకుని హారిస్ వైపు చైనా మొగ్గు

బీజింగ్: అమెరికాలో అధ్యక్ష ఎన్నికలకు సమయం దగ్గర పడుతోంది. ఈ ఎన్నికలపై చైనా ఆసక్తికర వ్యాఖ్యలు చేసింది. అమెరికా అధ్యక్ష ఎన్నికల్లో కమలా హారిస్ విజయం సాధించాలని కోరుకుంటున్నట్లు వెల్లడించింది. అందుకు కారణాలను కూడా తెలిపింది. ద్వైపాక్షిక సంబంధాలను దృష్టిలో ఉంచుకుని హారిస్ వైపు మొగ్గు చూపుతున్నట్లు చైనా జాతీయ సలహా సంఘం తాజాగా వెల్లడించింది. అమెరికా అధ్యక్ష ఎన్నికలపై వ్యాఖ్యలు చేయడానికి ఆసక్తి లేదని జాతీయ సలహా సంఘం చైనీస్ పీపుల్స్ పొలిటికల్ కన్సల్టేటివ్ కాన్ఫరెన్స్ స్టాండింగ్ కమిటీ సభ్యుడు జియా కింగ్గో తెలిపారు. చైనా రాజకీయ సంస్థ కూడా. ఎన్నికల్లో అధ్యక్ష పదవివిపై తమ పౌరుల అభిప్రాయాన్ని సర్వే చేసిన అనంతరం చైనా తమ అభిప్రాయాన్ని ప్రకటించింది. డొనాల్డ్ ట్రంప్ అధ్యక్షుడిగా ఉన్న సమయంలో అమెరికాతో చైనా ద్వైపాక్షిక సంబంధాలు బాగా క్షీణించాయని పేర్కొంది."ట్రంప్ హయాంలో రెండు దేశాల మధ్య సంబంధాలు క్షీణించడంతో పాటు తీవ్ర ఘర్షణ తలెత్తింది. ఆయన చైనాపై తప్పుడు ఆరోపణలు చేశారు. ఇప్పటికీ మాకు బైడెన్ ప్రభుత్వంతో విభేదాలు ఉన్నాయి. అయితే.. ట్రంప్ అధికారంలో ఉన్నప్పుడు చైనాకు వ్యతిరేకంగా తీసుకున్న నిర్ణయాల ప్రభావం బైడెన్ ప్రభుత్వంలోనూ కొనసాగుతున్నాయి. అయినప్పటికీ బైడెన్ నేతృత్వంలో చైనా పట్ల అమెరికా విధానం స్థిరంగా ఉంది. ఇరు దేశాల నేతలు భేటీ అవుతున్నారు. సమస్యల పరిష్కారంపై చర్చలు జరుపుతున్నారు" అని జియా కింగ్గో పేర్కొన్నారు.
చైనా ఆందోళన అదేనా..?: "ట్రంపా, హారిసా అనే విషయంలో చైనా పౌరుల ఉద్దేశాలు వేర్వేరుగా ఉండొచ్చు. నా వరకు హారిస్ వస్తే బాగుంటుంది. ట్రంప్తో ఇది వరకే చేదు అనుభవం ఉంది. మరోసారి ఆ పరిస్థితిని కోరుకోవడం లేదు" అని పేర్కొన్నారు. కాగా.. కరోనా మహమ్మరి చైనా నుంచే పుట్టుకొచ్చిందంటూ నాడు ట్రంప్ తీవ్ర ఆరోపణలు చేశారు. ఆ ఆరోపణలను చైనా ఖండించింది. చైనా నుంచి దిగుమతులపై ట్రంప్ భారీగా సుంకాలు విధించారు. బైడెన్ యంత్రాంగం అవే సుంకాలను కొనసాగిస్తోంది. అయితే.. మరోసారి అధికారం చేపడితే.. చైనా వస్తువులపై మరింత సుంకాన్ని విధిస్తామని ట్రంప్ పేర్కొనడంపై డ్రాగన్ ఆందోళన చెందుతున్నట్లు అవగతం అవుతోంది. ఈ క్రమంలోనే కమలాహారిస్ విజయం సాధించాలని ఆశిస్తోంది.

యాహ్యా సిన్వార్ చనిపోయారా..? ఆరా తీస్తున్న ఇజ్రాయెల్
ఇజ్రాయెల్– హమాస్ పోరు కొనసాగుతూనే ఉంది. ఐడీఎఫ్ దాడుల్లో అక్టోబరు 7 నాటి దాడుల రూపకర్త, హమాస్ అధినేత యహ్యా సిన్వార్ మృతి చెందినట్లు అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి. కానీ, ఆయన ఇంకా సజీవంగా ఉన్నట్లు కథనాలు వెలువడుతున్నాయి. ప్రస్తుతం ఆయన ఉనికి ఓ మిస్టరీగా మారింది. ఈ క్రమంలోనే సిన్వార్ ప్రాణాలతో ఉన్నారా..? లేక ఐడీఎఫ్ దాడుల్లో మరణించారా అని తెలుసుకునేందుకు ఇజ్రాయెల్ నిఘావర్గాలు ఆరా తీస్తున్నాయి. గత నెలలో గాజాలోని హమాస్ కమాండ్ సెంటర్ లక్ష్యంగా ఇజ్రాయెల్ భీకర దాడులు చేసింది. దాడుల్లో యహ్యా సిన్వార్ మృతి చెందినట్లు అంతర్జాతీయ మీడియాలో కథనాలు ప్రచురితం అయ్యాయి.

గతాన్ని వదిలేసి కలిసుందాం

● మోడీ పాకిస్థాన్ వచ్చి ఉంటే సంతోషించేవాళ్లం ● భవిష్యత్ సవాళ్లను పరిష్కరించుకుందాం
● పాకిస్థాన్ మాజీ ప్రధాని నవాజ్ షరీఫ్



ఇస్లామాబాద్: పాకిస్థాన్లో జరిగిన షాంఘై సహకార సంస్థ సదస్సులో భారత విదేశాంగ శాఖ మంత్రి ఎస్ జైశంకర్ పాల్గొనడంపై పాక్ మాజీ ప్రధాని నవాజ్ షరీఫ్ స్పందించారు. ఇది సానుకూల పరిణామమన్నారు. ఈ సదస్సుకు ప్రధాని మోదీ వస్తే మరింత సంతోషించేవాడినన్నారు. భారత్కు చెందిన ఓ జాతీయ వార్తా ఛానెల్కు ఇంటర్వ్యూ ఇచ్చిన ఆయన.. ఇరుదేశాలు గతాన్ని పక్కన పెట్టి.., ఇంధనం, వాతావరణ మార్పుల వంటి భవిష్యత్తు సవాళ్లను పరిష్కరించుకోవచ్చని ఆశాభావం వ్యక్తం చేశారు. మరోవైపు ఎస్సీవో సదస్సు కోసం పాకిస్థాన్ వెళ్లిన భారత జర్నలిస్టులతో నవాజ్ షరీఫ్, ఆయన కుమార్తె మరియం నవాజ్ లు ప్రత్యేకంగా భేటీ అయ్యారు. లాహోర్లోని ఆయన నివాసంలో మీడియా ప్రతినిధులతో చిట్చాట్ నిర్వహించారు. ఈ సందర్భంగా భారత విదేశాంగ మంత్రి జైశంకర్ పాకిస్థాన్లో పర్యటించడం తొలి అడుగుగా అభివర్ణించారు. ఇదిలాఉంటే, భారత జర్నలిస్టులతో షరీఫ్ ప్రత్యేకంగా సమావేశం కావడంపై కొన్ని పాక్ మీడియా సంస్థలు భిన్నంగా స్పందించాయి. తమ జర్నలిస్టులకూ అలాంటి అదృష్టం వస్తే బాగుండేదని పేర్కొనడం గమనార్హం.

అస్సాంలో రైలు ప్రమాదం

● పట్టాలు తప్పిన అగర్తల -ముంబై ఎక్స్ ప్రెస్ ● చెల్లా చెదురైన లోకమాన్య తిలక్ రైలు 8 బోగీలు ● పలువురికి గాయాలు ● ఎలాంటి ప్రాణనష్టం జరగలేదన్న రైల్వేశాఖ

గువాహటి: దేశంలో వరుస రైలు ప్రమాదాలు ఆందోళన కలిగిస్తున్నాయి. ఇటీవల తమిళనాడులో జరిగిన రైలు ప్రమాదం మరువక ముందే అస్సాంలో మరో రైలు ప్రమాదం జరిగింది. అగర్తల–లోకమాన్య తిలక్ ఎక్స్ప్రెస్ 8 కోచ్లు పట్టాలు తప్పాయి. బోగీలు చెల్లాచెదురుగా పడ్డాయి. అయితే ఎలాంటి ప్రాణనష్టం జరగలేదని రైల్వేశాఖ తెలిపింది. గురువారం ఉదయం అగర్తల నుంచి ముంబైకి వెళ్లే లోకమాన్య తిలక్ ఎక్స్ప్రెస్ మధ్యాహ్నం 3:55 గంటలకు అస్సాంలోని డిబాలాంగ్ స్టేషన్ దగ్గర పట్టాలు తప్పిందని రైల్వే ప్రతినిధి తెలిపారు. లండింగ్ డివిజన్ పరిధిలోని లుమ్డింగ్–బర్దర్పూర్ హిల్ సెక్షన్లో ఈ ప్రమాదం జరిగింది. అయితే ఎటువంటి ప్రాణనష్టం జరగలేదని రైల్వే శాఖ స్పష్టం చేసింది. పవర్ కార్, రైలు ఇంజిన్తో సహా ఎనిమిది కోచ్లు పట్టాలు తప్పినట్లు పేర్కొన్నారు. ఈ ఘటనలో ఎవరికీ కూడా పెద్దగా గాయాలు కాలేదని తెలుస్తోంది. సమాచారం అందుకున్న పోలీసులు, అగ్నిమాపక సిబ్బంది, రైల్వే అధికారులు సంఘటనాస్థలికి చేరుకుని సహాయ చర్యలు చేపట్టారు.

బ్రాందీ షాపులో సీపీఐ నారాయణ

అమరావతి : సీపీఐ నారాయణ ఏమి చేసినా అందులో కొత్తదనం ఉండాల్సిందే. నిరసన తెలిపినా కూడా అదొక వెరైటీ ఉండాల్సిందే. వైసీపీ ప్రభుత్వ హయాంలో ఇచ్చిన పాస్ పుస్తకాలపై ఏకంగా తన పొలంలో కూర్చొని, మా పాస్ పుస్తకాలపై మీ బొమ్మలు ఎందుకంటూ గట్టిగా ప్రశ్నించారు. అలాగే తమిళనాడు, ఆంధ్ర సరిహద్దులోకి అదేపనిగా వెళ్లి, అక్కడి రహదారులు చూడండి.. మన రహదారులు చూడండి అంటూ వీడియోలను కూడా వదిలారు. అలా సీపీఐ నారాయణ ఏది చేసినా వైరల్ కావాల్సిందే. ఈసారి ఆయన కన్ను మద్యంసీసాలపై పడింది.
అదేదో మద్యం త్రాగేందుకు మాత్రం కాదండోయ్. జస్ట్ అలా రుచి చూడడానికి కూడా కాదు. ఏపీలో నూతన మద్యం విధానం అమలులోకి వచ్చిన సంధర్భంగా అసలు రేట్లు ఎలా ఉన్నాయి ? మద్యం టేస్ట్ మారిందా లేదా.. అనే విషయాలు తెలుసుకొనే ప్రయత్నం చేశారు సీపీఐ నారాయణ. అందుకోసం ఏకంగా మద్యం షాపుకు వెళ్లారు. మందుబాబులతో మాట్లాడారు. ఏపీలో నూతనంగా మద్యం షాపుల లైసెన్స్ లను దక్కించుకున్న యజమానులు 16వతేదీ నుండి మద్యం అమ్మకాలు ప్రారంభించారు. అయితే ఏపీ కూటమి అధికారంలోకి రాక ముందు తాము బ్రాండెడ్ మద్యంను మందుబాబులకు అందిస్తామని, అలాగే ధరలు కూడా తగ్గిస్తామని ప్రకటించింది.
ఇప్పుడు అధికారం చేజిక్కించుకొని నూతన మద్యం విధానం అమల్లోకి రాగా.. అసలు మద్యంపై మందుబాబుల అభిప్రాయం ఎలా ఉంది? ధరల్లో మార్పు ఉందా ? బ్రాండెడ్ మద్యం దొరుకుతుందా లేదా అనే అంశాలు తెలుసుకొనేందుకు సీపీఐ నారాయణ కృష్ణాజిల్లా గన్నవరం మండలం దుర్గాపురంలోని ఓ వైన్ షాప్ వద్దకు వెళ్లారు.

కెడీసీసీ బ్యాంకుకు ఎంతో ఘన చరిత్ర

● రైతులకు సేవలు అందిస్తుందని, పంట రుణాలు, బంగారు రుణాలు

● మోపిదేవిలో 1.10 కోట్ల రూపాయల వ్యయంతో ● బ్యాంకు భవనం ఆరంభించిన మంత్రి కొల్లు రవీంద్ర

ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి కెడీసీసీ బ్యాంకుకు ఎంతో ఘన చరిత్ర, మంచి పేరు ఉందని రాష్ట్ర గనులు భూగర్భవనరులు ఎక్సైజ్ శాఖ మంత్రివర్యులు కొల్లు రవీంద్ర పేర్కొన్నారు.గురువారం మధ్యాహ్నం కృష్ణా జిల్లాలోని మండల కేంద్రమైన మోపిదేవిలో 1.10 కోట్ల రూపాయల వ్యయంతో నిర్మించిన కృష్ణా జిల్లా సహకార కేంద్ర బ్యాంకు నూతన భవనాన్ని మంత్రివర్యులు అవనిగడ్డ శాసనసభ్యులు మండలి బుద్ధ ప్రసాద్, కేడీసీసీ బ్యాంకు చైర్మన్, సంయుక్త కలెక్టర్ గీతాంజలి శర్మ లతో కలిసి ప్రారంభించారు. అనంతరం మేనేజరు, స్ట్రాంగ్, రికార్డు గదులను వారు ప్రారంభించి పూజా కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో మంత్రివర్యులు మాట్లాడుతూ స్వాతంత్ర సమరయోధులు భోగరాజు పట్టాభి సీతారామయ్య 1915 వ సంవత్సరంలో రైతుల భాగస్వామ్యంతో కృష్ణ జిల్లా సహకార కేంద్ర బ్యాంకు ను ఏర్పాటు చేశారన్నారు.అలాగే వారి చొరవతో ఆంధ్ర బ్యాంకు, ఎల్ఐసి ఏర్పాటు కాబడ్డాయన్నారు. ఈ కేడీసీసీ బ్యాంకుకు కృష్ణా, ఎన్టీఆర్, ఏలూరు జిల్లాలో 57 శాఖలు కలిగి 531 సొసైటీలు అనుసంధానమై ఉన్నాయన్నారు. రైతులకు ఏ కష్టం వచ్చినా కేడీసీసీ బ్యాంకు అన్ని విధాల అండగా ఉండి ఆదుకోవడంలో మంచి గుర్తింపు తెచ్చుకుందన్నారు. ఈ బ్యాంకు గొప్పగా సేవలు అందిస్తుందని, పంట రుణాలు, బంగారు రుణాలు, పిల్లల చదువుకు రుణాలు అందించడంతోపాటు ఏటీఎంలు కూడా ఏర్పాటు చేస్తుందన్నారు.జాతీయ బ్యాంకుల తరహాలో కేడీసీసీ బ్యాంకు నడుస్తోందని, మంచిగా లాకర్లు, కౌంటర్లు ఏర్పాటు చేశారని మరింత మెరుగ్గా రైతులకు, వినియోగదారులకు సేవలు అందించి అభివృద్ధి చెందాలన్నారు.సహకార రంగానికి ఆర్థికంగా బలోపేతం చేయడంలో తన వంతు కీలకపాత్ర పోషిస్తుందన్నారు.కేంద్ర ప్రభుత్వం నుండి ఉత్తమ బ్యాంకు పురస్కారం కూడా అందుకుందన్నారు.ఈ బ్యాంకులో పెద్ద ఎత్తున 3,200 కోట్ల రూపాయల డిపాజిట్లు ఉన్నాయన్నారు.ఇటీవలి కృష్ణ నది వరదల సందర్భంగా 20 లక్షల రూపాయలను బ్యాంకు యాజమాన్యం ముఖ్యమంత్రి సహాయ నిధికి(సీఎంఆర్ఎఫ్) అందించిందన్నారు.గత 5 ఏళ్లుగా సహకార వ్యవస్థ నిర్వీర్యమైపోయిందన్నారు.ఆ వ్యవస్థను కూటమి ప్రభుత్వం తిరిగి నిలబెట్టడానికి అన్ని విధాలా కృషి చేస్తుందన్నారు..సహకార సంఘాలు, బ్యాంకుల నిర్వహణకు త్వరలో పాలకవర్గాలు ఏర్పాటు కాబోతున్నాయన్నారు. తద్వారా రైతాంగానికి ఎంతో మేలు జరగనుందన్నారు. అంతకుమునుపు అవనిగడ్డ శాసనసభ్యులు మండలి బుద్ధ ప్రసాద్ మాట్లాడుతూ ప్రముఖ స్వాతంత్ర సమరయోధులు డాక్టర్ భోగరాజు పట్టాభి సీతారామయ్య అమృత హస్తాలతో సహకార రంగంలో కేడీసీసీ బ్యాంకు తదుపరి ఆంధ్ర బ్యాంకు ప్రారంభించారన్నారు. ఆ బ్యాంకులు అత్యద్భుతంగా వినియోగదారులకు సేవలు అందిస్తున్నాయన్నారు.ఆనాటి నుండి నేటి వరకు కేడీసీసీ బ్యాంకు రాష్ట్రంలోనే ఎప్పుడు లాభాల బాటలోనే నడుస్తుందన్నారు.కేడీసీసీ బ్యాంకు సేవలందించడంలో ఎప్పుడు అగ్రగామిగా ఉండడంతో ప్రభుత్వం ప్రత్యేక గుర్తింపు ఇస్తోందని, ఆప్కాబ్ అధ్యక్షులుగా ఎప్పుడు కృష్ణా జిల్లా వారినే

నియమించడం ఆనవాయితీగా వస్తుందన్నారు. ఈ నేపథ్యంలో మోపిదేవిలో కేడీసీసీ నూతన భవనం ప్రారంభించుకోవడం సంతోషంగా ఉందన్నారు.ఈ బ్యాంకు రైతాంగానికి అన్ని విధాల సహకారం అందించి అండగా నిలవాలని కోరుతున్నానన్నారు. కూటమి ప్రభుత్వం సహకార వ్యవస్థను పరిపుష్టం చేయడానికి పూనుకుందన్నారు..కేడీసీసీ బ్యాంకు అద్వితీయమైన బ్యాంకుగా గుర్తింపు పొందాలని, భవిష్యత్తు కూడా బాగుండాలని కోరుకుంటున్నానన్నారు. ఈ సందర్భంగా మంత్రి, శాసనసభ్యులు, బ్యాంకు చైర్మన్ లకు బ్యాంకు సీఈవో జ్ఞాపికలు అందజేసి ఘనంగా సత్కరించారు.ఈ కార్యక్రమంలో కే డి సి సి బ్యాంకు సీఈవో ఏ శ్యామ్ మనోహర్, జనరల్ మేనేజర్ చంద్రశేఖర్, ఏజీఎం జి సూర్య ప్రకాష్ రావు, బ్రాంచ్ మేనేజర్ సయ్యద్ సల్మా సుల్తానా, తహసీల్దారు శ్రీవిద్య, జడ్పిటిసి మెడబలిమీ మల్లికార్జున రావు, ఎంపీపీ రావి దుర్గ వాణి,ఎంపీటీసీ కొమ్మ పవన్ కుమార్, సర్పంచ్ నందిగం వేద రాణి, పలువురు బ్యాంకు ఉద్యోగులు తదితర అధికారులు అనధికారులు పాల్గొన్నారు.

పశుసంవర్ధక శాఖ డైరెక్టర్ డా.టి.దామోదర నాయుడు

ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధిః రాష్ట్ర పశుసంవర్ధక శాఖ సంచాలకులుగా డా.టి.దామోదర నాయుడు గురువారం పదవీ బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా కార్యాలయ సిబ్బంది, శ్రేయోభిలాషులు ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం అధికారులతో సమీక్ష జరిపారు.

సి యస్ కు ఐఏఎస్ అధికారులు రిపోర్ట్

● వాణీ ప్రసాద్ , రోనాల్డ్ రోస్, ఆమ్రపాలి , వాకాటి కరుణ

ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి డీవోపీటీ ఆదేశాల మేరకు నలుగురు ఐఏఎస్ అధికారులు గురువారం ఏపీలో రిపోర్టు చేశారు. తెలంగాణ హైకోర్టు డీవోపీటీ ఆదేశాలపై జోక్యం చేసుకునేందుకు నిరాకరించడంతో తెలంగాణ నుంచి రిలీవ్ అయిన ఆమ్రపాలి కాట , రోనాల్డ్ రోస్ , వాణీ ప్రసాద్ , వాకాటి కరుణ ఏపీ చీఫ్ సెక్రటరీ నీరబ్‌కుమార్‌ను కలిసి రిపోర్టు చేశారు. మరోవైపు ఏపీ నుంచి రిలీవ్ అయిన ఐఏఎస్ అధికారులు సృజన, హరికిరణ్, శివశంకర్‌లు బుధవారమే హదరాబాద్‌కు వచ్చి సీఎస్ శాంతికుమారికి రిపోర్టు చేశారు.

పొన్నవోలు సుధాకర్ రెడ్డి పోలీసులతో వాగ్వాదం

మంగళగిరి పోలీస్ స్టేషన్ వద్ద హై డ్రామా

ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి ప్రభుత్వ మాజీ సలహాదారు సజ్జల రామకృష్ణా రెడ్డితో పాటు పొన్నవోలు సుధాకర్ రెడ్డి, లేళ్ల అప్పిరెడ్డి, మాజీ మంత్రి మేరుగ నాగార్జున వచ్చారు. సజ్జలతో పాటు వైసీపీ నాయకులు స్టేషన్ లోపలకు వెళ్లేందుకు ప్రయత్నించగా.. పోలీసులు అనుమతి లేదని తెలిపారు. దీంతో పొన్నవోలు సుధాకర్ రెడ్డి పోలీసులతో వాగ్వాదానికి దిగారు. మంగళగిరి పోలీస్ స్టేషన్ వద్ద హైడ్రామాకు తెరలేపారు. టీడీపీ కార్యాలయంపై దాడి కేసులో పోలీసులు నోటీసులు ఇవ్వడంతో వైసీపీ నేత సజ్జల రామకృష్ణారెడ్డి మంగళగిరి పోలీస్ స్టేషన్‌లో విచారణకు హాజరయ్యారు. సజ్జలతో పాటు పొన్నవోలు సుధాకర్ రెడ్డి, లేళ్ల అప్పిరెడ్డి, మాజీ మంత్రి మేరుగ నాగార్జున వచ్చారు. సజ్జలతో పాటు వైసీపీ నాయకులు స్టేషన్ లోపలకు వెళ్లేందుకు ప్రయత్నించగా.. పోలీసులు అనుమతి లేదని తెలిపారు. దీంతో పొన్నవోలు సుధాకర్ రెడ్డి పోలీసులతో వాగ్వాదానికి దిగారు. ఒకానొక దశలో పోలీసులపై వేలు చూపిస్తూ పొన్నవోలు ఆగ్రహం వ్యక్తం చేశారు. సజ్జలతో పాటు తనను లోపలికి అనుమతించలేదని పొన్నవోలు తెలిపారు. సజ్జల రామకృష్ణారెడ్డిపై 24వ తేదీ వరకు ఎలాంటి చర్యలు తీసుకోవద్దని కోర్టు ఉత్తర్వులు జారీచేస్తే 10వ తేదీన లుక్అవుట్ నోటీసులు ఎలా ఇస్తారని ప్రశ్నించారు. టీడీపీ కార్యాలయంపై దాడి జరిగిన రోజు సజ్జల రామకృష్ణారెడ్డి 500 కిలోమీటర్ల దూరంలో ఉన్నట్లు కోర్టుకు ఆధారాలు ఇచ్చామన్నారు. పోలీసులకు విచారించే అధికారం ఉన్నట్లే నిందితులకు హక్కులు ఉంటాయన్నారు. టీడీపీ కార్యాలయం దాడి కేసును రకరకాలుగా తిప్పుతున్నారన్నారు. మూడేళ్ల క్రితం ముగిసిన కేసుతో కక్ష సాధింపు చర్యలకు దిగుతున్నారని పొన్నవోలు ఆరోపించారు. దీనిపై న్యాయ పోరాటం చేస్తామన్నారు.

పొన్నవోలుకు ఏబీఎన్ ప్రతినిధి షాక్.. ఆధారాలు లేకుండా వైసీపీ నేత సజ్జల రామకృష్ణారెడ్డిపై కేసు నమోదు చేశారన్న పొన్నవోలు సుధాకర్ రెడ్డికి ఏబీఎన్ ప్రతినిధి షాక్ ఇచ్చారు. ఏ ఆధారాలతో పొన్నవోలుపై కేసు నమోదు చేశారనగానే.. చంద్రబాబుపై ఏ ఆధారాలతో కేసు నమోదు చేశారని ఏబీఎన్ ప్రతినిధి ప్రశ్నించారు. సమాధానం చెప్పలేక పొన్నవోలు సుధాకర్ రెడ్డి ఆవేశంగా ఊగిపోయారు. ఆ కేసు గురించి నీకేం తెలుసంటూ పొన్నవోలు ఆగ్రహం వ్యక్తం చేశారు. చంద్రబాబు కేసు గురించి మాట్లాడటం అప్రస్తుతమంటూ పొన్నవోలు ఊగిపోయారు. సరైన సమాధానం చెప్పలేక ఎదురుదాడికి దిగారు.

ఆధారాలు లేకుండానే.. వైసీపీ ఐదేళ్ల పాలనలో ఎంతో మందిపై కక్ష సాధింపు చర్యలకు దిగారన్న ఆరోపణలు ఉన్నాయి. ప్రస్తుత ఏపీ సీఎం చంద్రబాబుతో పాటు ఎంతోమంది రాజకీయ నాయకులతో పాటు పార్టీ నాయకులపై ఎలాంటి ఆధారాలు లేకుండా కేసులు పెట్టి వేధించారనే విమర్శలు లేకపోలేదు. అక్రమ కేసులతో ఎంతోమందిని వేధించిన ఘటనలు ఉన్నాయి. అప్పుడు నోరెత్తని వారంతా ప్రస్తుతం పూర్తి ఆధారాలతో కేసు దర్యాప్తు చేస్తుంటే మాత్రం విమర్శలు చేస్తున్నారని టీడీపీ నాయకులు అంటున్నారు. వాస్తవానికి వైసీపీ అధికారంలో ఉండగా 2021 అక్టోబర్ 19న ఆ పార్టీకి చెందిన కార్యకర్తలు, నాయకులు తెలుగుదేశం పార్టీ కేంద్ర కార్యాలయంపై దాడికిదిగారు. దీనిపై అప్పట్లోనే కేసు నమోదైనా ఇప్పటి వరకు విచారణ చేయలేదు. ఈ కేసులో సజ్జల రామకృష్ణారెడ్డి ప్రమేయం ఉందని తాజాగా గుర్తించిన పోలీసులు ఆయన విదేశాలకు వెళ్లకుండా ఇప్పటికే లుక్అవుట్ నోటీసులు జారీ చేశారు. పార్టీ కార్యాలయంపై దాడి కేసులో ఆపార్టీ నేతలు నేతలు లేళ్ల అప్పిరెడ్డి, దేవినేని అవినాశ్, తలశిల రఘురామ్‌లను ఇప్పటికే పలు దఫాలుగా పోలీసు స్టేషన్‌కు పిలిపించి విచారించారు.

కౌలు రైతులకు రుణాలు ఇవ్వండి

● ఐదేళ్లలో 50 లక్షల ఎకారాలను ప్రకృతి సేద్యం కిందకు తేవాలని లక్ష్యం ● వ్యవసాయ అనుబంధ రంగాలకు బ్యాంకులు తగిన తోడ్పాటును అందించాలి ● ఎంఎస్ఎంఇ రంగం ప్రోత్సాహనికి బ్యాంకులు ముందుకు రావాలి

● సాంకేతికతను జోడించి కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వ పథకాలను ముందుకు తీసుకువెళ్ళాలి ● వరదల్లో బ్యాంకులు అందించిన తోడ్పాటుకు ప్రభుత్వం తరపున అభినందనలు ● రాష్ట్రస్థాయి బ్యాంకరుల కమిటీ సమావేశంలో వ్యవసాయశాఖ మంత్రి కె.అచ్చన్నాయుడు

ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధిః రాష్ట్రంలోని కౌలు రైతులకు రుణాలు అందించుటలో బ్యాంకులు మానవతా దృక్పదంతో ముందుకు రావాల్సిన అవసరం ఉందని రాష్ట్ర వ్యవసాయ,పాడి పరిశ్రమాభివృద్ధి,మత్స్య శాఖామాత్యులు కింజరపు అచ్చన్నాయుడు విజ్ఞప్తి చేశారు. గురువారం రాష్ట్ర సచివాలయంలో జరిగిన 228వ రాష్ట్ర స్థాయి బ్యాంకరుల కమిటీ(%ూాదీజ%) సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.2024 ఏడాది మొదటి త్రైమాసికానికి సంబంధించి అనగా జూన్ నెలాఖరు వరకు సాధించిన ప్రగతిని సమీక్షించేందుకు జరిగిన ఈసమావేశంలో గత ఎస్ఎల్బిసి సమావేశం మినిట్స్ ఆమోదించడం,బ్యాంకింగ్ కీ ఇండికేటర్స్,2024-25 మొదటి త్రైమాసిక బ్యాంకుల వార్షిక రుణ ప్రణాళిక (%ూాజూ%) లక్ష్య సాధన,కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ప్రాయోజిత పథకాలు, ఫైనాన్సియల్ ఇన్ క్లూజన్,డిజిటల్ జిల్లాలు,ఆన్ గోయింగ్ క్యాంపెయిన్స్ ఆఫ్ ఇండియా మరియు రిజర్వు బ్యాంకు ఆఫ్ ఇండియా తదితర అజెండా అంశాలపై ఈసమావేశంలో చర్చించారు.ఈసందర్భంగా మంత్రి మాట్లాడుతూ రాష్ట్రంలో 65 శాతానికి పైగా ప్రజలు వ్యవసాయ,అనుబంధ రంగాలపై ఆధారపడి జీవిస్తున్నా రని కావున ఈరంగాల్లో బ్యాంకులు తగిన తోడ్పాటును అందించాలని విజ్ఞప్తి చేశారు. ముఖ్యంగా రాష్ట్రంలోని కౌలు రైతులకు 9 లక్షల సిసిఆర్సి కార్డులు(%జతీశీజూ జబల్రీఅజుశ్రీతీ =అస్త్రబ్ధం ఋుతీం%)ఇవ్వగా ఇప్పటి వరకూ 2లక్షల మందికి మాత్రమే రుణాలు అందించారన్నారు.కౌలు రైతులకు రుణాలు అందించడంలో మానవతా దృక్పథంతో బ్యాంకులు ముందుకు రావాలని ఆయన పునరుద్ఘాటించారు. రాష్ట్రంలో వచ్చే ఐదేళ్లలో 50 లక్షల ఎకరాలను ప్రకృతి సేద్యం కిందకు తీసుకురావాలని ప్రభుత్వం లక్ష్యంగా నిర్ణయించిందని వ్యవసాయశాఖ మంత్రి అచ్చన్నాయుడు వెల్లడించారు. రాష్ట్రానికి 974 కిలోమీటర్ల సుదీర్ఘ సముద్రతీరంతో పాటు అపారమైన సహజ వనరుల తోపాటు తగిన యుతవ ఉందని కావున వివిధ రంగాల్లో వారికి చేయూతను అందించేందుకు బ్యాంకులు అన్ని విధాలా ముందుకు రావాలని మంత్రి విజ్ఞప్తి చేశారు.కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పియం ముద్రా యోజన,పియం విశ్వకర్మ తదితర పథకాలకు సంబంధించి రాష్ట్ర ప్రభుత్వం వివిధ బ్యాంకులకు లక్ష్యాలను నిర్దిశిస్తోందని అయితే క్షేత్ర స్థాయిలో ఆయా పథకాలపై ప్రజలకు తగిన అవగాహన లేకపోవడంతో అవి సక్రమంగా అమలు కావడం లేదని కావున వాటిపై ప్రజలకు తగిన అవగాహన కల్పించి విజయవంతానికి కృషి చేయాలని మంత్రి విజ్ఞప్తి చేశారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్న వివిధ అభివృద్ధి సంక్షేమ పథకాలకు సాంకేతికతను జోడించి వాటిని ముందుకుకు తీసుకువెళ్ళేందుకు బ్యాంకులు కూడా తమ వంతు సహకారాన్ని అందించాలని మంత్రి అచ్చన్నాయుడు విజ్ఞప్తి చేశారు.ఇటీవల వరదల్లో బాధితులను ఆదుకునేందుకు బ్యాంకులు కూడా ఎంతో తేద్పాటును అందించాయని అందుకు రాష్ట్ర ప్రభుత్వం తరపున మంత్రి అచ్చన్నాయుడు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. యూనియన్ బ్యాంక్ ఆఫ్



ఇండియా ఎండి మరియు సిఇఒ ఎ.మణిమేఖలై మాట్లాడుతూ విజనరీ లీడర్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలో స్వర్ణ ఆంధ్ర ఏ2047,అభివృద్ధి చెందిన ఎపి లక్ష్యంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో అనేక వినూత్న కార్యక్రమాలు,పథకాలను అమలు చేయడం పట్ల ముందుగా బ్యాంకులు అందరి తరపున రాష్ట్ర ప్రభుత్వానికి అభినందనలు తెలిపారు.ముఖ్యంగా సాంకేతికత సహాయంతో సింపుల్ అండ్ ఎఫెక్టివ్ గవర్నెన్స్ విధానంతో ముందుకు వెళుతోందన్నారు.అదే విధంగా పి-4 విధానం(పబ్లిక్,ప్రైవేట్, పీపుల్స్ పార్టనర్ షిప్)తో వివిధ రంగాల్లో అభివృద్ధికి ప్రత్యేక దృష్టి సారించిందని తెలిపారు.డిజిటల్ ఇనిషియేటివ్స్,మౌలిక సదుపాయాలు,ఆర్థిక, పారిశ్రామికాభివృద్ధి అంశాలపై ప్రత్యేక దృష్టి సారించి రాష్ట్రాన్ని అన్ని రంగాల్లో ముందుకు తీసుకువెళ్లే ప్రయత్నానికి బ్యాంకులు అందరి తరుపున రాష్ట్ర ప్రభుత్వానికి తమ సహకారాన్ని అందిస్తామని చెప్పారు.ఇటీవల వరదల్లో బాధితులను ఆదుకునేందుకు రాష్ట్ర ప్రభుత్వం చేసిన కృషిని మణిమేఖలై ప్రత్యేకంగా అభినందించారు. బ్యాంకుల పనితీరు గురించి ఆమె మాట్లాడుతూ 2024-25 వార్షిక రుణ ప్రణాళిక అమలుకు సంబంధించి ప్రాధాన్య రంగం కింద 3లక్షల 75వేల కోట్ల రూ.లు రుణాలు అందించాల్సి ఉండగా మొదటి త్రైమాసికంలో అనగా జూన్ 30 నాటికి లక్షా 36వేల 657 కోట్లు అనగా 36 శాతం రుణాలు అందించడం జరిగిందని ఎండి అండ్ సిఇఒ మణిమేఖలై తెలిపారు. అదే విధంగా వ్యవసాయ రంగానికి సంబంధించి 2లక్షల 64వేల కోట్లు అందించాల్సి ఉండగా 89వేల 438 కోట్లు అందించి 34 శాతం,ఎంఎస్ఎంఇ రంగం రంగం కింద 87వేల కోట్లు రుణ సహాయం చేయాల్సి ఉండగా 44వేల 150 కోట్ల రూ.లు అందించి 51 శాతం లక్ష్యాన్నిసాధించి నట్టు చెప్పారు.అలాగే ప్రాధాన్యేతర రంగం కింద లక్షా 65వేల కోట్లు అందించాల్సి ఉండగా 87వేల 731 కోట్లు రుణాలందించి 53 శాతం లక్ష్యాన్ని సాధించినట్టు చెప్పారు. ఈసమావేశంలో ఫైనాన్సియల్ సర్వీసెస్ శాఖ కార్యదర్శిగా ఢిల్లీలో రాష్ట్రం తరపున పనిచేస్తున్ననాగరాజు మద్దిరాల మాట్లాడుతూ వ్యవసాయ,ఎంఎస్ఎంఇ రంగాల్లో రుణ వసతి బాగుందని అన్నారు.కేంద్ర ప్రభుత్వం వివిధ ఫ్లాగ్ షిప్పు పథకాలైన పియం జన్ ధన్ యోజన, పియం జీవన్ జ్యోతి యోజన,పియం అటల్ ఫెన్షన్ యోజన,పియం ముద్ర యోజన వంటి పథకాలకు సకాలంలో తగిన రుణాలు అందించాలని సూచించారు.వార్షిక రుణ ప్రణాళిక అమలులో మెరుగైన వృద్ధి సాధించారని అన్నారు.విద్యా రుణాలు మంజూరులో ఎస్సి,ఎస్టి,బిసి లకు తగిన రీతిలో రుణాలు విడుదల కావడం లేదని వాటని మెరుగుపర్చాల్సిన అవసరం ఉందని తెలిపారు.వ్యవసాయేతర రంగాలైన మత్స్య,కోళ్ళ,డైరీ వంటి రంగాల్లో మరింత పెద్ద ఎత్తున రుణాలందించాలని సూచించారు.ఎపిలో ప్రకృతి సేద్యం ప్రగతి బాగుందని దీనిలో మరింత తోడ్పాటు అందించడం జరుగుతుందని ఆయన చెప్పారు.అందుకే కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు పలు సంక్షేమ పథకాలపై ప్రత్యేక దృష్టి సారించడం జరిగిందన్నారు. అనంతరం ఫైనాన్షియల్ లిటరసీపై రిజర్వు బ్యాంకు ప్రచురించిన పుస్తకాన్ని మంత్రి అచ్చన్నాయుడు ఆవిష్కరించారు.

ప్రభుత్వ ఖాజీల సమస్యలను పరిష్కరిస్తాం

● మైనార్టీల సంక్షేమమే కూటమి ప్రభుత్వ ధ్యేయం ● రాష్ట్ర మైనారిటీ సంక్షేమ న్యాయ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్

● ప్రభుత్వ ఖాజీల తో మంత్రి ఫరూక్ సమావేశం

ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి: రాష్ట్రంలోని ప్రభుత్వ ఖాజీల సమస్యలన్నింటినీ ప్రణాళికాబద్ధంగా పరిష్కరిస్తామని రాష్ట్ర మైనారిటీ సంక్షేమ న్యాయ శాఖ మంత్రి ఎన్ఎండీ ఫరూక్ పేర్కొన్నారు. గురువారం అమరావతిలోని మైనారిటీ సంక్షేమ న్యాయశాఖ పేషీలో మంత్రి ఫరూక్ తో రాష్ట్రంలోని ప్రభుత్వ ఖాజీల ప్రతినిధులు సమావేశమయ్యారు. తాము ఎదుర్కొంటున్న వివిధ రకాల సమస్యలను మంత్రి ఎన్ఎండి ఫరూక్, మైనార్టీ సంక్షేమ శాఖ కార్యదర్శి కె హర్షవర్ధన్, వర్క్ బోర్డ్ సీఈవో అబ్దుల్ ఖదీర్ కు ఖాజీల సంఘం తరపున సవివరంగా వివరించారు. ఖాజీల సంఘం ప్రతినిధులు మంత్రి ఫరూక్ దృష్టికి పలు సమస్యలను వివరించి వినతి పత్రాన్ని అందజేశారు.

గత ప్రభుత్వ తీరు గర్హనీయం రాష్ట్రంలోని ప్రభుత్వ ఖాజీలుగా కొన్ని సమస్యలను ఎదుర్కొంటున్నామని,పదే పదే సమస్యలను గత ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లినప్పటికీ అప్పటి ప్రభుత్వం పరిష్కరించలేదని మంత్రి ఫరూక్ కు వివరించారు. తమ సమస్యలన్నీ చాలా న్యాయమైనవని, పరిష్కరించడానికి సహేతుకమైనవని వీటినంత త్వరగా పరిష్కరించి మైనార్టీల సంక్షేమానికి కట్టుబడి ఉన్నామన్న సంకేతాలను ప్రభుత్వం స్పష్టం చేయాలని కోరారు. సియం నారా చంద్ర బాబు నాయుడు నాయకత్వంపై ముస్లిం సమాజంలోని మెజారిటీ వారికి అపారమైన విశ్వాసం, ఉందని, ముస్లిం సమాజం సురక్షితంగా ఉంటుందని తాము అందరం బలంగా విశ్వసిస్తున్నామని పేర్కొన్నారు. సుపరిపాలన కోసం ఎలాంటి సంకోచం లేకుండా తామంతా సమిష్టిగా ఓటేశామని, ముస్లిం సమాజ అభివృద్ధి కొరకు, రాష్ట్ర సంక్షేమం కోసం నారా చంద్ర బాబు నాయుడును ముఖ్యమంత్రిగా చూడడానికి తాము (ప్రభుత్వ కాజీలు) కష్టపడి పని చేసామని,ముస్లిం సమాజ ప్రజలను ప్రేరేపించి చంద్రబాబు నాయకత్వంలో ప్రభుత్వం ఏర్పాటుకు తీవ్రంగా కృషి చేశామని పేర్కొన్నారు.

మంత్రి దృష్టికి ప్రభుత్వ ఖాజీల సమస్యలు దుల్హన్ పథకం కింద ప్రయోజనం పొందేందుకు గత ప్రభుత్వం విధించిన అసమంజస నిబంధనను మార్చాలని కోరారు. గత ప్రభుత్వ హయాంలో ప్రభుత్వ ఖాజీల నియామకంలో చట్ట నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరించిందని ఖాజీ ల సంఘం నాయకులు మంత్రి దృష్టికి తీసుకువచ్చారు. ఖాజీల చట్టం, 1880 ప్రకారం ప్రభుత్వం ఖాజీలను నియమిస్తుందని, ఇది కేంద్ర ప్రభుత్వ చట్టమని, ఒక అసెంబ్లీ నియోజకవర్గానికి ఒక ప్రభుత్వ ఖాజీని మాత్రమే నియమించడం ఇప్పటివరకు జరుగుతున్నదని అన్నారు. అయితే గత ప్రభుత్వ హయాంలో ఒకే ప్రాంతానికి ఒకరి కంటే ఎక్కువ మంది ఖాజీలను నియమించి ముస్లిం

సమాజంలో విభజనలను, సమస్యలను సృష్టించిందని ఆరోపించారు. గత ప్రభుత్వ చట్ట వ్యతిరేక చర్యలతో ఖాజీల పవిత్రత, విధులను పాడు చేసే ఎన్నో అవాంతరాలు తలెత్తాయని అన్నారు. దీన్ని దృష్టిలో పెట్టుకొని ఒక అసెంబ్లీకి ఒక ఖాజీని మాత్రమే నియమించాలని మంత్రి ఫరూక్ కు విన్నవించారు ప్రస్తుతం ఒక ప్రభుత్వ ఖాజీ ఉన్నచోట మరొక ఖాజీని నియమించ కూడదని లేదా అదనపు ఖాజీని నియమించకూడదని కోరారు. గతంలో 3 మరియు 10 సంవత్సరాల కాల పరిమితితో ఖాజీల నియామకం జరిగిందని, కాల పరిమితి రద్దుచేసి వారి పోస్టులను క్రమబద్ధీకరించాలని కోరారు. ముస్లిం సమాజ ప్రయోజనాల కోసం వివాహ ధ్రువీకరణ పత్రాలు అన్ని ప్రభుత్వ అధికారుల చేత ఆమోదించబడతాయని, నిఖా చేయడానికి ఒక నిర్దిష్ట సమయం ఉంటుందని ఆ సమయం దాటితే ఆరోజు వివాహం జరగదని కూడా పేర్కొనాలని కోరారు.



డయేరియా బాధితులకు అత్యుత్తమ వైద్య సహాయం

● రానున్న రోజుల్లో నీరు కలుషితం కాకుండా చర్యలు చేపడతాం ● గుర్లలో తాగునీరు కలుషితం కావడానికి కారణాలు తెలుసుకుంటున్నాం

● ట్యాంకర్ల ద్వారా గ్రామానికి తాగునీరు అందిస్తున్నాం ● అప్పటివరకు గ్రామంలోని నీటిని తాగకుండా నివారిస్తాం

● మంత్రి కొండపల్లి శ్రీనివాస్ ● గుర్లలో డయేరియా బాధితులకు పరామర్శ

ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి గుర్ల మండల కేంద్రంలో మూడు రోజుల క్రితం అతిసారం బారినపడిన వారికి అత్యుత్తమ వైద్యసహాయం అందిస్తున్నామని, వారంతా ప్రస్తుతం వివిధ ఆసుపత్రుల్లో చికిత్స పొందుతూ కోలుకుంటున్నారని రాష్ట్ర చిన్న, మధ్యతరహా పరిశ్రమలు, సెర్ప్, ఎన్.ఆర్.ఐ. వ్యవహారాల శాఖ మంత్రి కొండపల్లి శ్రీనివాస్ అన్నారు. డయేరియా ప్రబలిన సమాచారం అందిన వెంటనే గ్రామంలోనే వైద్యశిబిరం ఏర్పాటు చేసి బాధితులకు చికిత్స అందించడంతోపాటు జిల్లాలోని పలు ఆసుపత్రుల్లో చేర్పించి వారికి అందుతున్న వైద్యసహాయంపై పర్యవేక్షణ చేస్తున్నట్టు చెప్పారు. డయేరియా బారినపడిన గుర్ల గ్రామాన్ని మంత్రి కొండపల్లి శ్రీనివాస్ గురువారం సందర్శించారు. డయేరియా బాధితుల చికిత్సకోసం స్థానిక జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన వైద్య శిబిరాన్ని సందర్శించి వైద్యాధికారులు, పంచాయతీరాజ్, గ్రామీణనీటిసరఫరా విభాగాల అధికారులతో మాట్లాడి పరిస్థితిని తెలుసుకున్నారు. వివిధ ఆసుపత్రుల్లో బాధితులకు అందిస్తున్న వైద్యసహాయంపై మంత్రికి జిల్లా వైద్య ఆరోగ్య అధికారి డా.ఎస్.భాస్కరరావు వివరించారు. గ్రామంలో చేపడుతున్న పారిశుద్ధ్య కార్యక్రమాలు, పారిశుద్ధ్య నిర్వహణ పనులపై జిల్లా పంచాయతీ అధికారి వెంకటేశ్వరరావు మంత్రికి వివరించారు. గ్రామంలో తాగునీరు కలుషితం కావడానికి గల కారణాలపై మంత్రి అధికారులతో చర్చించారు. పలు బోర్ల నుంచి నమూనాలు సేకరించగా కొన్నింటి నుంచి భూగర్భ జలాలు కలుషితం అయినట్టు రిపోర్టులు వచ్చాయని అధికారులు తెలిపారు. అదే సమయంలో తాగునీటి పథకాల ద్వారా సరఫరా అవుతున్న నీటి నాణ్యతపై కూడా రిపోర్టులు సేకరించాలని మంత్రి ఆదేశించారు. ఈ నివేదికలన్నీ సమగ్రంగా విశ్లేషించిన తర్వాత నీరు కలుషితం కావడానికి కారణాలపై ఒక అంచనాకు రావాలని చెప్పారు. అప్పటివరకు గ్రామస్థులకు ఇతర ప్రాంతాల నుంచి ట్యాంకర్ల ద్వారానే నీటిని సరఫరా చేయాలని ఆదేశించారు. గ్రామంలోని బోర్లను గాని, నీటి పథకాలను గాని వినియోగించకుండా నివారించాలని సూచించారు. నీరు కలుషితం కావడానికి కారణాలు తెలిసిన తర్వాత ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేసిన తర్వాత మాత్రమే గ్రామంలోని తాగునీటి పథకాలు గాని, బోర్లు గాని వినియోగించేలా గ్రామస్థులకు అవగాహన కల్పించాలని చెప్పారు. యీ సందర్భంగా మంత్రి జెడ్పీ హైస్కూలులో చికిత్స పొందుతున్న బాధితులను పరామర్శించి వారి ఆరోగ్య పరిస్థితిని తెలుసుకున్నారు. వారికి అందుతున్న చికిత్సపై ఆరా తీశారు. పాఠశాలలో ఏర్పాటు చేసిన శిబిరంలో 22 మంది, ఘోష ఆసుపత్రిలో 18 మంది, చీపురుపల్లిలో 7 మంది, విజయనగరం సర్వజన ఆసుపత్రిలో 18 మంది చికిత్స పొందుతన్నారని, ముగ్గురిని కె.జి.హెచ్.కు తరలించడం జరిగిందని జిల్లా వైద్య ఆరోగ్య అధికారి డా.భాస్కరరావు వివరించారు. యీ సందర్భంగా మంత్రి మీడియా ప్రతినిధులతో మాట్లాడుతూ గత ఐదు రోజులుగా ఇక్కడ పరిస్థితులపై అధికారులతో మాట్లాడి తెలుసుకుంటున్నామని చెప్పారు. గ్రామంలోని పలు రకాల నీటి వనరుల నుంచి నమూనాలు సేకరించి పరీక్షలు జరుపుతున్నామని, త్వరలోనే కారణాలపై ఒక నిర్ధారణకు వస్తామన్నారు. గ్రామంలోని వ్యర్థాలను చంపావతి నదిలోకి విడిచిపెట్టడం కూడా నీరు కలుషితం కావడానికి ఒక కారణంగా గుర్తించామన్నారు. భవిష్యత్తులో వ్యర్ధాలను నదిలోకి విడిచిపెట్టకుండా చర్యలు చేపడతామన్నారు. పైనున్న గ్రామాలు వ్యర్థాలు నదిలోకి విడిచిపెట్టకుండా ఒక నివేదిక అందించాలని డి.పి.ఓ.ను ఆదేశించామన్నారు. గ్రామంలో ముమ్మరంగా పారిశుద్ధ్య పనులు చేపడుతున్నారని, ఇంటింటికీ వెళ్లి వైద్య పరీక్షలు చేస్తున్నారని చెప్పారు. ఈరోజు సాయంత్రం కల్లా తాగునీటి పరీక్షలకు సంబంధించిన నివేదికలు వస్తాయని చెప్పారు. భూగర్భ జలాలు కలుషితం అయినట్లు నిర్ధారణ జరిగితే దానిని నివారించే చర్యలు చేపడతామన్నారు. వైద్య ఆరోగ్యశాఖ డైరక్టర్ పద్మావతి కూడా పర్యటనలో పాల్గొన్నారు. ఈ పర్యటనలో మంత్రి వెంట చీపురుపల్లి ఆర్.డి.ఓ. సత్యవాణి, డి.ఎం.హెచ్.ఓ. డా.భాస్కరరావు, డిపిఓ వెంకటేశ్వరరావు, గ్రామీణ నీటిసరఫరా ఎస్.ఇ. ఉమాశంకర్ తదితరులు పాల్గొన్నారు.

పోలీసుల అదుపులో బోరుగడ్డ

ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధిః వైసీపీ హయాంలో రాజ్యాంగేతర శక్తిగా వ్యవహరించి, హేయమైన భాషలో సోషల్ మీడియాలో చెలరేగిన రౌడీషీటర్ బోరుగడ్డ అనిల్‌ను పోలీసులు ఎట్టకేలకు అదుపులోకి తీసుకున్నారు. మాజీ సీఎం జగన్‌కు బంధువునని చెప్పుకొంటూ ఆయనపై ఎవరు విమర్శలు చేసినా వెంటనే సోషల్ మీడియాలో అనిల్ చెలరేగిపోయారు. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం రావడంతో అనిల్ అజ్ఞాతంలోకి వెళ్లిపోయారు. కొంతకాలం హైదరాబాద్, బెంగుళూరు ప్రాంతాల్లో ఉన్నట్లు పోలీసులు గుర్తించారు. మొదట్లో అనిల్‌ను పట్టుకున్నందుకు పోలీసులు ప్రయత్నించినా ఓ ఉన్నతాధికారి కారణంగా సైలెంట్ అయిపోయారు. ఇంతలో టీడీపీ ఆఫీసుపై దాడి కేసు, చంద్రబాబు ఇంటిపై దాడి కేసులో పోలీసులు వ్యవహరిస్తున్న తీరును పసిగట్టిన అనిల్.. ఇక, తాను సేఫ్ అనుకున్నారు. ఈ క్రమంలో గుంటూరులోని అమరావతి రోడ్డులో ఉన్న తన ఇంటికి ఇటీవల వచ్చేశారు. దీంతో పట్టాభిపురం పోలీసులు బుధవారం ఆయనను ఇంట్లోనే అదుపులోకి తీసుకున్నారు. పోలింగ్ తర్వాత కౌంటింగ్‌కు ముందు అనిల్ సోషల్ మీడియాలో చేసిన దూషణ లు, బెదిరింపులపై జూన్ 1న నమోదైన కేసులో అదుపులోకి తీసుకున్నట్టు తెలిసింది.

ఎన్నెన్ని అరాచకాలో.. అనిల్ చేసిన అరాచకాలకు లెక్కే లేదు. చంద్రబాబు, పవన్ కల్యాణ్, నారా లోకేశ్ మొదలు నాటి వైసీపీ అసమ్మతి నేతలైన రఘురామకృష్ణరాజు, కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి వంటి నేతలను హెచ్చరికలతో హడలెత్తించారు. అప్పటి ప్రతిపక్ష నేతలపై వ్యక్తిగత దూషణలు, వారి కుటుంబంలోని మహిళల పట్ల అసభ్యకరమైన వ్యాఖ్యలతో సభ్య సమాజం తలదించుకునేలా వ్యవహరించారు. జగన్ కనుసైగ చేస్తే అరగంటలో చంద్రబాబును లేపేస్తానని తీవ్ర వ్యాఖ్యలతో రెచ్చిపోయారు. అప్పట్లో ఆయన వాహనం నుంచి పోలీసులు మారణాయుధాలు సైతం స్వాధీనం చేసుకున్నారు. కాగా.. రాష్ట్రవ్యాప్తంగా బోరుగడ్డ అనిల్‌పై సుమారు 15 వరకు క్రిమినల్ కేసులు నమోదయ్యాయి. అరండల్ పేట పోలీస్ స్టేషన్‌లో రౌడీషీట్ తెరిచారు

మిస్ ఇండియా-2024గా

నిఖిత పోర్వాల్

నాటక, రచయితగా నూ రాణింపు
చిత్ర లేఖనం ఆమె అభిరుచి
ఐశ్వర్యారాయ్‌కి వీరాభిమాని

ఫెమినా మిస్ ఇండియా అనేది భారతదేశంలోని జాతీయ అందాల పోటీ, ఇది బిగ్ ఫోర్ ప్రధాన అంతర్జాతీయ అందాల పోటీలలో ఒకటైన మిస్ వరల్డ్తో పోటీ చేయడానికి ప్రతి సంవత్సరం ప్రతినిధులను ఎంపిక చేస్తుంది. ఇది టైమ్స్ గ్రూప్ ప్రచురించిన ఫెమినా అనే మహిళా పత్రికచే ప్రతి సంవత్సరం నిర్వహించబడుతుంది.

2013 నుండి 2022 వరకు, ఫెమినా మిస్ దివాను ప్రత్యేక పోటీగా నిర్వహించింది, మిస్ దివా మిస్ యూనివర్స్ పోటీకి ప్రతినిధులను ఎంపిక చేస్తుంది.

మిస్ ఇండియా విజేతలు మిస్ వరల్డ్ పోటీలో భారతదేశానికి ప్రాతినిధ్యం వహిస్తారు. వారు భారతీయ అందం, సంస్కృతి, విలువలకు రాయబారులుగా వ్యవహరిస్తారు.

పోటీలో ప్రాంతీయ ఆడిషన్లు, రాష్ట్ర-స్థాయి పోటీలు, చివరి జాతీయ పోటీలతో సహా కఠినమైన ఎంపిక ప్రక్రియ ఉంటుంది. భారతదేశంలోని వివిధ ప్రాంతాల నుండి పోటీదారులు పాల్గొంటారు, విజేతలు మిస్ ఇండియా, మిస్ ఇండియా ఫస్ట్ రన్నరప్, మిస్ ఇండియా సెకండ్ రన్నరప్‌గా కిరీటం పొందుతారు. ఈ ఏడాది ఈ పోటీలో మధ్య ప్రదేశ్ కు చెందిన భామకు కిరీటం దక్కింది.

మధ్యప్రదేశు చెందిన నిఖిత పోర్వాల్ ఫెమినా మిస్ ఇండియా 2024 కిరీటాన్ని దక్కించుకున్నారు. ముంబైలోని ఫేమస్ స్టూడియోస్లో రాత్రి జరిగిన గ్రాండ్ ఫినాలేలో ఆమె గెలుపొందారు. దీంతో మిస్ ఇండియా కిరీటాన్ని గతేడాది విజేతగా నిలిచిన నందిని గుప్తా నిఖితకు కిరీటాన్ని అందించారు. అలాగే, నేహా ధూపియా మిస్ ఇండియా సాష్ను అలంకరించారు. ఈ విజయంతో నిఖిత మిస్ వరల్డ్ 2024 పోటీల్లో భారత్ తరఫున ప్రాతినిధ్యం వహించేందుకు సిద్ధమయ్యారు.

చాలా గర్వంగా ఉందంటూ..

పోటీలో గెలిచి, టైటిల్ అందుకున్న అనంతరం తన సంతోషాన్ని నిఖిత పోర్వాల్ సోషల్ మీడియా వేదికగా పంచుకున్నారు. ఈ ఆనందాన్ని తాను వర్ణించలేనని, మాటలు కూడా రావడం లేదని చెప్పుకొచ్చారు. ఈ విజయంతో తన తల్లిదండ్రుల కళ్లలో ఆనందం చూసిన తర్వాత గర్వంగా ఫీలవుతున్నట్లు తెలిపారు. అయితే, తన ప్రయాణం ఇప్పుడే మొదలైందని, సాధించాల్సింది చాలా ఉందని వెల్లడించారు. తర్వాత జరగబోయే మిస్ వరల్డ్ పోటీల్లో కూడా నిఖిత విజయం సాధిస్తుందని నెటిజర్లు ఆమెకు అభినందనలు చెబుతూ.. సపోర్ట్ నిలుస్తున్నారు.

నాటకాలలో నటిగా

మధ్యప్రదేశ్లోని ఉజ్జయినికి చెందిన నికితా మంచి స్టోరీ టెల్లర్. ఆ అభిరుచికి జీవం పోయాలనే ఉద్దేశ్యంతోనే సుమారు 60కి పైగా నాటకాలలో నటించింది. కృష్ణలీల అనే పేరుతో 250 పేజీల నాటకాన్ని కూడా రాసింది. అంతర్జాతీయ ఫెస్టివల్స్లో ప్రదర్శించిన ఫీచర్ ఫిల్మ్లో నికితా కూడా ఒక భాగం, త్వరలో భారతదేశంలో విడుదల కానుంది. ఆమె మాజీ ప్రపంచ సుందరి బాలీవుడ్ నటి ఐశ్వర్యరాయ్ అభిమాని. ఆమె గంభీరమైన వ్యవహారశైలి, తెలివితేట లంటే నికితకు అత్యంత ఇష్టమట. ఆధునికతను స్వీకరించటం తోపాటు భారతీయ వారసత్వానికి కూడా ప్రాధాన్యతి ఇచ్చే వైఖరిలో ఐశ్వర్యకు సాటిలేరని అంటోంది నికితా. ప్రకాశవంతమైన స్త్రీకి ఉదాహరణ ఆమె అంటూ ఐశ్వర్వరాయ్పై ప్రశంసలు కురిపించింది.

జంతు ప్రేమికురాలు కూడా

ది. ఇక నికిత జంతు ప్రేమికురాలు కూడా. మన అభివృద్ధి తోపాటు మనపై ఆధారపడిన జీవుల సంరక్షణ బాధ్యత కూడా మనదే అనేది ఆమె నమ్మకం. ఆశయం వద్దకు వస్తే చిత్రనిర్మాత సంజయ్ లీలా బన్సాలీతో కలిసి పనిచేయాలనేది ఆమె కోరిక. నేనే ప్రతిభావంతురాలిని చాలా మంది వారి జీవితంలో అత్యంత ప్రభావవంతమైన వ్యక్తి గురించి అడిగినప్పుడు.. వేరొకరి పేరు చెబుతుంటారు. అయితే నిఖిత మాత్రం ఇందుకు భిన్నమైన సమాధానం చెప్పారు. నిఖిత గర్వంగా.. తన జీవితంలో తానే అత్యంత ప్రభావవంతమైన వ్యక్తి అని చెబుతారు. "నేనే అత్యంత ప్రభావవంతమైన వ్యక్తిని. నేను వెనక్కి తిరిగి చూసుకున్నప్పుడు.. నేను ఎంత దూరం వచ్చానో చూసుకుంటే, ప్రభావవంతమైన వ్యక్తిగానే నన్ను నేను గ్రహించాను. నా భవిష్యత్తును రూపుదిద్దుకునే శక్తి ఇది.. ప్రతిరోజు మెరుగ్గా ఉండేందుకు, నా పూర్తి సామర్థ్యాన్ని చేరుకోవడానికి నన్ను ప్రేరేపిస్తుంది" నిఖితా పోర్వాల్ అన్నారు. అయితే నిఖిత చెప్పిన మాట.. అమ్మాయి లందరికీ ఖచ్చితమైన రోల్ మోడల్గా నిలుస్తుం దని పలువురు అభిప్రాయప డుతు న్నారు. ఇది తనకు తన భవిష్యత్తుని అందంగా రూపుదిద్దుకునే శక్తి సామర్థ్యాలు ఉన్నాయనే ఆత్మవిశ్వాసాన్ని ఇస్తుందని చెబుతుంది.



నిఖితా పోర్వాల్ ఎవరు?

మధ్యప్రదేశ్లోని ఉజ్జయినికి చెందిన నిఖితా పోర్వాల్.. నికితా పోర్వాల్ తండ్రి అశోక్ పోర్వాల్. అతను కూడా డ్రామాలో గ్రాడ్యుయేషన్ పూర్తి చేశారు. ఈమెకు పెయింటింగ్, సినిమాలు, రాయడం అంటే ఇష్టం. స్థానికంగా ఉన్న కార్మెల్ కాన్వెంట్ సీనియర్ సెకండరీ స్కూల్లో చదువుకున్నారు. ప్రస్తుతం బరోడాలోని మహారాజా షాయాజీరావు యూనివర్సిటీలో చదువుతున్నారు. 18 ఏళ్లకే నిఖితా పోర్వాల్కు టీవీ యాంకర్గా అవకాశం వచ్చింది. ఆ తర్వాత మోడలింగ్లోకి అడుగుపెట్టగా.. చిన్న చిన్న సినిమాల్లో నటించడం కూడా ప్రారంభించారు. ఆమె ఓ చిత్రంలో కూడా నటించారు. ఇటీవలె ఆమె సోషల్ మీడియా పేజీలో ట్రైలర్ కూడా పోస్ట్ చేశారు. ఈ చిత్రం అంతర్జాతీయ ఫిల్మ్ ఫెస్టివల్లో కూడా ప్రదర్శించారు. త్వరలో భారత్లో కూడా నే ఆ చిత్రం విడుదల కానున్నట్లు తెలుస్తోంది. థియేటర్ ఆర్టిస్ట్ అయిన నిఖితా పోర్వాల్.. 60కి పైగా నాటకాల్లో నటించారు. కథలు చెప్పడం, నాటకాలు రాయడం ఆమెకు ఎంతో ఇష్టం. "కృష్ణ లీల" అనే 250 పేజీల నాటకాన్ని ఆమె రాశారు.

వీరే రన్నరప్‌లు

ఈ 60వ ఫెమీనా మిస్ ఇండియా కాంపిటేషన్లో భాగంగా 29 రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాలకు చెందిన అమ్మాయిలు పాల్గొన్నారు. ఇక్కడ అందాల తోనే కాదు, వారి ప్రతిభను కూడా ప్రామాణి కంగా తీసుకుం టారు. అలా జడ్జిల నుంచి వారు ప్రశంసలు అందుకుని, వరుస రౌండ్ల అనంతరం చివరి రౌండ్లో మంచి ప్రతిభ కనబరిచిన నిఖిత అందాల కిరీటాన్ని సొంతం దక్కించు కున్నారు. ఈ పోటీలో మిస్ ఇండియా 2024 మొదటి రన్నరప్గా రేఖా పాండే, రెండవ రన్నరప్గా ఆయుశీ దోలకియాలు నిలిచారు. మాజీ మిస్ ఇండియా సంగీతా బిజ్లానీ గ్రాండ్ ఫినాలేకు హాజరై సందడి చేశారు.

సూర్య
విజయవాడ
శుక్రవారం
18 అక్టోబర్ 2024
9

గురువునే ఓడించిన ప్రజ్ఞానంద

- విశ్వనాథన్ ఆనంద్‌పై గెలిచి.. సెమీస్‌లో ఓటమి
- మాస్టర్స్ టోర్నీలో ముగిసిన భారత్ గ్రాండ్ మాస్టర్ కథ

లండన్: వరల్డ్ చెస్ మాస్టర్స్ 2024లో ప్రజ్ఞానంద సెమీస్లో ఓటమి పాలయ్యాడు. అంతకుముందు లండన్ వేదికగా జరిగిన క్వార్టర్స్లో తన మెంటార్ విశ్వనాథన్ ఆనంద్ను ప్రజ్ఞానంద ఓడించాడు. అదే జోష్లో సెమీస్లో అడుగుపెట్టిన అతడికి అర్జున్ ఇరిగైసి నుంచి ఓటమి తప్పలేదు. ఇరిగైసి తొలి గేమ్ను గెలిచి ఆధిక్యం సాధించాడు. అయితే, రెండో గేమ్ డ్రాగా ముగించారు. దీంతో 1.5 - 0.5 తేడాతో అర్జున్ విజయం సాధించి ఫైనల్కు దూసుకెళ్లాడు. తుది పోరులో మాక్సిమ్ వాచీర్తో అర్జున్ తలపడనున్నాడు.

గురువునే ఓడించినా..

సెమీస్కు వచ్చే క్రమంలో ప్రజ్ఞానంద తన గురువు విశ్వనాథన్ ఆనంద్పై గత మంగళవారం జరిగిన పోరులో విజయం సాధించాడు. రెండు క్లాసికల్ గేమ్లో ఆనంద్, ప్రజ్ఞానంద తలపడ్డారు. రెండు గేమ్లూ డ్రాగా ముగిశాయి. తొలి గేమ్లో ప్రజ్ఞానంద తెల్ల పావులతో బరిలోకి దిగాడు. ఆనంద్ నల్లపావులతో ఆడి డ్రాగా ముగించాడు. ఇక రెండో గేమ్లో ఆనంద్ డిఫెన్స్కే ఎక్కువ ప్రాధా న్యం ఇవ్వగా ప్రజ్ఞానంద దూకుడుగా ఆడాడు. కానీ, అది కూడా డ్రా దిశగా సాగింది. విజేతను తేల్చే కీలకమైన (ఆర్మగెడ్డన్) పోరులో ఆనంద్ను ప్రజ్ఞా నంద ఓడించాడు. ఆనంద్ నల్లపావులతో ఆడి.. డ్రా దిశగా తీసుకెళ్లినా ప్రజ్ఞా నంద మాత్రం అంగీకరించలేదు. చివరికి ఆనంద్పై ప్రజ్ఞానంద ఆధిక్యం సాధించాడు.

చిన్నారుల కల సాకారమైన వేళ

భారత జాతీయ క్రికెట్ టీమ్ క్రీడాకారులతో భేటీ

భారతదేశంలో క్రికెట్ అంటే కేవలం ఒక క్రీడ కాదు. కోట్లాది మందికి భావోద్వేగాలతో ముడిపడినది. ఎంతో మందికి ప్రేరణగా నిలుస్తోంది. అందరినీ ఒకే తాటిపైకి తెచ్చే క్రికెట్ అభిరుచి గల కమ్యూనిటీల్లో పెరుగుతూ, మనలో చాలా మంది పొరుగింటి టీవీల్లో మ్యాచ్లు చూస్తూ లేక రేడియోల్లో కామెంటరీలను వింటూ వచ్చాం. మనకు ఎంతో ఇష్టమైన క్రికెట్ హీరోలను కళ్లారా ఒక్కసారి చూడటం కావచ్చు లేదా ఉత్సాహకరంగా సాగే మ్యాచ్ను లైవ్లో చూడటం కావచ్చు ఇలాంటివన్నీ మనలో చాలా మందికి తీరని కలలుగానే ఉంటాయి. అయితే, పరిక్రమ హ్యూమానిటీ ఫౌండేషన్కి చెందిన అయిదుగురు బాలలకు మాత్రం ఈ కల సాకారమైంది. తమకి ఇష్టమైన క్రికెట్ స్టార్లను ప్రత్యక్షంగా చూడటమే కాదు భారత జాతీయ క్రికెట్ టీమ్ ఆటగాళ్లతో నెట్స్లో ప్రాక్టీస్ కూడా చేసే అవకాశం వారికి దక్కింది.

ఎస్బీఐ లైఫ్ ఇన్సూరెన్స్ మరియు బీసీసీఐ ఏర్పాటు చేసిన మీట్ గ్రీట్ ప్లాట్ఫాం ద్వారా పరిక్రమ హ్యూమానిటీ ఫౌండేషన్కి చెందిన అయిదుగురు బాలలకు సంజూ శాంసన్ వికెట్ కీపింగ్ మెళకువలు నేర్పారు. బౌలింగ్ దాడిని ఎలా ఎదుర్కొనాలనేది బాలలు ఏస్ బౌలర్ అర్ష్‌దీప్ సింగ్ నుంచి తెలుసుకున్నారు. అలాగే ప్రస్తుత భారత టీ20 కెప్టెన్ సూర్యకుమార్ యాదవ్ స్వయంగా వారికి బ్యాటింగ్ పాఠాలు నేర్పారు.

వెనుకబడిన బాలలకు విద్య, సమగ్రాభివృద్ధిలో తోడ్పాటు అందించి, వారి జీవితాల్లో వెలుగులు నింపడంతో పాటు బంగారు భవిష్యత్తు కోసం పెద్ద కలలు కనేలా, తమ ఆకాంక్షలను నెరవేర్చుకునేందుకు కృషి చేసేలా వారిలో స్ఫూర్తిని నింపే లక్ష్యంతో ఎస్బీఐ లైఫ్ ఇన్సూరెన్స్ ఈ కార్యక్రమాన్ని తలపెట్టింది.

అయిదుగురు బాలలైన దీపికా ఎం, మైలారి ఎన్, అనన్య వి, నవ ప్రణవ్, పౌగొహోవో ఎల్ కి న్యూఢిల్లీలోని అరుణ్ జైట్లీ స్టేడియంలో భారత్ బంగ్లాదేశ్ ఇంటర్నేషనల్ టీ20 మ్యాచ్ను చూసే అవకాశం కూడా లభించింది.

ఈ చిన్నారులకు ఇలాంటి ఒక అద్భుతమైన అనుభవాన్ని అందించే కార్యక్రమంలో మేము కూడా పాలుపంచుకునే అవకాశం లభించడం హర్షణీయం. బీసీసీఐతో ఎస్బీఐ లైఫ్ భాగస్వామ్యమనేది కేవలం క్రీడకు మద్దతుగా నిలవడమే కాకుండా దేశవ్యాప్తంగా ఉన్న అభిమానులకు ప్రేరణనిచ్చేందుకు, పెద్ద కలలను కనేలా, అలాగే ఆ కలలను సాకారం చేసుకునేందుకు కృషి చేసేలా వారిలో స్ఫూర్తి నింపేందుకు తోడ్పడుతుంది. పిల్లలతో మనస్ఫూర్తిగా ఆడేందుకు, వారిని కలిసేందుకు సమయం వెచ్చించిన సూర్యకుమార్ యాదవ్, అర్ష్‌దీప్ సింగ్, సంజూ శాంసన్ వంటి క్రికెట్ లెజెండ్లకు ధన్యవాదాలు. వారితో గడిపిన ఆ క్షణాలు ఈ చిన్నారులకు చిరకాలం స్ఫూర్తినిచ్చే జ్ఞాపకాలుగా మిగిలిపోతాయి. పెద్ద కలలు కనేలా వారికి ప్రేరణనిస్తాయి. తరగతి గది లోపల, బైట కూడా తమ కలలను సాకారం చేసుకునేందుకు కృషి చేసేలా బాలలకు ఎల్లప్పుడు తోడుగా నిల్చేందుకు, వారికి సాధికారత కల్పించేందుకు ఎస్బీఐ లైఫ్ కట్టుబడి ఉంటుంది అని ఎస్బీఐ లైఫ్ చీఫ్ ఆఫ్ బ్రాండ్, కార్పొరేట్ కమ్యూనికేషన్, అండ్ సీఎస్ఆర్ శ్రీ రవీంద్ర శర్మ తెలిపారు.

సారీ.. ఎస్ఆర్‌హెచ్‌ను వదిలేస్తున్నా

- డేల్ స్టెయిన్ కీలక ప్రకటన
- సన్‌రైజర్స్ హైదరాబాద్‌కు ధన్యవాదాలు అంటూ పోస్ట్
- మరికొద్ది రోజుల్లో ఐపీఎల్ 2025 మెగా వేలం

మరికొద్ది రోజుల్లో ఐపీఎల్ 2025 మెగా వేలం జరగనుండగా.. దక్షిణాఫ్రికా మాజీ పేసర్ డేల్ స్టెయిన్ కీలక ప్రకటన చేశాడు. బౌలింగ్ కోచ్గా తాను సన్‌రైజర్స్ హైదరాబాద్ (ఎస్ఆర్‌హెచ్)ను వీడుతున్నట్లు తెలిపాడు. అయితే సౌతాఫ్రికా 20 లీగ్లో సన్‌రైజర్స్ ఈస్టర్న్స్ కేవ్ము మాత్రం బౌలింగ్ కోచ్గా కొనసాగుతానని వెల్లడించాడు. వ్యక్తిగత కారణాల వల్ల ఐపీఎల్ 2024లో ఎస్ఆర్‌హెచ్కు దూరమైన స్టెయిన్.. వచ్చే సీజన్కు అందుబాటులో ఉండనని స్పష్టం చేశాడు.

క్రికెట్ అనౌన్స్మెంట్.. గత కొన్నేళ్లుతల్లగా బౌలింగ్ కోచ్గా నాకు అవకాశం ఇచ్చిన సన్‌రైజర్స్ హైదరాబాద్కు ధన్యవాదాలు.

దురదృష్టవశాత్తూ ఐపీఎల్ 2025లో ఎస్ఆర్‌హెచ్తో కలిసి పనిచేయలేకపోతున్నా. కానీ సౌతాఫ్రికా 20 లీగ్లో మాత్రం సన్‌రైజర్స్ ఈస్టర్న్స్ కేప్తో పనిచేస్తా. ఎస్ఏ 20 లీగ్లో మేం హ్యాట్రిక్ కొడతాం అన్న నమ్మకం ఉంది అని డేల్ స్టెయిన్ తన ఎక్స్లో పేర్కొన్నాడు. కోచ్గానే కాకుండా సన్‌రైజర్స్ జట్టుకూ స్టెయిన్ ప్రాతినిధ్యం వహించాడు. 2016లో ఎస్ఆర్‌హెచ్ టైటిల్ విజేతగా నిలవడంతో, 2018లో ఫైనల్కు వెళ్లడంలో అతడిది కీలక పాత్ర.

ఐపీఎల్ 2024లో డేల్ స్టెయిన్ స్థానంలో న్యూజిలాండ్ మాజీ పేసర్ జేమ్స్ ఫ్రాంక్లిన్ను ఎస్ఆర్‌హెచ్ మేనేజ్మెంట్ తాత్కాలిక బౌలింగ్ కోచ్గా నియమించింది. ఇప్పుడు స్టెయిన్ పూర్తిగా తప్పుకోవడంతో.. ఫ్రాంక్లిన్కే పూర్తిస్థాయి పగ్గాలు అప్పగించే అవకాశం ఉంది. ఇక ఐపీఎల్ 2025 కోసం ఎస్ఆర్‌హెచ్ రిటెన్షన్ చేసుకునే ఆటగాళ్ల జాబితాను సిద్ధం చేసినట్లు తెలుస్తోంది. హెన్రిచ్ క్లాసెన్, పాట్ కమిన్స్, అభిషేక్ శర్మ, ట్రావిస్ హెడ్, నితీశ్ కుమార్ రెడ్డిని అట్టిపెట్టుకుంటుందని తెలుస్తోంది.

జట్టు నిర్ణయాలపై కుంబ్లే అసంతృప్తి

- టీమిండియా ప్లేయర్లు ఓపిగ్గా ఆడలేదు
- పుజారా వలే ఓపిగ్గా ఆడే ఆటగాళ్లే కరువయ్యారు

బెంగళూరు: న్యూజిలాండ్తో మొదలైన తొలి టెస్ట్ మ్యాచ్లో టీమ్ ఇండియా ఘోరంగా విఫలమై కేవలం 46 పరుగులకే కుప్పకూలడంపై మాజీ స్పిన్నర్ అనిల్ కుంబ్లే అసంతృప్తి వ్యక్తం చేశాడు. జట్టులో ఒక రకమైన ఆటతీరు లోపించిందన్నాడు. భారత్ పూర్తిగా ఎదురు దాడి చేద్దామని ప్రయత్నించిందని అభిప్రాయపడ్డాడు. విరాట్ కోహ్లీ నాలుగో స్థానంలోనే బరిలోకి దిగాలి. ఆ స్థానంలో అతడే మీ టాప్ బ్యాటర్. ఇక 3వ స్థానం కోసం ఛతేశ్వర్ పుజారా వంటి ఆటగాడు అవసరం. కొన్నేళ్లపాటు నెంబర్-3గా అతడు జట్టుకు సేవలు అందించాడు. నేడు పుజారా జట్టులో ఉంటే.. అలా వికెట్ పోగొట్టుకొనేవాడు కాదు. బంతి మీదకు వచ్చే వరకు ఆగి ఓపిగ్గా ఆడేవాడు. జట్టులో అలాంటి ఆటగాడు లోపించాడు. ఆ రకమైన ఆట లోపించింది. ఈ అంశంలో భారత్ కచ్చితంగా ఇబ్బందికర పరిస్థితుల్లో ఉంది అని కుంబ్లే పేర్కొన్నాడు. దాదావు పదేళ్లపాటు టీమ్ ఇండియా టెస్ట్ జట్టు బ్యాటింగ్లో మూడో స్థానాన్ని పుజారా బలోపేతం చేశాడు. 2023 ప్రపంచ టెస్ట్ ఛాంపియన్ షిప్ తర్వాత జట్టుకు దూరమయ్యాడు. గిల్ అతడి స్థానంలో టీమ్ ఇండియాలోకి వచ్చాడు. టీమ్ కుప్పకూలిపోయే పరిస్థితుల్లో ఉన్నప్పుడు పుజారా కాపాడిన సందర్భాలు కోకొల్లలు. తన బలమైన డిఫెన్స్తో జట్టుకు అండగా నిలిచాడు. తాజాగా న్యూజిలాండ్ మ్యాచ్లు గిల్ దూరం కావడంతో కోహ్లీ ఓ స్థానం ముందుకు వచ్చి నెంబర్-3గా దిగాడు. ఈ స్థానంలో బరిలోకి దిగడం ఎనిమిదేళ్లలో ఇదే తొలిసారి. రోహిత్ వికెట్ పడగానే మైదానంలోకి వచ్చిన అతడు పరుగులేమీ చేయకుండానే పెవిలియన్కు చేరుకొన్నాడు. వాస్తవానికి నెంబర్-3లో కోహ్లీ ప్రదర్శన ఏమీ అంతగొప్పగా లేదు. ఆరు మ్యాచ్లో ఈ స్థానంలో బరిలోకి దిగి 16.16 సగటుతో కేవలం 97 పరుగులు మాత్రమే చేశాడు. ఈ స్థానంలో అతడు డకౌట్ కావడం ఇదే తొలిసారి.

బెంగళూరులోని చిన్నస్వామి మైదానంలో భారత్కు న్యూజిలాండ్ బౌలర్లు చుక్కలు చూపించారు. మొదటి ఇన్నింగ్స్లో భారత్ 31.2 ఓవర్లలోనే 46 పరుగులకే ఆలౌటైంది. ఐదుగురు బ్యాటర్లు డకౌట్ కావడం గమనార్హం.

ఇద్దరు మాత్రమే రెండంకెల స్కోరు చేశారు.

ఐఎస్ఎస్ఎఫ్ ప్రపంచకప్ ఫైనల్..

- వివాన్ కపూర్‌కు రజతం
- నాలుగుకి చేరిన భారత్ పతకాల సంఖ్య

దిల్లీ: ప్రతిష్ఠాత్మక ఐఎస్ఎస్ఎఫ్ ప్రపంచకప్ ఫైనల్లో భారత షూటర్ వివాన్ కపూర్ సత్తాచాటాడు. గురువారం అతడు వురుషుల ట్రాప్ ఈవెంట్లో రెండో స్థానంలో నిలిచి పతకం సాధించాడు. అంతకుముందు మరో భారత షూటర్ అనంతజీత్ సింగ్ నరుకా వురుషుల స్కీట్ విభాగంలో కాంస్యం దక్కించుకున్నాడు. దీంతో ఈ టోర్నమెంట్లో భారత్ పతకాల సంఖ్య నాలుగుకి చేరింది. ఫైనల్లో వివాన్ 44 స్కోరు చేసి రెండో స్థానంలో నిలవగా.. యింగ్ క్వి (చైనా) స్వర్ణ పతకం గెలుచుకున్నాడు. తుర్కియేకి చెందిన టోల్గా ఎన్ టన్సర్ 35 స్కోరుతో కాంస్య పతకాన్ని గెలుచుకున్నాడు. స్కీట్ ఫైనల్లో అనంతజీత్ సింగ్ 43 స్కోరు సాధించి కాంస్యం అందుకున్నాడు. ఇటలీకి చెందిన తమ్మరో కసాండ్రో (ఇటలీ) 57 స్కోరుతో స్వర్ణం, గాబ్రియెల్ రోసెట్టి 56 స్కోరుతో రజత పతకాలను సొంతం చేసుకున్నారు.

మంగళవారం జరిగిన మహిళల 10 మీటర్ల ఎయిర్ రైఫిల్లో సోనమ్ మస్కర్ రజతం గెలుచుకోగా, బుధవారం జరిగిన వురుషుల 50 మీటర్ల రైఫిల్ 3 పొజిషన్లో అఖిల్ షెరాన్ కాంస్యం సాధించాడు.పారిస్ ఒలింపిక్స్లో స్కీట్ మిక్స టీమ్ ఈవెంట్లో అనంతజీత్ సింగ్ నరుకా, మహేశ్వరి చౌహాన్ కాంస్య పతక పోరులో చైనా చేతిలో ఓడి నాలుగో స్థానంతో సరిపెట్టుకున్నారు.

పోరాడి తలవంచిన త్రిసా-గాయత్రి జోడీ

ఓడెన్స్: డెన్మార్క్ ఓపెన్ సూపర్ 750 టోర్నమెంట్లో రెండో రోజూ భారత్కు నిరాశజనక ఫలితాలే వచ్చాయి. మహిళల డబుల్స్ త్రిసా జాలీ, గాయత్రి గోపీచంద్ జోడీ 21-19, 17-21, 15-21తో పీర్లీ టాన్, మురళీధరన్ తిన్నా(మలేషియా) చేతిలో పోరాడి ఓడింది. మిక్స డబుల్స్లో సుమిత్-సిక్కి రెడ్డి జంట.. 22-20, 19-21, 22-24తో కెవిన్ లీ, ఎలియానా ఝంగ్ (కెనడా) చేతిలో ఓటమి పాలయ్యింది

భారత్ పరువు గంగపాలు..

- 46 ఆలౌట్. 92 ఏళ్ల టెస్టు చరిత్రలో తొలిసారి
- సొంత గడ్డపై మన జట్టు ఎప్పుడూ పేలవ ప్రదర్శన

భారత్ అత్యల్ప స్కోర్లు ఇవే:
36 ఆస్ట్రేలియా (అడిలైడ్), 2020
42 ఇంగ్లండ్ (లార్డ్స), 1974
46 న్యూజిలాండ్ (బెంగళూరు), 2024
58 ఆస్ట్రేలియా (బ్రిస్బేన్), 1947
58 ఇంగ్లండ్ (మాంచెస్టర్), 1952

బ్యాటింగ్ కు స్వర్గ ధామం అయిన బెంగళూరులోని చిన్నస్వామి స్టేడియంలో టీమ్ ఇండియా బోల్తాకొట్టింది. టెస్టులో బెస్ట్ బ్యాట్స్ మన్ సహా జట్టులోని ఐదుగురు ఆటగాళ్లు డకౌట్ గా వెనుదిరిగారు. దాదావు నాలుగేళ్ల కిందట ఆస్ట్రేలియాతో జరిగిన పింక్ బాల్ టెస్టులో భారత్ 36 పరుగులకే ఆలౌటైంది. మొత్తమ్మీద టెస్టుల్లో మన జట్టుకు అదే అత్యల్ప స్కోరు. అయితే, సొంత గడ్డపై మాత్రం మన జట్టు ఎప్పుడూ ఇంతటి పేలవ ప్రదర్శన చేయలేదు.

టీమ్ ఇండియా 34/6 బెంగళూరులో టెస్టు మ్యాచ్ అంటే పరుగుల పండుగే అభిమానులు అనుకున్నారు. కానీ, తీరా పరిస్థితి చూస్తే 50 కి కూడా దాటలేదు. అది వ్యక్తిగతంగా కాదు జట్టు స్కోరులో. బుధవారం ప్రారంభం కావాల్సిన టెస్టు మ్యాచ్ వర్షంతో రోజంతా తుడిచిపెట్టుకుపోయింది. గురువారం రెండో రోజు మ్యాచ్ మొదలవుతూనే వికెట్లు టపాటపా పడ్డాయి. విరాట్ కోహ్లీ సహా ఐదుగురు ఆటగాళ్లు ఖాతానే తెరవలేదు. దీంతో భారత్ మొదటి ఇన్నింగ్స్ 31.2 ఓవర్లలోనే ముగిసింది. కేవలం 46 పరుగులకే ఆలౌటైంది.

ఇద్దరే రెండంకెల స్కోరర్లు.. ఓపెనర్ యశస్వి జైశ్వాల్ (13), వికెట్ కీపర్ బ్యాట్స్ మన్ రిషబ్ పంత్ (20) మాత్రమే జట్టులో డబుల్ డిజిట్ దాటారు. న్యూజిలాండ్ పేస్ బౌలర్ మ్యాట్ హెన్రీ 5 వికెట్లు పడగొట్టాడు. ఓరౌర్కీ నాలుగు వికెట్లు తీశాడు. కాగా, భారత్ టెస్టుల్లో సొంతగడ్డపై చేసిన అత్యంత స్వల్ప స్కోరు (46) ఇదే. 92 ఏళ్ల టెస్టు క్రికెట్ చరిత్రలో ఎన్నడూ ఈ స్థాయిలో దారుణ ప్రదర్శన చేయలేదు. 1987లో వెస్టిండీస్ పై 75 పరుగులకు ఆలౌటైంది.

అదే ఇప్పటివరకు మన జట్టు స్వదేశంలో చేసిన అత్యల్ప స్కోరు. టెస్టు చాంపియన్ షిప్ లో ప్రస్తుత మ్యాచ్ సహా 8 టెస్టులు ఆడాల్సి ఉన్న టీమ్ ఇండియాకు ఫైనల్ చేరేందుకు సవాల్ ఎదురవుతోంది. బెంగళూరు టెస్టులో మన జట్టు బ్యాటింగ్ వైఫల్యంతో మ్యాచ్ చేజారే ప్రమాదం కనిపిస్తోంది. న్యూజిలాండ్ చకచకా పరుగులు చేస్తోంది. 250 పరుగులు చేసినా వారికి 200 పరుగుల ఆధిక్యం లభిస్తుంది. అంటే.. రెండో ఇన్నింగ్స్ లో భారత్ అత్యంత జాగ్రత్తగా ఆడాల్సి ఉంటుంది. లేదంటే టెస్టులో పరాజయం తప్పదు. కనీసం డ్రాం చేసుకునేందుకు అయినా.. ఇంకా మూడున్నర రోజుల పాటు పోరాడాలి.

హాల్ ఆఫ్ ఫేమ్‌లో నీతూ

భారత మహిళల జట్టు మాజీ స్పిన్నర్ నీతూ డేవిడ్‌కు అరుదైన గౌరవం

దుబాయ్: భారత మహిళల జట్టు మాజీ స్పిన్నర్ నీతూ డేవిడ్కు అరుదైన గౌరవం దక్కింది. ఐసీసీ హాల్ ఆఫ్ ఫేమ్లో డేవిడ్కు చోటు లభించింది. దయానా ఎడుల్జీ తర్వాత ఈ ఘనత సొంతం చేసుకొన్న రెండో భారత ప్లేయర్గా నీతూ (47) నిలిచింది. ఆమెతోపాటు ఇంగ్లండ్ మాజీ కెప్టెన్ అలిస్టర్ కుక్, దక్షిణాఫ్రికా దిగ్గజం ఏబీ డివిల్లీర్స్ హాల్ ఆఫ్ ఫేమ్కు ఎంపికయ్యారు. నీతూ ప్రస్తుతం భారత మహిళల జట్టు సెలెక్షన్ కమిటీ చైర్మన్గా వ్యవహరిస్తోంది. ఉత్తరప్రదేశ్కు చెందిన డేవిడ్ ఎడమ చేతి వాటం స్పిన్నర్. 1995-2008 మధ్య నీతూ 10 టెస్టు, 97 వన్డేలు ఆడింది. 50 ఓవర్ల ఫార్మాట్లో 100 వికెట్ల మైలురాయిని చేరిన తొలి భారత క్రికెటర్గా రికార్డులకెక్కింది. 2006లో రిటైర్మెంట్ ప్రకటించినా మళ్లీ వెనక్కు తీసుకొని కొంతకాలం ఆడింది. 1995లో స్వదేశంలో ఇంగ్లండ్తో జరిగిన టెస్టో ఒక ఇన్నింగ్స్లో 8/53తో రికార్డు సృష్టించింది. మహిళల టెస్ట్ క్రికెట్లో ఇప్పటికీ ఇదే అత్యుత్తమ ప్రదర్శన.

ఢిల్లీ క్యాపిటల్స్ హెడ్ కోచ్‌గా మాజీ క్రికెటర్

హేమంగ్ బదానీ

దిల్లీ క్యాపిటల్స్ హెడ్ కోచ్గా టీమ్ఇండియా మాజీ క్రికెటర్ హేమంగ్ బదానీ బాధ్యతలు చేపట్టనున్నాడు. అటు..ఫ్రాంఛైజీ డైరెక్టర్ ఆఫ్ క్రికెట్గా భారత మాజీ ఆటగాడు వేణుగోపాల్ రావును దిల్లీ క్యాపిటల్స్ నియమించింది. ఈ విషయాన్ని సోషల్ మీడియా ద్వారా ప్రకటించింది. ఏడేళ్లపాటు దిల్లీ హెడ్ కోచ్గా ఉన్న రికీ పాంటింగ్ను ఇటీవల తొలగించిన సంగతి తెలిసిందే. గత సీజన్ వరకు దిల్లీ ఫ్రాంఛైజీ డైరెక్టర్ ఆఫ్ క్రికెట్గా సౌరభ్ గంగూలీ కొనసాగాడు. తాజాగా అతడి స్థానంలో వేణుగోపాల్ రావుకు ఆ బాధ్యతలు అప్పగించారు.

టెస్టుల్లో ఇప్పటి వరకు అతి తక్కువ పరుగులకు

ఆల్ అవుట్ అయిన జట్లు ఇవే!

బెంగళూరు: టీమిండియా వర్సెస్ న్యూజిలాండ్జ. ట్ల మధ్య బెంగళూరు వేదిక గా మొదటి టెస్ట్ ప్రారంభమైన సంగతి తెలిసిందే. ఈ మ్యాచ్ లో మొదటి రోజు వర్షం కారణంగా రద్దు కాగా రెండవ రోజు అంటే ఇవాళ మ్యాచ్ ప్రారంభమైంది. అయితే ఇందులో టాస్ నెగ్గి బ్యాటింగ్ తీసుకున్న రోహిత్ శర్మ అట్టర్ ఫ్లాఫ్ అయ్యారు. రోహిత్ శర్మతో పాటు టీమిండియా బ్యాట్స్మెన్లు మొత్తం అత్యంత దారుణమైన ప్రదర్శనను కనపరిచారు.రిషబ్ పంత్ అలాగే జైస్వాల్ మినహా.. ఏ ఒక్కరు డబుల్ డిజిట్ దాటలేకపోయారు. ఐదుగురు ప్లేయర్లు దక్ డౌట్ అయ్యారు. విరాట్ కోహ్లీ సర్ఫరాజ్ ఖాన్, కేఎల్ రాహుల్, రవిచంద్రన్ అశ్విన్ అలాగే రవీంద్ర జడేజా ()ఈ ప్లేయర్ లందరూ దక్ అవుట్ కావడం జరిగింది. దీంతో 46 పరుగులకే టీమిండియా మొదటి ఇన్నింగ్స్ ముగించేసింది. అటు న్యూజిలాండ్ బౌలర్లు రెచ్చిపోవడంతో ఏ ఒక్క టీమిండియా బ్యాట్స్మన్ కూడా ఆడ లేక పోయారు.అయితే ఒక టెస్ట్ ఇన్నింగ్స్ లో ఇలా అతి తక్కువ స్కోరుకు.. టీమిండియా ఆల్ అవుట్ కావడం కొత్తేమీ కాదు. ఆడి లైట్ లో ఆసిస్ చేతిలో కూడా 36 పరుగుల కి టీమిండియా ఆల్ అవుట్ అయింది. గతంలో 1987 సంవత్సరంలో వెస్టిండీస్ పైన.. 75 పరుగులకే టీమిండి ఆల్ అవుట్ కావడం జరిగింది. ఇక ఇప్పుడు.. బెంగళూరు వేదికగా 46 పరుగులకే టీమిండియా ఆల్ అవుట్ అయింది. ఇక ఇప్పటివరకు టెస్టుల్లో అతి తక్కువ పరుగులకు ఆల్ అవుట్ అయిన జట్ల వివరాలు పరిశీలిస్తే 26 పరుగులకు 1955లో న్యూజిలాండ్ ఆల్ అవుట్ అయింది. ఇంగ్లాండ్ మ్యాచ్లో ఈ సంఘటన చోటుచేసుకుంది. ఆ తర్వాత ఇంగ్లాండ్ వర్సెస్ సౌత్ ఆఫ్రికా మధ్య 1886 లో టెస్ట్ జరగగా ఆ సమయంలో సౌతాఫ్రికా 30 పరుగులకు ఆల్ అవుట్ అయింది. అలాగే1924 సంవత్సరంలోఇంగ్లాండ్ వర్సెస్ సౌత్ ఆఫ్రికా మధ్య మ్యాచ్లోసఫారీలు మరోసారి 30 పరుగులకు అలౌట్ అయ్యారు.

1899 లో ఇంగ్లాండ్ వర్సెస్ సౌత్ ఆఫ్రికా మధ్య మ్యాచ్ లో కూడా సఫారీలు 35 పరుగులకు అలౌట్ అయ్యారు. ఇక 1932లో ఆస్ట్రేలియాతో జరిగిన మ్యాచ్లో కూడా మరోసారి సఫారీలు 36 పరుగులకు ఆల్ అవుట్ అయ్యారు. ఇక 1902 లో ఇంగ్లాండ్ చేతిలో 36 పరుగులకే ఆస్ట్రేలియా ఆల్ అవుట్ అయింది. అలాగే 2020 సంవత్సరంలో టీమిండియా ఆస్ట్రేలియా చేతిలో 36 పరుగులకే ఆల్ అవుట్ కావడం జరిగింది. 2019 సంవత్సరంలో ఐర్లాండ్ కూడా.. ఇంగ్లాండ్ చేతిలో 38 పరుగులకు ఆల్ అవుట్ అయింది. 1946లో ఆస్ట్రేలియా చేతిలో న్యూజిలాండ్ 42 పరుగులకు ఆల్ అవుట్ అయింది. ఇక ఇప్పుడు 46 పరుగులకు న్యూజిలాండ్ చేతిలో టీమిండియా చిత్తుచిత్తు అయింది.

సూర్య cinema@suryaa.com
విజయవాడ
శుక్రవారం
18 అక్టోబర్ 2024

"వెట్టయన్ ది హంటర్" కి ప్రీక్వెల్ చేయాలని ఉంది : టి.జె. జ్ఞానవేల్

దసరా సందర్భంగా విడుదలైన సూపర్ స్టార్ రజనీకాంత్ యాక్షన్ థ్రిల్లర్ 'వెట్టయన్ ది హంటర్' చిత్రం బ్లాక్ బస్టర్ అయిన సంగతి తెలిసిందే. టి.జె.జ్ఞానవేల్ దర్శకత్వం వహించిన వేట్టయ్యన్ ది హంటర్ అందరినీ ఆకట్టుకుంటోంది. అమితాబ్ బచ్చన్, ఫహద్ ఫాజిల్, రానా నటించిన ఈ చిత్రం థియేటర్లలో దుమ్ములేపేస్తోంది తెలిపారు.

జైలర్ వంటి బ్లాక్ బస్టర్ తరువాత రజినీకాంత్‌తో ఇలాంటి ప్రాజెక్ట్ ఎలా అనుకున్నారు?

రజినీకాంత్ అభిమానులను అలరించే అంశాలతో పాటు ఆకట్టుకునే కంటెంట్‌తో సినిమాను రూపొందించడమే నా మెయిన్ టార్గెట్. ఈ చిత్రంలో అనేక అంశాలపై లోతుగా చర్చించినప్పటికీ.. ఆయన అభిమానులు ఇష్టపడే ఆ ఐకానిక్ మూమెంట్స్‌ను పెట్టాను. ఈ కథకి రజినీ స్టైల్, మ్యానరిజంను జోడించడమే నాకు ఎదురైన సవాల్.

జర్నలిస్టుగా మీకున్న అనుభవం ఈ సినిమాకు ఎలా ఉపయోగపడింది? రజినీకాంత్‌ను ఏమైనా సలహాలు, సూచనలు అందించారా?

రజినీకాంత్‌ను ఎలా చూడాలని, ఎలా చూపిస్తే అభిమానులు సంతోషిస్తారనే అవగాహన నాకు ఉంది. నేను ఆయనకు ఓ ఎలివేషన్ సీన్స్ చెబితే ఆయన ఫుల్ ఎగ్జైట్ అయ్యేవారు. అభిమానులు తన నుంచి ఏం కోరుకుంటారో ఆయనకు బాగా తెలుసు. ఆయన నాపై పూర్తి నమ్మకాన్ని పెట్టుకున్నారు. నేను ఆ నమ్మకాన్ని నిలబెట్టుకున్నాను.

'వెట్టయన్'లో రజినీకాంత్, అమితాబ్ బచ్చన్‌లను ఎలా బ్యాలెన్స్ చేశారు?

సూపర్‌స్టార్‌లను బ్యాలెన్స్ చేయడానికి ప్రయత్నించడం కంటే.. నేను వారి పాత్రల భావజాలాన్ని బ్యాలెన్స్ చేయడంపై దృష్టి పెట్టాను. అమితాబ్ బచ్చన్ పాత్రను మొదట పరిచయం చేశాను. ఆ పాత్ర తాలుకా వ్యక్తిత్వాన్ని చూపెట్టాను. అయితే రజినీకాంత్ పాత్ర మరింత తటస్థ వైఖరితో ప్రారంభం అవుతుంది. వారిద్దరి మధ్య ఉండే భావజాలాల ఘర్షణ ద్వితీయార్ధంలో ఆసక్తికరమైన కథనంగా మారింది.

సినిమా కథ ఎన్‌కౌంటర్లు, న్యాయ వ్యవస్థ చుట్టూ తిరిగింది. వీటిని పరిశోధించడానికి మిమ్మల్ని ప్రేరేపించింది ఏంటి?

దేశవ్యాప్తంగా జరిగిన ఎన్‌కౌంటర్ హత్యల గురించి అనేక వార్తలు చదివాను. వాటితో ప్రభావితుడ్ని అయ్యాను. ఈ ఎన్‌కౌంటర్లలో ఎంత వాస్తవం ఉంది? అసలు ఇలా చేయడం కరెక్టేనా? దోషుల్నే శిక్షిస్తున్నామా? అనే వాటిని చూపించాను. ఎర్రచందనం స్మగ్లర్లు అంటూ చెట్లు నరికేసే అమాయకుల్ని ఎన్‌కౌంటర్ చేసిన ఘటన నన్ను కదిలించింది. నా పరిశోధనలో పేదలు తరచూ ఇటువంటి ఎన్‌కౌంటర్ల బాధితులవుతున్నారని, సంపన్నులు న్యాయం నుండి తప్పించుకుంటారని తెలిసింది. విద్యా వ్యవస్థ లోపాలను కూడా ఈ చిత్రం స్పృశిస్తుంది.

అనిరుధ్ రవిచందర్ ఈ చిత్రానికి సంగీతం అందించారు. ఈ ప్రాజెక్ట్‌కి ఆయన్ని ఎవరు? ఎందుకు ఎంపిక చేశారు?

అనిరుధ్‌కు ఇప్పుడు దేశ వ్యాప్తంగా ఉన్న క్రేజ్ తెలిసింది. ఆడియెన్స్ పల్స్ పట్టుకోవడంలో అతను నిష్ణాతుడు. కమర్షియల్ ఎలిమెంట్స్‌తో కూడిన సంగీతాన్ని అందించడంలో దూసుకుపోతున్నారు. అతను సినిమా సోల్‌ను పూర్తిగా అర్థం చేసుకుంటారు. దానికి తగ్గ సంగీతాన్ని అందిస్తారు.

పుష్ప-2 ది రూల్ కౌంట్‌డౌన్ స్టార్ట్

ఇప్పుడు ప్రపంచవ్యాప్తంగా అందరి దృష్టి పుష్ప-2 దిరూల్ మీదే. ఈ సినిమాకున్న క్రేజ్ గురించి ప్రత్యేకంగా చెప్పనక్కర్లేదు. ముఖ్యంగా భారతీయ సినీ పరిశ్రమ యావత్ ఎదురు చూస్తున్న సినిమా ఇది. అది మన తెలుగు సినిమా కావడం గర్వకారణం. ఇక 'పుష్ప-2' ది రూల్.. డిసెంబరు 6న ప్రారంభం కానున్న పుష్పరాజ్ రూల్‌కు కౌంట్‌స్టార్ అయ్యింది. మరో50 రోజుల్లో అంటే డిసెంబరు 6న పుష్ప-2 రూల్ బాక్సాఫీస్‌పై ప్రారంభం కానుంది. ఈ సందర్భంగా మేకర్స్ ఐకాన్‌స్టార్ మాసివ్ లుక్‌తో పుష్పరాజ్‌గా రూల్ చేయడానికి సింహాసనం అధిష్టించిన ఓ పోస్టర్‌ను వదిలారు. అంతేకాదు డిసెంబరు 6న భారతీయ సినిమాలో ఆ రోజు ఓ సరికొత్త అధ్యాయం ప్రారంభం కానుందని హింట్ ఇచ్చారు మేకర్స్ ప్రతి సీన్‌కు గూజ్‌బంప్స్‌తో పాటు పుష్ప ది రూల్‌కు అందరూ ఫిదా అయిపోవాల్సిందే అంటున్నారు. మీరు ఎంత ఊహించుకుంటే అంతకు మించి.. అస్సలు తగ్గేదెలే లా చిత్రం వుండబోతుందనే విశ్వాసంతో వున్నారు చిత్ర మేకర్స్. అల్లు అర్జున్ 'పుష్ప-2'లో మైస్మరైజింగ్ నటన కోసం దర్శకుడు సుకుమార్ టేకింగ్..మేకింగ్.. కోసం అందరూ ఎంతగానో ఎదురుచూస్తున్నారు. మైత్రీ మూవీ మేకర్స్ అసోసియేషన్ విత్ సుకుమార్ రైటింగ్స్ సంస్థల పతాకంపై ప్రముఖ నిర్మాతలు, నవీన్ ఏర్నేని, వై రవిశంకర్‌లు ఈ చిత్రాన్ని అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తున్నారు. ఇటీవల ఈ చిత్రం నుంచి వచ్చిన రెండు సాంగ్స్, టీజర్‌కు ఎంతటి అనూహ్యమైన స్పందన వచ్చిందో తెలిసిందే. దేవి శ్రీప్రసాద్ అందించిన ట్రెండీ పాటలకు మంచి స్పందన వచ్చింది. ప్రస్తుతం షూటింగ్ చివరి దశలో వున్న ఈ చిత్రం, మరోవైపు నిర్మాణానంతర పనులను కూడా శరవేగంగా జరుపుకుంటోంది.

ఇటీవలే ఈ చిత్రానికి సంబంధించిన ఫస్ట్‌హాఫ్ పర్‌ఫెక్ట్ లాక్ అయిన సంగతి తెలిసిందే. కంటెంట్ పరంగానే కాకుండా మేకర్స్ టెక్నికల్‌గా కూడా చాలా శ్రద్ధ తీసుకున్నామని తెలిపారు. ఇక డిసెంబరు 6న అందరూ పుష్ప ది రూల్ డే అని ఎదురు చూస్తున్నారు.

'విశ్వం'ని వర్డ్ ఆఫ్ మౌత్ తో గొప్ప సక్సెస్ రుణపడి ఉంటాను

మాచో స్టార్ గోపీచంద్, దర్శకుడు శ్రీను వైట్ల దసరా బ్లాక్ బస్టర్ 'విశ్వం'. పీపుల్ మీడియా ఫ్యాక్టరీ, వేణు దోనేపూడి చిత్రాలయం స్టూడియోస్ పై నిర్మాత టిజి విశ్వప్రసాద్ హైబడ్జెట్‌తో నిర్మించారు. దోనేపూడి చక్రపాణి ఈ చిత్రాన్ని సమర్పించారు. దసరా కానుకగా అక్టోబర్ 11న వరల్డ్ వైడ్ గ్రాండ్‌గా రిలీజైన ఈ సినిమా అన్ని వర్గాల ప్రేక్షకులని అలరించిన బ్లాక్ బస్టర్ రెస్పాన్స్ తో ఘన విజయాన్ని సాధించి, సక్సెస్ ఫుల్‌గా రన్ అవుతోంది. ఈ సందర్భంగా మేకర్స్ గ్రాండ్‌గా విశ్వం దసరా బ్లాక్ బస్టర్ సక్సెస్ మీట్ నిర్వహించారు. హీరో గోపీచంద్ మాట్లాడుతూ.. అందరికీ నమస్కారం. విశ్వం సినిమా అక్టోబర్ 11న రిలీజ్ అయినప్పుడు నుంచి ఈ సినిమాని ఇంత గొప్పగా ఆదరించిన తెలుగు ప్రేక్షకులు అందరికీ పేరుపేరునా థాంక్యూ సో మచ్. ఇంత మంచి సక్సెస్ ఇచ్చినందుకు మీ అందరికీ ఎప్పుడూ రుణపడి ఉంటాను. ఇంత బాగా సపోర్ట్ చేసిన మీడియాకి పేరుపేరునా ధన్యవాదాలు. ఈ సినిమా విషయంలో డైరెక్టర్ ని బ్లైండ్‌గా నమ్మేశాను. చాలా మంచి రిజల్ట్ ఇచ్చారు. థాంక్యూ సో మచ్ సార్. నరేష్, పృధ్వీ... ఇలా ఈ సినిమాలో పనిచేసిన ప్రతి యాక్టర్‌ని చాలా ఇబ్బంది పెట్టాను.(నవ్వుతూ) వాళ్లంతా ఒకటే టేక్‌లో ఫినిష్ చేసి వెళ్లేవారు. నావల్ల పదిటేకులు చేయాల్సి వచ్చింది. వాళ్ళు యాక్ట్ చేసేటప్పుడు నవ్వుతూనే ఉన్నాను. ఆ రోజు నేను ఏదైతే ఫీలయ్యానో సేమ్ అదే థియేటర్లో ఆడియన్స్ ఫీల్ అవుతున్నారు. ప్రతి సీన్‌ని ఎంజాయ్ చేస్తున్నారు. థియేటర్స్‌లో ఆడియన్స్ నవ్వులు చూస్తుంటే చాలా హ్యాపీగా వుంది. ఈ సినిమాలో పని చేసిన నటీనటులు, టెక్నీషియన్స్ అందరికీ పేరుపేరునా ధన్యవాదాలు. వర్డ్ ఆఫ్ మౌత్ అని వింటా ఉన్నాను. కానీ ఈ సినిమాకి చూశాను. ప్రేక్షకులు వోన్ చేసుకుంటే సినిమాని ఎంత దూరమైనా తీసుకెళ్తారని ఈ సినిమాతో నిరూపించారు. అందరికీ థాంక్యూ సో మచ్' అన్నారు.

'అప్పుడో ఇప్పుడో ఎప్పుడో' పాట విడుదల

కార్తికేయ2 చిత్రంతో నేషనల్ రేంజ్ పాపులారిటీని సంపాదించుకున్న హీరో నిఖిల్ ప్రస్తుతం 'అప్పుడో ఇప్పుడో ఎప్పుడో' అంటూ ఆడియెన్స్ ముందుకు రాబోతోన్నారు. స్వామి రారా, కేశవ వంటి బ్లాక్ బస్టర్ చిత్రాల తర్వాత సుధీర్ వర్మ, నిఖిల్ కాంబోలో రాబోతున్న సినిమా కావటంతో భారీ ఎక్స్‌పెక్టేషన్స్ ఉన్నాయి. ఈ చిత్రంలో కన్నడ క్రేజీ హీరోయిన్ అయిన రుక్మిణి వసంత్ హీరోయిన్ నటించారు. మరో బ్యూటీ డాల్ దివ్యాంశ కౌశిక్ కీలక పాత్రలో నటించగా.. హర్ష చెముడు ముఖ్య పాత్రను పోషించారు. ప్రముఖ నిర్మాణ సంస్థ శ్రీ వెంకటేశ్వర సినీ చిత్ర ఎల్ఎల్‌పి బ్యానర్‌పై ఎన్నో బ్లాక్ బస్టర్ చిత్రాలను అందించిన సీనియర్ నిర్మాత బి.వి.ఎస్.ఎన్. ప్రసాద్ ఈ చిత్రాన్ని నిర్మించారు. యోగేష్ సుధాకర్, సునీల్ షా, రాజా సుబ్రమణ్యం ఈ సినిమాకు కో ప్రొడ్యూసర్స్. బాపినీడు. బి ఈ చిత్రానికి సమర్పణ. తాజాగా ఈ చిత్రం నుంచి ఓ మెలోడియస్ గీతాన్ని యూనిట్ విడుదల చేసింది. కార్తీక్ స్వరపరిచిన ఈ బాణీకి కృష్ణ చైతన్య సాహిత్యాన్ని అందించారు. కార్తీక్, నిత్యశ్రీల గాత్రంలో ఈ పాట ఎంతో వినసొంపుగా శ్రోతలకు హాయినిచ్చేలా ఉంది. హీరో హీరోయిన్ మధ్య ప్రేమ, కెమిస్ట్రీని తెలిపేలా ఈ పాట సాగింది.

"లవ్ రెడ్డి" ప్రేక్షకులు హార్ట్ ఫుల్‌గా సపోర్ట్ చేస్తారు

గీతాన్స్ ప్రొడక్షన్స్, సెహెరి స్టూడియో, ఎమ్జీఆర్ ఫిలిమ్స్ బ్యానర్స్ సంయుక్తంగా నిర్మిస్తున్న చిత్రం "లవ్ రెడ్డి" . అంజన్ రామచంద్ర, శ్రావణి రెడ్డి హీరో హీరోయిన్లుగా నటిస్తున్నారు. కొన్ని వాస్తవ సంఘటనల ఆధారంగా స్వచ్ఛమైన ప్రేమకథగా నూతన దర్శకుడు స్మరన్ రెడ్డి ఈ చిత్రాన్ని రూపొందిస్తున్నారు. మైత్రీ మూవీ డిస్ట్రిబ్యూటర్స్ ద్వారా "లవ్ రెడ్డి" సినిమా ఈ నెల 18న గ్రాండ్ థియేట్రికల్ రిలీజ్ కు వస్తోంది. హీరో కిరణ్ అబ్బవరం అతిథిగా "లవ్ రెడ్డి" సినిమా ప్రీ రిలీజ్ ఈవెంట్ హైదరాబాద్‌లో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో హీరో కిరణ్ అబ్బవరం మాట్లాడుతూ – నేనూ, అంజన్ షార్ట్ ఫిలింస్ నుంచి వచ్చాం. ఆ ఎమోషనల్ బాండింగ్ మా మధ్య ఉంది. చాలా మంది ఇక్కడ కష్టాలు పడలేక, ఆర్థిక ఇబ్బందులతో తిరిగి వెళ్లిపోయారు. అంజన్ గట్టిగా నిలబడి ఉన్నందుకు అతనికి థ్యాంక్స్ చెబుతున్నా. మూడేళ్లుగా అంజన్ ఫ్యామిలీ అంతా లవ్ రెడ్డి సినిమా కోసం కష్టపడుతున్నారు. శ్రావణి తెలుగింటి అమ్మాయిలా ఉంది. ఆమె మాట్లాడిన స్పీచ్ కైనా సినిమాకు వెళ్లండి. నా క సినిమా ఈనెల 31న రిలీజ్ అవుతోంది. లవ్ రెడ్డి 18న వస్తోంది. నా సినిమా రెండు రోజులు ఆగి చూసినా ఫర్వాలేదు. లవ్ రెడ్డి మాత్రం వెంటనే చూసేయండి. సినిమా మీద ఎంతో ప్రేమ ఉన్న ఇలాంటి టీమ్ సక్సెస్ కావాలి. లవ్ రెడ్డి సినిమాను నైజాంలో రిలీజ్ చేస్తున్న మైత్రీ వారికి, ఆంధ్రలో రిలీజ్ చేస్తున్న వంశీకి, కర్ణాటకలో రిలీజ్ చేస్తున్న హోంబలే సంస్థకు థ్యాంక్స్ చెబుతున్నాఅన్నారు.

31న ప్రపంచవ్యాప్తంగా "ఆదిపర్వం"

రావుల వెంకటేశ్వర్ రావు సమర్పణలో అన్వికా ఆర్ట్స్ పతాకంపై ఏఐ ఎంటర్ టైన్ మెంట్స్ కలయికలో నిర్మించిన చిత్రం "ఆదిపర్వం". ఈ సినిమాలో మంచు లక్ష్మి, ఎస్తేర్, శివ కంఠమనేని ప్రధాన పాత్రల్లో నటిస్తున్నారు. మరో కీలక పాత్రను ఆదిత్య ఓం పోషిస్తున్నారు. ఎర్రగుడి నేపథ్యంలో అమ్మవారి చుట్టూ అల్లుకున్న పీరియాడిక్ ప్రేమకథతో గ్రాఫిక్స్ ప్రధానంగా "ఆదిపర్వం" చిత్రాన్ని రూపొందిస్తున్నారు దర్శకుడు సంజీవ్ మేగోటి. 500కు పైగా థియేటర్స్ లో "ఆదిపర్వం" సినిమా ప్రేక్షకులను అలరించబోతోంది. 1974-90 మధ్య కాలంలో జరిగిన యదార్థ ఘటనల సమాహారంగా "ఆదిపర్వం" సినిమాను రూపొందించారు దర్శకుడు సంజీవ్ మేగోటి. అమ్మోరు, అరుంధతి చిత్రాల తరహాలో దుష్టశక్తికి, దైవశక్తికి మధ్య జరిగే యుద్ధాన్ని ఆసక్తికరంగా అత్యున్నత సాంకేతిక ప్రమాణాలతో, టెక్నికల్ హంగులతో ఈ సినిమాలో చూపించబోతున్నారు. ప్రేక్షకులకు సరికొత్త అనుభూతిని పంచేలా "ఆదిపర్వం" థియేటర్స్ లోకి వస్తుందని మూవీ మేకర్స్ చెబుతున్నారు.

'అక్కడ అమ్మాయి ఇక్కడ అబ్బాయి' ఫస్ట్ లుక్

30 రోజుల్లో ప్రేమించడం ఎలా సినిమాతో బ్లాక్ బస్టర్ డెబ్యూ చేసిన పాపులర్ యాంకర్-టర్న్డ్- హీరో ప్రదీప్ మాచిరాజు తన రెండవ సినిమాతో అలరించబోతున్నారు. ఈ యూనిక్ లవ్ అండ్ ఫ్యామిలీ ఎంటర్‌టైనర్‌ను యంగ్ ట్యాలంటెండ్ డైరెక్టర్స్ దుయో నితిన్, భరత్ దర్శకత్వం వహిస్తున్నారు. దీపికా పిల్లి ప్రదీప్ సరసన హీరోయిన్ గా నటిస్తున్నారు. ఈ చిత్రాన్ని మాంక్స్ %౿% మంకీస్ నిర్మిస్తున్నారు. మేకర్స్ మూవీ టైటిల్ 'అక్కడ అమ్మాయి ఇక్కడ అబ్బాయి' అని అనౌన్స్ చేశారు. కోఇన్సిడెంట్లీ ఇది పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ మొదటి సినిమా టైటిల్ కావడం విశేషం. టైటిల్ అనౌన్స్ తో పాటు, ఫస్ట్ లుక్, మోషన్ వీడియోను రిలీజ్ చేశారు. గ్రీన్ బ్యాక్ డ్రాప్ లో ప్రదీప్, దీపిక కళ్లలోకి చూస్తూ కనిపించిన ఫస్ట్ లుక్ వారి డాజ్లింగ్ కెమిస్ట్రీని ప్రజెంట్ చేస్తోంది. మోషన్ వీడియోలో విలేజ్‌లో గందరగోళ పరిస్థితి మధ్య ప్రదీప్ ఇంటి నుంచి దీపిక ఇంటికి ఫ్లైట్లై ప్రయాణించే బ్యూటీఫుల్ సీన్‌ని ప్రజెంట్ చేస్తోంది, ఇదొక ప్లజంట్ లవ్ స్టోరీని సూచిస్తుంది. ప్లాట్‌లైన్‌కి వస్తే- ఒక సివిల్ ఇంజనీర్ వర్క్ కోసం ఒక గ్రామంలోకి వస్తారు, అక్కడ అమ్మాయితో ప్రేమలో పడతాడు. ఇద్దరి మధ్య ఎంటర్ టైనింగ్ ప్రేమకథ, లాఫ్ లౌడ్ మూమెంట్స్, ఊహించని మలుపులు, సర్ ప్రైజింగ్ ప్రేమ కథగా వుండబోతోంది. ఈ చిత్రంలో ప్రముఖ హాస్యనటులు వెన్నెల కిషోర్, సత్య, గెటప్ శ్రీను కీలక పాత్రలు పోషిస్తున్నారు.

18న 1980'Sలో రాదే కృష్ణ

ఎస్ వి క్రియేషన్స్ బ్యానర్ పై వూడుగు సుధాకర్ నిర్మాతగా ఇస్మాయిల్ షేక్ దర్శకత్వంలో ఎన్ ఎస్ సైదులు హీరోగా భ్రమరాంబిక, అర్పిత లోహి హీరోయిన్లుగా ఎం. ఎల్. రాజా సంగీత దర్శకత్వంలో వస్తున్న సినిమా1980'Sలో రాదే కృష్ణ. ఈ సినిమాని తెలుగు మరియు బంజారా రెండు భాషల్లో విడుదల చేస్తున్నారు. ఈ సినిమాకి సంబంధించిన టీజర్, ట్రైలర్ మరియు సాంగ్స్ ఇప్పటికే ప్రేక్షకులును ఆకట్టుకున్నాయి. ఈ సినిమాని ఈనెల 18న ప్రేక్షకుల ముందుకు తీసుకొస్తున్నారు. ప్రొడ్యూసర్ వూడుగు సుధాకర్ మాట్లాడుతూ : ఈనెల 18న ఈ సినిమాను ప్రేక్షకుల ముందుకు తీసుకొస్తున్నాము. ఇప్పటికే రిలీజ్ అయిన టీజర్, ట్రైలర్, పాటల్ని ప్రేక్షకులు ఆదరిస్తున్నారు. అదేవిధంగా ఈ సినిమాను కూడా ఆదరించి పెద్ద సక్సెస్ చేయాలని మన స్ఫూర్తిగా కోరుకుంటున్నాను అన్నారు. డైరెక్టర్ ఎస్.కె. ఇస్మాయిల్ మాట్లాడుతూ : ఈ సినిమా గ్రామీణ నేపథ్యంలో అందమైన ప్రేమజంట ఏ విధంగా కులాల మధ్య ఉన్న విభేదాలు వలన ఎన్ని ఇబ్బందులు ఎదుర్కొన్నారు. ప్రతి మనిషిలో ఈ కుల పిచ్చి లేకుండా ఎలా మార్పు తీసుకురావాలి అనే విధంగా ఒక చిన్న ప్రయత్నం చేశాము.

25న సముద్రుడు

కార్తిక ప్రొడక్షన్స్ పతాకంపై రమాకాంత్, అవంతిక, భానుశ్రీ హీరో హీరోయిన్లుగా నగేష్ నారదాసి దర్శకత్వంలో బధావత్ కిషన్ నిర్మిస్తున్న యాక్షన్ ఎంటర్‌టైనర్ సముద్రుడు అన్ని కార్యక్రమాలు పూర్తిచేసుకుని విడుదలకు సిద్ధమైంది. హీరో సుమన్ ఈ సినిమాలో ఒక ముఖ్య పాత్రలో నటించారు. సుమన్ యాక్షన్ సీక్వెన్సెస్ మరియు సినిమాలో ఉండే కామెడీ కథానుగుణంగా ప్రేక్షకులను అలరిస్తాయి. ఈ నేపథ్యంలో ఫిల్మ్ ఛాంబర్ లో చిత్ర యూనిట్ ట్రైలర్ విడుదల చేసింది. ఈ కార్యక్రమంలో తలకోన ప్రొడ్యూసర్ శ్రీధర్ రెడ్డి, దర్శకుల సంఘం అధ్యక్షులు వీర శంకర్, డైరెక్టర్స్ సముద్ర, ప్రముఖ నిర్మాతలు రామ సత్యన్నారాయణ, ముత్యాల రాందాస్, పీపుల్ మీడియా ఎగిక్యూటివ్ ప్రొడ్యూసర్ కాసుల శ్రీధర్, చిత్ర కో ప్రొడ్యూసర్స్ జ్ఞానేశ్వర్, సొములు, చిత్ర నిర్మాత కీర్తన తదితరులు పాల్గొన్నారు."మత్యకారుల జీవితాలను ప్రతిబింబిస్తూ రూపొందించిన చిత్రమిది. సముద్రమే వారి జీవనాధారం, అలాంటి సముద్రంలోకి వారు వెళ్లకుండా ప్రభుత్వం ఆంక్షలు విధించే పరిస్థితుల్లో వారి జీవన పోరాటం, వారి మనో వేదనే ఈ చిత్రం. ఈ చిత్రంలో పెద్ద ఆర్టిస్టులు అందరూ నటించారు. ఈ సినిమా ఈ నెల 25న ప్రేక్షకుల ముందుకు రాబోతోంది.

PRINTED & PUBLISHED BY NUKARAPU PADMAJA ON BEHALF OF SPR PUBLICATIONS PVT.LTD, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR, NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081. PRINTED AT SPR PRINTING PRESS, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR, NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081, TELANGANA, PUBLISHED AT SPR PUBLICATIONS PVT.LTD, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR,NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081. EDITOR : NUKARAPU PADMAJA. Fax No:040-30473232 RNI Registration No. APTEL/2007/22044.